ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 25 పేజీలు: 10+4 వెల: 8.00

కొత్త నేరచట్టాలు జులై నుంచి అమలులోకి..

100 సీట్లతో బిజెపి తొలి జాబితా సిద్ధం!

5లో


మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
మన సంకల్పం వికసిత భారత్
అన్నదాతల సౌభాగ్యం
లక్ష 25 వేల PM కిసాన్ సమృద్ధి కేంద్రాలు
ఒన్ స్టాప్ షాప్‌గా అభివృద్ధి చేయబడ్డాయి; రైతులకు ఇంటి దగ్గరే ఆధునిక సౌకర్యాలు, సమాచారం అందుతోంది
మరింత సమాచారం కొరకు స్కాన్ చెయ్యండి


cbc 22201/13/0295/2324



మేడారంలో శనివారం వనదేవతలను తరలిస్తున్న పూజారులు, భక్తులు

## మళ్లీ వనాల్లోకి 'తల్లులు'

### అమ్మలను గమ్యస్థానాలకు తరలించే పండగ

### మొక్కులు తీర్చి దీవెనలు పొందిన కోట్లాది మంది భక్తులు

### ఇంకా కొనసాగుతున్న భక్తుల రాక

**మేడారం / హన్మకొండ: ప్రభాతవార్త, ఫిబ్రవరి24::** నాలుగు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహించిన మహాజాతర పండుగ శనివారంతో దేవతల వనప్రవేశానికి పునాదిగా నిలిచింది. గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు దేవ, దేవతలను గమ్యస్థానాలకు చేర్చేందుకు రాత్రి 6 గంటలకు పూజార్లంతా పయనమై గద్దెలకు చేరుకున్నారు. ఇందులో భాగంగానే సమ్మక్క పూజారులు, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో ప్రధాన పూజారి మునేందర్ ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆడబిడ్డలు మొక్కులు చెల్లించారు. డోలు వాయిద్యాలతో ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

>>2

# ధరణిలో పెండింగ్ దరఖాస్తులకు వెంటనే పరిష్కారం



శనివారం ధరణి కమిటీతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొంగులేటి, సిఎస్

### మార్చి మొదటి వారంలోనే తగిన ఏర్పాట్లు

### ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులు

### చట్ట సవరణ లేదా కొత్త చట్టం తీసుకురావడం

### పోర్టల్ ఏజెన్సీపై సమగ్ర విచారణకు ఆదేశం

### ధరణి కమిటీతో సిఎం రేవంత్ సమీక్ష సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి24:** ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని,పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విది విధానాలను రూపొందించాలని రెవెన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులు ఉన్నాయి.వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని,మార్చి మొదటి వారంలోనే అందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.2020లో అమల్లోకి వచ్చిన ఆర్వోఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణ కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. గత ప్రభుత్వం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన రెవిన్యూ రికార్డుల నవీకరణతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ధరణికి ప్రమాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డులు వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని,కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవెన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మ్యాడూల్స్‌లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సిఎం దృష్టికి తీసుకెళ్లింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ,ఇటు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయివిక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రమాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది.

>>2



### ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్‌గా చిన్నారెడ్డి

### ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రణాళికసంఘం ఉపాధ్యక్షుడిగా మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి నియామకం అయ్యారు. రాష్ట్రప్రభుత్వం చిన్నారెడ్డికి కేబి నెట్ హోదాను కలిపిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వనపర్తి నియోజకవర్గం నుంచి చిన్నారెడ్డి పేరును కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. చివరి నిమిషంలో

>>2

# ఎడారి కాదు.. సస్యశ్యామలం



నక్కగూడెం ఎత్తిపోతలకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు భట్టి, ఉత్తమ్, కోమటిరెడ్డి

### రాగ్యానాయక్ ఎత్తిపోతలు పునరుద్ధరణకు శంకుస్థాపనలో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్ కుమార్, కోమటిరెడ్డి

### మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాం

### రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన బిఆర్ఎస్: ఉత్తమ్

**చింతలపాలెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాజకీయాలకతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మండల పరిధిలోని నక్కగూడెం గ్రామపరిధిలో కృష్ణానది పరివాహక ప్రాంతంలో నిర్మించిన రాగ్యానాయక్ ఎత్తిపోతల పథకం పునరుద్దరణ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈసమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతు రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఎటు చూసిన రాళ్ళ రప్పలతో కూడిన ఏడారిలా మారుమూల ప్రాంతంలా ఆంధ్ర సరిహద్దుల్లో ఈప్రాంతం ఉందన్నారు. పక్కనే కృష్ణా నది ఉన్నప్పటికి గత కొన్ని సంవత్సరాల క్రితం రైతులు పంటలు సాగుచేసుకునేందుకు నీరు అందేది కాదని తెలిసింది. ఇలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఎత్తిపోతల పథకాలను అమలు చేయిస్తు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయటానికి దశాబ్దాలుగా కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి ఈప్రాంతానికి మంత్రిగా ఉండటం ప్రజల అదృష్టమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పథకంలో కమీషన్లకు కక్కుర్తిపడి రైతులను ప్రజలను మోసం చేస్తు రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడు సంవత్సరాలకే నెర్రలు బారిందని సభా ముఖంగా మాట్లాడారు. గత పదేండ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తిపోతల

>>7



# 'అన్నారం'పై ఆగని రగడ

### ఆ బ్యారేజీ గేట్లు ఎత్తి మేడిగడ్డకు నష్టం తెచ్చారన్న ఎల్ అండ్ టి

### పునరుద్ధరణకు మళ్లీ అగ్రిమెంట్ చేయాలంటున్న సంస్థ

### మరమ్మతుల ఖర్చు ప్రభుత్వమే భరించాలని డిమాండ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** అన్నారం బ్యారేజి గేట్లుఎత్తి నీటిని విడుదల చేయడమే కాకుండా ఆ నీటిని ఉద్దేశ్యపూర్వకంగా ఆరు ఏడు బ్లాకుల గుండా ప్రవహించేలా చేయడంతో ఎల్ అండ్ టి సంస్థ మేడిగడ్డ పునరుద్దరణకోసం చేసిన పనులు దెబ్బతిన్నాయి. అన్నారం బ్యారేజి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే ముందు ఏడోబ్లాక్‌లో వైఫల్యాల పరిశోధన చేస్తున్న విషయంను పరిగణలోకి తీసుకోకుండా నీళ్ళు కిందికి వదిలారని ఎల్ అండ్ టి సంస్థ ఆరోపించింది. దీనితో మేం చేసిన పనులన్ని మళ్ళీ మొదటికి వచ్చాయని ఎల్ అండ్ టి సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యంను సాకుగా చూపుతూ ఎల్అండ్ టి సంస్థ మేడిగడ్డ బ్యారేజి పునరుద్దరణ, కాఫర్‌డ్యామ్ నిర్మాణానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తున్నది. మేడిగడ్డ బ్యారేజి 2023 అక్టోబర్ 21 సాయంత్రం కుంగిపోయింది. బ్యారేజిలోని 20వ నంబర్ పియర్ భూమిలోకి ఐదుఅడుగులకు కుంగినది. ఏడోబ్లాక్‌లో నాలుగు పియర్లు భారీగా మరో ఆరుపియర్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పూర్తిగా వాటిని తొలగించి కొత్తవి నిర్మించాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి ప్రాథమిక నివేదిక స్పష్టం చేసింది.ప్రభుత్వం ఇచ్చిన డిజైన్‌తో బ్యారేజి నిర్మించామని అలాంటప్పుడు అందులో తలెతినతన లోపాలకు తాము బాధ్యులం కాదని గతంలో కూడా ఎల్ అండ్ టి సంస్థ స్పష్టం చేసింది.

>>2

### జిఒ 317పై కేబినెట్ సబ్‌కమిటీ

### చైర్మన్‌గా రాజనర్సింహ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి24:** రాష్ట్రంలో కొత్త జోన్లు,కొత్త జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగుల సర్దుబాటు కోసం ఉద్దేశించిన జీవో 317పై ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల అభ్యంతరాల దృష్ట్యా ఈ జీవోపై మంత్రివర్గ ఉపసంహాన్ని ఏర్పాటు చేసింది. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్‌గా మంత్రి దామోదర రాజనర్సింహా, సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్ ఉన్నారు. 2021లో ఇచ్చిన 317 జీవోపై వివాదాలు, ఉద్యోగుల అభ్యంతరాలపై కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుంది. రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 అమలులో భాగంగా ఉద్యోగుల శాశ్వత కేటాయింపు కోసం గత ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జీవో 317 విడుదల చేసింది. అయితే ఈ జీవో ద్వారా ఏక పక్షంగా విడుదలచేసిన మార్గదర్శకాల కారణంగా పలువురు ఉద్యోగులు,ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయినట్లు పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆరోపించారు. కేడర్‌లో జూనియర్

>>2



### గొర్రెల నిధుల గోల్‌మాల్:

# మరికొందరి అరెస్టుకు రంగం సిద్ధం

### కాంట్రాక్టర్ మొయిద్ సహా మరో ఇద్దరు విదేశాలకు పరార్

### వారికోసం లుకవుట్ నోటీసుల జారీకి సన్నాహాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో పశు సంవర్ధక శాఖలో వెలుగు చూసిన గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన రెండు కోట్ల పది లక్షల రూపాయల గోల్‌మాల్ కేసుకు సంబంధించి త్వరలో మరికొందరు నిందితులు అరెస్టయ్యే అవకాశాలున్నాయి. ఈ కేసులో గత గురువారం నాడు కామారెడ్డి వెటర్నరీ ఆసుపత్రి అసిస్టంట్ డైరక్టర్ రవి, మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టంట్ డైరక్టర్ ఆదిత్య. రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతి రెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరక్టర్ గణేష్‌లను ఎసిబి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. వాస్తవానికి ఈ నలుగురి పేర్లు గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో అందిన ఫిర్యాదులో లేవు. దీని తరువాత ఈ కేసును ఎసిబికి బదలాయించిన తరువాత కూడా లేకపోవడం విశేషం. అయితే ఈ కేసును ఎసిబి అధికారులు భిన్నకోణాల్లో విచారణ చేశాక గోల్‌మాల్‌లో ఈ నలుగురి హస్తం వెలుగు చూసింది. దీంతో ఈ నలుగురిని కటకటాల్లో నెట్టారు. దీని తరువాత ఈ నలుగురిని విచారించగా కొత్త విషయాలు వెలుగు చూశాయి. దీ ని ఆధారంగా ఈ గోల్‌మాల్ కేసులో మరికొందరి పాత్ర వెలుగు చూసిందని సమాచారం. మరోవైపు గొర్రెల నిధుల గోల్‌మాల్ కేసులో నిందితులుగా ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లో వున్న పశు సంవర్ధక శాఖ నాటి ఓఎస్‌డి కల్యాణ్‌తో పాటు అప్పటి అసిస్టంట్ డైరక్టర్ కేశవచారి, గొర్రెలకొనుగోలులో కాంట్రాక్టర్‌గా వున్న సయ్యద్ మొహినుద్దీన్ అలియాస్ మొయిద్‌లతో పాటు మరో ఇద్దరిని ఎసిబి అరెస్టు చేసే వీలుంది. అయితే ఈ కేసులో కీలకంగా వున్న నిందితుడు మొయిద్ మరో ఇద్దరు నిందితులతో కలిసి విదేశాలకు ఉడాయించినట్లు వార్తలు రావడంతో ఎసిబి అప్రమత్తయమయ్యింది. వీరికోసం లుకవుట్ నోటీసులు జారీ చేసేందుకు ఎసిబి రెడీ అవుతోంది. రాష్ట్ర పశు సంవర్ధక శాఖలో గత జనవరిలో వెలుగు చూసిన గొర్రెల పంపిణీ నిధుల స్వాహా కేసులో నిందితుల జాబితా మరింత పెరిగింది. ఈ గోల్‌మాల్ కేసు పశు సంవర్ధక

>>2




## 10కి తగ్గొద్దు

### ఎంపి సీట్లపై రాష్ట్ర నేతలకు బిజెపి అధిష్ఠానం దిశానిర్దేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** తెలంగాణలో ఎక్కువ ఎంపి స్థానాలు గెలిచేందుకు బిజెపి కసరత్తు ప్రారంభించింది. లోకసభ ఎన్నికలే లక్ష్యంగా ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. ఈక్రమంలో గత కొంత కాలంగా ఢిల్లీ వేదిక అగ్రనేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. మూడోసారి కేంద్రంలో అధికారమే లక్ష్యం విధించుకున్నారు. 543 ఎంపి స్థానాలలో ఈ సారి సొంతంగా 375 స్థానాలను గెలుచుకోవాలని, ఎన్‌డిఏ కూటమి 400కిపైగా సీట్లు కైవసం చేసుకోవాలని ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులో భాగంగానే వచ్చే 100 మందితో తొలి జాబితాను విడుదల చేయున్నారు. పార్లమెంటుకు ఎక్కువ మంది ఎంపిలను పంపే ప్రణాళికలో భాగంగా ఉత్తరప్రదేశ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్,

>>2

### ఎపిలో టిడిపి-జనసేన తొలిజాబితా విడుదల

### కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి బాలకృష్ణ, మంగళగిరి నుంచి లోకేశ్, తెనాలి నుంచి నాదెండ్ల

7లో



శనివారం ముంబయి లోకల్‌ట్రైన్‌లో ప్రయాణికులతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

# ముంబయి లోకల్‌ట్రైన్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**ముంబయి, ఫిబ్రవరి 24:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారంముంబయి లోకల్‌ట్రైన్‌లో ప్రయాణిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆమె ఘట్‌కోపర్‌నుంచి కళ్యాణ్‌వరకూ ట్రైన్‌లో ప్రయాణిస్తూ అందరితోముచ్చటించినట్లు ఆమె కార్యాలయం అధికారిక ఎక్స్‌లో ట్వీట్‌చేసింది. అందులో ఆమె ఇరువురితో ఉత్సాహంగా మాట్లాడుతూ సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రైల్వే సదుపాయాలు సేవలపై ప్రయాణికులనడిగి తెలుసుకున్నారు. రైళ్లలో రద్దీ, మౌలిక సదుపాయాల కల్పనపై చర్యలు తీసుకోవాలని వారు ఆమెను కోరారు. నిర్మలమ్మ ఈ విధంగారైల్వేప్రయాణించి ప్రజలతో ముచ్చటించడంపై అన్నివర్గాలప్రజలు ఆమెను అభినందిస్తున్నారు. రోజూ ఈ రైళ్లల్లో 60 లక్షలమందిప్రయాణిస్తున్నారని, ప్రధానిమోదీ కూడా ఇలా రైళ్లలో ప్రయాణించి ప్రజలతో ముచ్చటిస్తుంటారు. గత ఏడాది ముంబయి మెట్రోలో కొత్తసేవలనుప్రారంభించిన అనంతరం మోదీ గుండవలి, మొగ్రా స్టేషన్లమధ్య మెట్రోలో ప్రయాణించారు. అప్పుడు ఆయనతోపాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లు కూడా ఉన్నారు.

## ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్‌గా చిన్నారెడ్డి

>> ఆయన పేరుకు బదులు మేఘారెడ్డి పేరును ప్రకటించారు. మేఘారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై భారీ మెజార్టీతో గెలిచింది. జి. చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985లో యువజన కాంగ్రెస్ నేతగా ఉన్న చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గంలో పోటీ చేసి టిడిపి బాలకృష్ణయ్య చేతిలో ఓటమిపాలైనారు. 1989లో మళ్ళీపోటీ చేసిన బాలకృష్ణయ్యపై చిన్నారెడ్డి గెలుపొందారు. 1989లో ఆయన శాసనసభలో తొలిసారి అడుగుపెట్టారు. 1994లో రావులచంద్రశేఖర్‌రెడ్డి చేతిలో చిన్నారెడ్డి ఓడిపోయారు. 1999లో రావులచంద్రశేఖర్‌రెడ్డిపై చిన్నారెడ్డి 3500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.,2004 ఎన్నికలలో కూడా ఆయన మళ్ళీ గెలుపొందారు. వైఎస్ఆర్ పాదయాత్రను సైమన్‌కమిషన్‌తో చిన్నారెడ్డి పోల్చారు. వైఎస్‌క్యాబినెట్‌లో గ్రామీణాభివృద్ధిశాక మంత్రిగా పనిచేశారు 2009లో రావులచంద్రశేఖర్‌రెడ్డి చేతిలో చిన్నారెడ్డి ఓడిపోయారు. 2014లో ఆయన గెలిచారు. మొత్తానికి నాలుగుసార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు2018లో ఎన్నికలలో ఆయన నిరంజన్‌రెడ్డి చేతిలోఓడిపోయారు. 2021లో ఆయన హైదరాబాద్, రంగారెడ్డి,మహబూబ్‌నగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీస్థానం నుంచిపోటీ చేసి ఓటమిపాలైనారు. వ్యవసాయశాస్త్రంలో పట్టభద్రతపొంది పరిశోధనలు చేసిన డా.చిన్నారెడ్డి అనేక అంశాలపై రిసెర్చ్‌పేపర్లు ప్రచురించారు. ఆయన మంచి విద్యావేత్త.

# ఆగని రగడ

>> నీటిపారుదలశాఖ అధికారులతో ఈ విషయమై అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా జరిగాయి. బ్యారేజి పునరుద్ధరణ చేయకపోతే ఎల్ అండ్ టీ సంస్థను బ్లాక్‌లిస్టులో పెడతామని, ఆసంస్థ పొందిన బిల్లులను రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగించి తిరిగి వసూలు చేసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి హెచ్చరికల నేపథ్యంలో ఎల్ అండ్ టీ మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ మా బాధ్యత కాదని మళ్ళీ ఖరాఖండిగా నీటిపారుదలశాఖకు లేఖ రాయడంతోపాటు ఐదేళ్ల క్రితం అన్నారం బ్యారేజి నుంచి నీటిని విడుదల చేసి మేడిగడ్డ బ్యారేజి జీరోని సమస్యాత్మకమైన ప్రాంతంలోని నీటిని తరలించడం ఉద్దేశ్యపూర్వకంగా మరమ్మతు పనులు ఆటంకపరచడమే అని వారు లేఖలో ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. నీటిపారుదలశాఖ తొందరపాటు కారణంగా ఏడవ బ్లాక్ లో దెబ్బతిన్న పియర్స్, రాఫ్ట్‌ఫౌండేషన్, కటాఫ్‌వాల్స్‌సెకెంట్‌పైల్స్‌ను పూర్తిగా తొలగించి కొత్తగా నిర్మించాల్సి ఉందని,పునరుద్ధరణ చేసే ఏడో బ్లాక్‌తో పాటు దానికి ఇరువైపులా ఉన్న బ్లాకుల్లో ప్రవాహాలను ఎగువన,ప్రవాహాంకు దిగువన కాఫర్‌డ్యామ్ నిర్మించాల్సి ఉందని లేఖలో ఎల్ అండ్ టి సంస్థ పేర్కొంది. ఈ పనులు చాలా ఖర్చుతో కూడుకున్న సాంకేతిక సిబ్బంది జీవనశైలిన సమస్యలను ఎదుర్కొంటూ చేయాల్సి ఉంటుందని అందుకే ప్రభుత్వం వాటికి మళ్ళీ అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉందే అని ఎల్ అండ్ టి ఖరాఖండిగా లేఖలో తెలిపింది. ప్రభుత్వం ముందుకు వచ్చి ఒప్పొందం చేసుకుంటే పునరుద్ధరణ పనులు చేస్తామని అంతేకాదు కాఫర్‌డ్యామ్ నిర్మాణంకు ఎక్కువ సమయం పడుతుందని వర్క్ అగ్రిమెంట్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఎల్అండ్‌టి సంస్థ కోరింది.

ఎన్నికలు జరిగిన వెంటనే మాట మార్చింది. కాఫర్ డ్యామ్ కోసం రూ.55.75 కోట్లు భరించాలని ప్రభుత్వంను కోరింది. డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ 2022జూన్ 29తో పూర్తైనదని పేర్కొంది.2020లో బ్యారేజి వద్ద సిసికాక్‌లు కొట్టుకుపోయినాయి అప్పుడు కూడా ఎల్ అండ్ టి సంస్థ వర్క్ అగ్రిమెంట్‌లో లేని పనులు తాము చేపట్టలేమని స్పష్టం చేశారు. అప్పుడు కూడా పునరుద్ధరణకు డిజైన్లు ఇవ్వాలని కోరిన బ్యారేజి దెబ్బతినేంత వరకు ఎలాంటి డిజైన్‌లు అందించలేదని ఎల్ అండ్ టి సంస్థ నీటిపారుదలశాఖ అధికారులను బాధ్యులుగా నిలిపింది. డిఫెక్ట్ లాయబిలిటి పీరియడ్ పూర్తి అయిన తరువాత జరిగిన లోపాలకు తాము బాధ్యత తీసుకోమని కొత్త అగ్రిమెంట్ కావాలని స్పష్టం చేసింది.

# దరఖాస్తులకు వెంటనేపరిష్కారం

>> ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్‌వోఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు.

కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా రైతుల భూముల రికార్డుల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. అవసరమైతే చట్ట సవరణం చేయటం లేదా కొత్త చట్టం తీసుకుని వచ్చే అంశాలను పరిశీలిద్దామని చెప్పారు. ధరణిలో ఇప్పుడున్న లోపాలు,సమస్యలన్నీ మరింత లోతుగా అధ్యయనం చేయాలని కమిటీకి సూచించారు. ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా దోషరహితమైన భూముల రికార్డులను నిర్వహించాలని సిఎం అన్నారు. అందుకు అవసరమైన పరిష్కారాలను కూడా అన్వేషించాలని కమిటీని కోరారు. ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు అడ్డుకట్ట వేయటంతో పాటు కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సిఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఇప్పుడున్న పెండింగ్ దరఖాస్తుల్లో సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న ఏజెన్సీపై సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సిసిఎల్ఏ ఆధ్వర్యంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన ఈ పోర్టల్‌ను ప్రైవేటు ఏజెన్సీలకు ఎందుకు అప్పగించారని ప్రశ్నించారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల భూముల రికార్డులు మొత్తం విదేశీ కంపెనీల చేతుల్లో ఉన్నాయని సిఎం ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన భూముల డేటాను,ఆధార్,బ్యాంక్ ఖాతాల వివరాలన్నీ ఏజెన్సీ దగ్గర ఉంచటాన్ని ముఖ్యమంత్రి తప్పు బట్టారు. భూముల రికార్డుల డేటాకు భద్రత ఉందా... సురక్షితంగా ఉన్నట్టా... లేనట్టా... అని అనుమానాలు వ్యక్తం చేశారు. 2018లో టెక్నికల్,ఫైనాన్సియల్ బిడ్డింగ్,అర్హతల ఆధారంగా ఐఎల్ఎఫ్ఎస్ అనే కంపెనీకి అప్పటి ప్రభుత్వం ధరణి పోర్టల్ డిజైన్ డెవెలప్‌మెంట్‌ను అప్పగించింది అధికారులు బదులిచ్చారు. ఆ కంపెనీ దివాళా తీసిందని, తర్వాత టెర్రాసిస్ అని పేరు మారటం,డైరెక్టర్లు అందరూ మారిపోవటం, తర్వాత వాటాలు అమ్ముకొని ఫాల్కాన్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీగా చేతులు మారటంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. బిడ్ దక్కించుకున్న కంపెనీ తమ ఇష్టానుసారంగా పేర్లు మార్చుకొని, ఏకంగా కంపెనీలనే మార్చితే ప్రభుత్వం ఎలా అంగీకరించిందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. భూముల రికార్డుల డేటాను ఎవరికి పడితే వారికి,విదేశీ కంపెనీలకు కూడా అప్పగించే నిబంధనలున్నాయా? అధికారులను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2018లో రూ.116 కోట్లకు ధరణి టెండర్ దక్కించుకున్న కంపెనీ తమ వాటాలను దాదాపు 12 వందల కోట్లకు అమ్ముకోవటం విస్మయం కలిగించిందని సిఎం అన్నారు. మన రికార్డులన్నీ వాళ్ల దగ్గరే ఉన్నందున... విలువైన భూములను పేర్లు మార్చుకోలేదని గ్యారంటీ ఏముందని ప్రశ్నించారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదిర్శ శేషాద్రి, ప్రాజెక్టు డైరెక్టర్ సిఎంఆర్వో వి.లచ్చిరెడ్డి,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



శనివారం మేడారం నుంచి ఇంటిదారిపట్టిన భక్తులు

# మళ్లీ వనాల్లోకి 'తల్లులు'

>> అక్కడి నుండి గుడికి బయలుదేరి వెళ్ళారు. సమ్మక్క గుడిలో పూజారులు, గ్రామపెద్దలు సమ్మక్క దేవతకు ఇష్టానుసారంగా మొక్కులు సమర్పించారు. మహాజాతర పండుగ సందర్భంగా ఏమైనా పొరపాట్లు జరిగేదుంటే క్షమించమని వేడుకున్నారు. అక్కడి నుండి బయలుదేరి గద్దెలకు చేరుకున్నారు. పోలీసులు రూప్ పార్టీ బందోబస్తు నడుమ గద్దెలకు వెళ్ళారు. మహాజాతర పండుగ సందర్భంగా చిలకలగుట్ట నుండి సమ్మక్క దేవతను కుంకుమ భరణి రూపంలో గద్దెలపై ప్రతిష్ట చేశారు. అదే కుంకుమ భరణిని వన ప్రవేశం సందర్భంగా దేవుని కుండలను గద్దెలపై ఉంచి కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకుని చిలకలగుట్టకు పయనమయ్యారు. కిలో మీటర్ దూరంలో ఉన్న చిలకలగుట్టకు చేరుకుని యధాస్థానంలో ఉన్న కుంకుమభరణిని ఉంచుతారు. రాత్రి 9 నుండి 10 గంటల నడుమ పూజారులు అంతా ప్రత్యేక పూజలు నిర్వహించి మళ్ళొచ్చే రెండేండ్లకు ఒకసారి జరిగే మహాజాతర పండుగకు వచ్చి దర్శిస్తామని మొక్కులు సమర్పించారు. అక్కడి నుండి బయలుదేరి గమ్యస్థానాలకు చేరుతారు. దేవతలను గమ్యస్థానాలకు తరలించే క్రమంలో పగిడిద్దరాజు (సమ్మక్కభర్త)ను పెనక వంశస్తులైన పూజారులు పగిడిద్దరాజును తీసుకుని డోలు వాయిద్యాలతో గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపురం చేరుకున్నారు. శనివారం రాత్రికి అక్కడ విడిది చేసి మరుసటి రోజైన ఆదివారం నాడు అక్కడి నుండి కదిలి లింగాల, గుండాల మీదుగా పూనుగొండ్లకు చేరుకుంటారు. పగిడిద్దరాజు ఆలయంలో ప్రతిష్ట చేసి మొక్కులు సమర్పించారు. అదేవిధంగా గద్దెలపై ప్రతిష్ట కాబడిన గోవిందరాజును కాక వంశస్తులైన పూజారులు తీసుకుని ఊరట్టం మీదుగా అర్ధరాత్రి సమయంలో కొండాయికు చేరుకున్నారు. పూజలు నిర్వహించి మరుసటి రోజు ఆదివారం పండుగ చేస్తారు. ఈ క్రమంలో సమ్మక్క కూతురు అయిన సారలమ్మను కాక వంశస్తులైన పూజారులు గద్దెలపై నుండి ప్రధాన పూజారులు అయిన కాక సారయ్య, కాక శ్యాం, కాక కిరణ్ డోలువాయిద్యాలతో కదిలించి కన్నెపెల్లికి చేరుకున్నారు. ఈ విధంగా నలుగురు దేవతలు క్రమాధిక్రమంలో గమ్యస్థానాలకు చేరుకున్నారు. లక్షలాది మంది భక్తులు చివరి రోజు అయిన శనివారం రోజు రాత్రి వరకు దేవతలంతా వన ప్రవేశం చేసే వరకు వేచి ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా ఎస్పీ శబరీష్, డీపీవో వెంకయ్య, ఎండోమెంట్ ఈవో రాజేందర్, తహసిల్దార్ తోట రవీందర్ పూజారులు తదితరులు పాల్గొన్నారు. కాగా మేడారం మహాజాతర మొదటి గట్టం నుండి తల్లులు వనంబాట పట్టేంత వరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క అన్ని తానై అధికారులను, పోలీసులను సమన్వయ పరుస్తూ భక్తులకు అసౌకర్యాలు కలగకుండా జాతరలోనే ఉండి చూసుకుంది. కాగా కొన్ని అసౌకర్యాలు, ట్రాఫిక్ జామ్ విషయంలో మంత్రి సీతక్క శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తానే స్వయగా అసౌకర్యానికి చింతిస్తున్నామని భక్తులకు క్షమాపణ కోరడం విశేషం.

**వచ్చే జాతరను ఘనంగా నిర్వహిస్తాం: సీతక్క**

రాభోయే రెండు సంవత్సరాలలో జరిగే జాతర లోపు ఒక ప్రణాళిక బద్దంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వలో కమిటీలు వేసి జాతర అభివృద్ధికి తోడ్పడుతామని మంత్రి సీతక్క తెలిపారు. పౌరుషానికి ప్రతీకలైన సమ్మక్క-సారలక్కల చరిత్రను భావితరాల వారికి అందించే దిశగా సుమారు 800 సంవత్సరాల క్రితం ప్రజలపక్షాన రాజులపై పోరాడిన చరిత్రను విషదీకరించిన విధంగా పుస్తకాల రూపంలో రచిచే విధంగా ప్రణాళికను సిద్దం చేస్తామని వారి చరిత్రను తెలుపడానికి మేడారంలో సమ్మక్క సారక్క స్మృతి వనాలను ఏర్పాటు చేస్తామని వారి చారిత్రాత్మకమైన గట్టాలను రాభోయే తరాలు ఆదర్శంగా తీసుకునే విధంగా ఆదివాసీ గిరిజన సాంప్రదాయాలు సైతం ఉట్టిపడే విధంగా ప్రణాళిక రచిస్తామని మంత్రి సీతక్క తెలపడం గమనర్హం.

# 10కి తగ్గొద్దు

>> రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నేతలతో శనివారం ఢిల్లీలో సమావేశం అయ్యారు. అందులో భాగంగానే కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జెపి నడ్డాలతో పాటు తెలంగాణ ఇంచార్జ్‌లు తరుణ్‌చుగ్, చంద్రశేఖర్, సునీల్ బన్సాలతో రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, నేతలు బండి సంజయ్, లక్ష్మణ్, అరుణ, జితేందర్‌రెడ్డి, ఈటల రాజేందర్‌లు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. దాదాపు 10 స్థానాలపై క్లారిటీ వచ్చింది. సిట్టింగ్ అభ్యర్థులతో కీలక నేతలు స్థానాలకు దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. అయితే ఎట్టి పరిస్థితుల్లో 10 స్థానాలను గెలవాల్సిందేనంటూ రాష్ట్ర నేతలకు, అగ్ర నాయకత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో ఎలాంటి పొత్తు ఉండదని, 17 స్థానాలలో పోటీ చేస్తున్నామన్న సమాచారం ప్రచారం చేయాలని, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలంటూ సూచనలు చేశారు. అంతేకాకుండా రాష్ట్ర నాయకులు కలిసికట్టుగా పనిచేస్తే అధికారంలోకి వస్తామని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఆదేశించింది. అయితే వచ్చే వారంలో 10మందితో కూడిన మొదటి జాబితాను విడుదల చేసే అవకాశం ఉంది.

# జిఓ 317పై కేబినెట్ సబ్‌కమిటీ

>> అయినందుకే స్వంత జిల్లాలను వదిలి పరాయి జిల్లాకు కేటాయించబడ్డారు. భార్యాభర్తలను వేర్వేరు జిల్లాకు కేటాయించారు. పూర్వపు సర్వీసును వదులుకుని అంతర్ జిల్లా బదిలీ ద్వారా వచ్చిన భార్యాభర్తలు కూడా తిరిగి వేరు చేయబడ్డారు. నిబంధనల ప్రకారం భార్యాభర్తలను ఒకే జిల్లాకు బదిలీ చేయాల్సి ఉండగా, 19 జిల్లాల్లో అనుమతించి 13 జిల్లాలను బ్లాక్ చేశారు. స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, విడిపోయిన భార్యాభర్తలకు న్యాయం చేయాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా సంఘాలు నిర్వహించిన ప్రాతినిధ్యాలను గతం ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని తప్పుపడుతున్నాయి.

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జీవో 317 ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కారం చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. ఈ మేరకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం ముందడుగు అని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్,(టిఎస్ యుటిఎఫ్), పిఆర్‌టియు టెస్,ఎస్‌టియు టిఎస్, పిఆర్‌టియు తెలంగాణ సంఘాల నాయకులు స్వాగతించారు.

## వారం - వర్జ్యం

తేది : 25-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా.8.37, పుబ్బ తె.1.23
వ.ఉ.7.21-9.09
దు.సా.4.42-5.29, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.30
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సభ్యుల ప్రేమాభిమాలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**వృషభం:** రాజకీయ పలుకుబడి పెంపొందించుకోగలుగుతారు. మీ మాటలకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** విదేశీ సంబంధిత అవకాశాలు మీ రక్తసంబంధీకులకు కలిసి వస్తాయి. ధనలాభం.

**కర్కాటకం:** ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఓ అర్థం ఉంటుంది. వినూత్నంగా ఆలోచనలు సాగిస్తారు.

**సింహం:** వృత్తి,ఉద్యోగాల పరంగా అనుకూలంగా ఉంటుంది. ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**కన్య:** సహోదర, సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

**తుల:** ప్రముఖుల యొక్క అండదండలతో అతికీలకమైన వ్యవహారాలను చక్కబరచుకోగలుగుతారు.

**వృశ్చికం:** వ్యాపారస్తులకు ఆర్థిక ప్రయోజనాలు బాగుంటాయి. ప్రత్యర్థివర్గంపైన విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** చెవి,ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారాలలో పెట్టుబడులను పెడతారు. అనారోగ్య సూచన.

**కుంభం:** రహస్య చర్చలు మంతనాలను సాగిస్తారు. దైవానుగ్రహం రక్షిస్తున్నట్లు భావిస్తారు.

**మీనం:** గౌరవప్రదమైన స్థానంలోని వారితోటి సత్సంబంధాలు మరింతగా బలపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అరెస్టుకు రంగం సిద్ధం

>> శాఖతో పాటు మరో రెండు సర్కారీ విభాగాలను కుదిపేస్తుండం తెలిసిందే. తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు అప్పటి బిఆర్ఎస్ సర్కారు కొత్త తరహా పథకం ప్రవేశపెట్టగా ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వెళ్లి మేలు రకంగా వున్న గొర్రెలను కొని ఇక్కడి రైతులకు సబ్సిడీగా అందించారు. ఇందులో భాగంగా 2023 జులై, ఆగస్టు మధ్య కాలంలో పశు సంవర్ధక శాఖకు చెందిన ఇద్దరు ఏడిలు రవి కుమార్, కేశవచారిలతో పాటు కొండాపూర్ లోని లోలోనా డిలైవ్ కంపెనీ తరపున దాని అధిపతిగా వున్న కాంట్రాక్టర్ సయ్యద్ మోయిద్ ఎపిలోని పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో పర్యటించి అక్కడి 18 మంది రైతుల నుంచి 133 యూనిట్ల గొర్రెలు (2793 గొర్రెలు) కొనుగోలు చేసి ఇక్కడి రైతులకు అందించడం విదితమే. ఇక్కడి వర కు బాగానే వున్నా దీని తరువాత 133 యూనిట్ల గొర్రెలు అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాలలో నెల రోజుల్లోనే డబ్బులు జమా కావాల్సి వుండగా ఈ నిధులు గొర్రెలు దళారుల ఖాతాల్లోకి మళ్లడం సంచలనం రేపింది. దీనిపై ఎపికి చెందిన రైతులు తెలంగాణ అధికారులతో పాటు కాంట్రాక్టర్ మోయిద్‌ను నిలదీయగా ప్రయోజనం లేకుండా పోవడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై గత డిసెంబర్ నెల 26వ తేదీన గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌కు వెళ్లి తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేయగా పశు సంవర్ధక శాఖ ఏడిలు రవికుమార్, కే శవచారి, కాంట్రాక్టర్ మోయిద్‌లపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. వీరితో పాటు పశుసంవర్ధక శాఖనాటి ఓఎస్‌డి కల్యాణ్‌పైనా కేసు నమోదయ్యింది. ఇలా కొద్దిమంది నిందితులతో మొదలైన ఈ కేసు ప్రస్తుతం పది మంది వరకు చేరింది. ఇందులో నలుగురిని ఎసిబి అరెస్టు చేసినా పక్కదారి పట్టిన 2.10 కోట్ల రూపాయల నిధులు ఏమయ్యాయనేది తెలియరాలేదు. ఇదే కేసులో కీలక నిందితుడుగా వున్న మోయిద్ సహా ఇద్దరు విదేశాలకు ఉడాయించారు. మరికొందరు ఇక్కడే వున్నా పోలీసుల విచారణకు అందుబాటులో వుండడం లేదు. ఇదే సమయంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజున ఎసి గార్డ్స్‌లోని పశు సంవర్ధక శాఖ ప్రధాన కార్యాలయం నుంచి కొన్ని ఫైళ్లు గల్లంతు కావడం వెనుక నిధుల గోల్‌మాల్‌లో నిందితులుగా వున్న వారి ప్రమేయం వుందని ఎసిబి అధికారులు భావిస్తున్నారు. దీనిపైనా వారు విచారిస్తున్నారు. దీనిపై నాంపల్లి పోలీసు స్టేషన్‌లో పశు సంవర్ధక శాఖ నాటి ఓఎస్‌డి కల్యాణ్ సహా మరికొందరిపై మరో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో కల్యాణ్ కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందాడు. ఇలా ఈ కేసు అనేక మలుపులు తిరగసాగింది. ఈ నేపథ్యంలో గొర్రెల నిధుల గోల్‌మాల్ కేసును ఎసిబి తీవ్రంగా పరిగణించింది.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:24/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 483891
2nd Prize Rs.7000/- 79806
3rd Prize Rs.3500/-
04454 26802 41576 43374 47256
61491 71534 79330 81294 94264
4th Prize Rs.200/-
0205 2784 3427 3643 4345 4514 5485
5652 8644 9614
5th Prize Rs.100/-
1328 1451 1461 1596 1667 1914 2696
4620 4665 5673
6th Prize Rs.50/-
0113 1442 2772 3556 5629 7501 8780
0321 1551 2783 3801 5665 7875 8883
0405 1573 2804 3815 5699 8026 9023
0562 1776 2845 3852 5755 8062 9151
0619 1799 3011 4285 5885 8151 9177
0628 1800 3054 4287 5976 8217 9634
0723 1948 3133 4671 6043 8258 9636
0774 2060 3186 4723 6110 8420 9755
0819 2103 3261 4725 6568 8517 9817
0905 2323 3276 4750 6918 8571 9951
0963 2450 3312 5028 6931 8597
0989 2495 3379 5169 7166 8691
1193 2621 3409 5286 7330 8692
1359 2663 3411 5470 7418 8707
1393 2678 3488 5538 7434 8724

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 372780
2nd Prize Rs.7000/- 84619
3rd Prize Rs.3500/-
11551 22901 29314 42620 43137
51047 76186 77735 79783 85056
4th Prize Rs.200/-
0015 0258 1810 1846 1983 2058 2169
2732 5339 6200
5th Prize Rs.100/-
0924 1728 3511 3529 3760 4126 4794
8191 8911 9276
6th Prize Rs.50/-
0021 1608 3689 4802 6330 7067 8504
0200 1609 3820 4871 6336 7087 9088
0214 1757 3874 5124 6345 7125 9094
0536 1841 4045 5183 6398 7172 9337
0657 1952 4076 5259 6520 7246 9358
0777 2370 4206 5304 6523 7282 9532
0844 2432 4285 5349 6579 7341 9606
0929 2682 4458 5380 6705 7354 9746
0988 2784 4470 5576 6755 7548 9776
1080 2913 4502 5602 6799 7583 9976
1132 3285 4519 5668 6810 7654
1135 3334 4594 6022 6850 7827
1360 3354 4610 6101 6893 7872
1472 3487 4707 6192 6942 7910
1531 3586 4801 6213 6996 7955

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:24/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 961500
2nd Prize Rs.7000/- 27977
3rd Prize Rs.3500/-
00456 03668 06168 06351 43910
52235 65501 71191 87910 91342
4th Prize Rs.200/-
0463 0887 1161 3880 5583 6021 6270
7592 8040 8595
5th Prize Rs.100/-
0204 1392 2741 3830 3899 6449 7010
7935 8181 9962
6th Prize Rs.50/-
0093 1666 2905 4847 6489 7561 8973
0121 1692 3141 4866 6559 7871 9006
0245 1811 3157 4951 6668 7900 9120
0307 2061 3166 5047 6784 7909 9175
0385 2142 3774 5304 6835 7963 9309
0446 2295 3946 5697 6910 8237 9390
0567 2324 3966 5788 6955 8286 9536
0624 2411 4020 5868 7034 8309 9540
0681 2439 4330 5881 7240 8356 9619
1071 2592 4351 6017 7286 8357 9870
1127 2612 4376 6194 7316 8619
1278 2670 4677 6241 7330 8640
1558 2693 4767 6256 7351 8732
1608 2713 4805 6353 7471 8762
1637 2754 4815 6395 7557 8852

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 246225
2nd Prize Rs.7000/- 72850
3rd Prize Rs.3500/-
13788 15794 22965 26701 26939
37207 83106 91583 93817 99958
4th Prize Rs.200/-
3044 3363 3704 3873 3901 5171 5439
5890 8032 8703
5th Prize Rs.100/-
0174 3297 3414 3662 4573 5193 6174
6203 6532 9583
6th Prize Rs.50/-
0128 1939 3785 4929 6282 7557 8849
0585 1954 3925 5008 6382 7682 8997
0636 1994 4059 5014 6562 7689 9342
0652 2146 4169 5115 6649 7832 9362
0887 2211 4286 5202 6676 8104 9414
0917 2316 4304 5314 6713 8154 9470
0954 2322 4369 5534 6724 8279 9673
1058 2634 4419 5536 6867 8291 9822
1352 2799 4486 5664 7247 8329 9900
1432 2841 4506 6076 7254 8427 9904
1476 2849 4520 6150 7297 8548
1585 2921 4623 6154 7341 8580
1737 3082 4722 6210 7412 8707
1771 3422 4816 6214 7468 8714
1885 3647 4908 6262 7495 8770

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:24/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 121307
2nd Prize Rs.7000/- 34329
3rd Prize Rs.3500/-
14319 15079 20781 20991 23485
27205 34771 54889 92928 93314
4th Prize Rs.200/-
0457 0584 2172 2700 2912 3525 3651
3897 4478 4813
5th Prize Rs.100/-
1570 2182 3074 3276 4237 5168 6666
7389 8043 8998
6th Prize Rs.50/-
0214 1578 3062 4196 5975 7456 9000
0360 1673 3105 4648 6004 7612 9068
0388 1757 3264 4705 6046 7644 9198
0564 1937 3329 4722 6275 7664 9422
0646 2023 3364 4764 6387 7678 9457
0778 2054 3421 4827 6714 7782 9665
0855 2152 3427 4846 6737 8054 9798
0876 2181 3434 5122 6890 8078 9938
0990 2186 3493 5388 7031 8113 9969
0992 2448 3665 5492 7096 8280 9987
1024 2630 3672 5529 7146 8632
1194 2710 3744 5673 7171 8693
1233 2806 3789 5723 7238 8736
1434 2950 3871 5756 7245 8795
1499 3039 4135 5894 7333 8806

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 598262
2nd Prize Rs.7000/- 55542
3rd Prize Rs.3500/-
04140 28701 30596 36590 63700
63780 68771 69759 82492 97364
4th Prize Rs.200/-
1051 2727 4984 5673 6081 7371 8218
8607 8774 9684
5th Prize Rs.100/-
0198 0498 0588 1614 3588 4362 5429
7064 7077 8563
6th Prize Rs.50/-
0064 1055 2731 4923 6458 7755 9232
0069 1091 2950 5036 6462 7916 9251
0180 1103 3190 5147 6681 7946 9289
0202 1127 3392 5187 6728 8108 9334
0235 1435 3835 5196 6935 8370 9358
0322 1520 3878 5268 6940 8493 9546
0523 1639 3900 5292 7006 8501 9633
0537 1698 3929 5308 7138 8530 9885
0591 1842 4183 5312 7153 8583 9906
0695 2191 4398 5352 7226 8603 9976
0710 2219 4443 5482 7260 8727
0801 2286 4452 5974 7285 8735
0862 2349 4651 6204 7464 8741
0879 2656 4693 6323 7586 8927
0892 2709 4766 6348 7619 9116

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:24/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 658223
2nd Prize Rs.7000/- 97104
3rd Prize Rs.3500/-
04645 10048 53447 58182 58740
67067 71238 75084 81072 85205
4th Prize Rs.200/-
1015 2040 2376 2800 3479 7509 7990
7994 8073 9003
5th Prize Rs.100/-
0135 1252 3644 5445 5615 6418 7339
7525 7552 7809
6th Prize Rs.50/-
0228 1882 3272 4930 6379 7226 8472
0230 1930 3421 4952 6428 7255 8481
0260 1935 3452 5003 6429 7383 8835
0358 1969 3740 5058 6442 7627 8965
0876 2365 3931 5351 6490 7681 9096
0926 2463 4099 5677 6493 7699 9166
1001 2528 4171 5801 6512 7728 9197
1291 2545 4188 6009 6658 7748 9304
1294 2560 4323 6035 6680 7754 9538
1300 2714 4527 6071 6717 7827 9579
1379 2720 4557 6212 6743 7917
1548 2807 4624 6278 6760 8000
1551 2832 4705 6280 7005 8055
1592 3238 4765 6317 7150 8071
1859 3249 4872 6376 7172 8303

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 824892
2nd Prize Rs.7000/- 48892
3rd Prize Rs.3500/-
13684 21515 29091 34056 49838
53762 54619 63774 76932 87600
4th Prize Rs.200/-
1337 1709 3595 4464 4587 5940 6602
6924 7036 8824
5th Prize Rs.100/-
0279 1193 1424 1702 1764 3846 5032
6743 7733 7853
6th Prize Rs.50/-
0065 2000 3317 4396 6254 7240 9169
0094 2299 3378 4601 6277 7301 9273
0172 2371 3424 4750 6334 7407 9596
0188 2382 3488 4790 6357 7438 9683
0551 2453 3700 4865 6544 7705 9732
0613 2498 3731 5129 6572 7779 9772
0851 2525 3767 5225 6587 7900 9795
0876 2714 3808 5488 6604 7919 9836
0977 2785 3868 5492 6701 8261 9844
1024 2839 3889 5541 6769 8518 9921
1079 3053 3916 5730 6782 8583
1146 3110 3976 5850 6922 8681
1310 3185 4030 6001 6952 8962
1419 3309 4275 6022 7089 9029
1990 3314 4366 6118 7138 9111

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:24/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 739404
2nd Prize Rs.7000/- 32492
3rd Prize Rs.3500/-
14715 15644 17446 20544 27138
39974 60727 61654 66899 94431
4th Prize Rs.200/-
0911 1170 1764 3614 5360 6909 8144
8698 9493 9677
5th Prize Rs.100/-
3645 3738 4457 4978 4997 5668 5734
6045 6939 8720
6th Prize Rs.50/-
0135 2088 3982 4885 5666 7971 9476
0212 2364 4202 4890 5672 8066 9550
0989 2543 4270 4929 5696 8083 9656
1096 2552 4318 4960 5742 8111 9661
1161 2750 4352 5107 5874 8123 9795
1234 2796 4360 5178 5969 8223 9802
1359 3001 4374 5215 6075 8359 9833
1429 3355 4384 5251 6335 8400 9876
1490 3611 4518 5373 6541 8669 9877
1608 3615 4537 5421 6597 8712 9931
1720 3681 4563 5460 7144 8715
1833 3700 4590 5482 7370 8812
1910 3755 4610 5533 7373 8918
2004 3832 4643 5577 7405 8956
2014 3948 4860 5607 7881 9263

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 835364
2nd Prize Rs.7000/- 46655
3rd Prize Rs.3500/-
08755 41346 43365 50810 53295
54084 79652 81250 92495 94185
4th Prize Rs.200/-
0676 0762 1652 1737 2486 3629 3630
5757 6162 9521
5th Prize Rs.100/-
0179 0614 0722 1471 2945 4157 5635
5735 6460 9126
6th Prize Rs.50/-
0066 1962 3500 4931 6303 7228 8463
0253 2029 3755 4999 6443 7231 8648
0269 2078 3820 5140 6615 7254 8782
0288 2267 3856 5316 6658 7267 8825
0324 2290 3885 5344 6660 7280 8923
0380 2359 3932 5406 6701 7422 9264
0554 2618 4051 5511 6728 7536 9509
0838 2806 4199 5652 6861 7711 9542
1050 2887 4226 5654 6870 7722 9796
1218 2914 4271 5704 6970 7801 9889
1648 2942 4308 5884 7077 8161
1681 3104 4366 5916 7101 8202
1838 3223 4663 5933 7132 8215
1878 3243 4692 5944 7152 8365
1930 3274 4834 6127 7227 8367

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:24/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 192425
2nd Prize Rs.7000/- 79775
3rd Prize Rs.3500/-
13632 13980 24226 35626 46519
57350 68393 68710 68851 81521
4th Prize Rs.200/-
0674 2337 2575 5086 5581 5676 6586
6841 6930 6998
5th Prize Rs.100/-
0305 1514 2386 3613 4475 4536 5477
5755 6949 8930
6th Prize Rs.50/-
0055 1870 3325 4644 5555 7232 8508
0309 1908 3561 4648 5769 7469 8834
0347 2260 3619 4653 5781 7486 9232
0366 2400 3663 4809 5963 7495 9240
0827 2418 3667 4819 6044 7497 9276
0924 2445 3740 4825 6053 7538 9369
0979 2636 3895 5040 6315 7551 9670
1159 2698 3969 5198 6319 7610 9854
1172 2702 4041 5310 6393 7753 9876
1334 2827 4070 5334 6505 8009 9901
1474 2863 4112 5343 6775 8032
1485 2915 4217 5432 6802 8109
1512 3058 4243 5445 7027 8340
1709 3117 4412 5495 7067 8406
1815 3162 4462 5546 7213 8455

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 434923
2nd Prize Rs.7000/- 67219
3rd Prize Rs.3500/-
12548 23587 34140 45150 56873
67645 78639 89137 89801 91960
4th Prize Rs.200/-
1345 2505 3502 3853 4267 5128 5541
8992 9019 9700
5th Prize Rs.100/-
4678 4886 5570 5682 6013 6049 7056
7617 8076 8511
6th Prize Rs.50/-
0168 1289 2869 4196 5839 7647 8630
0240 1321 3028 4226 5943 7669 8644
0318 1462 3171 4241 6237 7671 9117
0322 1465 3185 4297 6723 7688 9123
0481 1638 3246 4309 6860 7732 9428
0491 1655 3281 4470 6874 8278 9477
0570 1785 3294 4746 6910 8296 9796
0629 1831 3303 4804 7003 8316 9850
0776 2242 3402 4827 7141 8322 9932
0798 2314 3474 5082 7169 8346 9948
0808 2475 3475 5161 7305 8379
1039 2476 3510 5322 7336 8405
1164 2568 3754 5466 7466 8444
1215 2678 3802 5565 7499 8455
1264 2797 4105 5722 7636 8517

# వివిపి డ్రైవర్లకు ఫిట్‌నెస్ టెస్టులు

## కులగణన నోడల్ ఆఫీసర్‌గా బిసి వెల్ఫేర్ ఆఫీసర్

## ఆటోవాలాకు యేటా రూ.12వేలు ఆర్థిక సహాయం

## మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో చిట్‌చాట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ప్రజాసేవలో భాగంగా సుదూర ప్రాంతాలు నిరంతరం పర్యటించే అధికారులు, ప్రజా ప్రతినిధులు సురక్షిత ప్రయాణం చేయడానికి సెలెక్టెడ్ డ్రైవర్లను ఎంపిక చేసుకొని వారిని వినియోగించుకోవాలని ఐఎఎస్,ఐపిఎస్, ఎమ్మెల్యేలు,మంత్రుల డ్రైవర్లకు ఫిట్‌నెస్ టెస్టులు పెట్టి మరింత సుశిక్షితులుగా తీర్చిదిద్దుతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో రవాణాశాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. అనుభవంలేని డ్రైవర్ల కారణంగా విఐపిలు రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని ఆవేదన చెందారు. విఐపిలందరికి లెటర్లు పంపిస్తాం రవాణాశాఖ దీని కోసం ప్రత్యేక డ్రైవ్ చేస్తాం అని ఆయన వెల్లడించారు.

డ్రైవింగ్ లైసెన్స్ జారీ కూడా కఠినతరం చేయాలి అన్ని టెస్టులు పాసైతేనే లైసెన్స్ ఇష్యూచేస్తామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరువేల కోట్లు ఆర్టీసిపై మోపిందని ఆవేదన చెందారు. మహాలక్ష్మి పథకం మొదలైననాటి నుంచి రోజు 50లక్షల మంది మహిళలు బస్సులో ప్రయాణిస్తున్నారు. కండక్టర్లు మహాలక్ష్మి టికెట్లు దుర్వినియోగం చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటాం. ఇప్పుడు ఆర్టీసి లాభాలబాటలో పడుతున్నది. కొత్తబస్సులు కొనుగోలు చేస్తున్నాం. ఆర్టీసి విజయవంతంగా నడవడానికి డ్రైవర్లు,కండక్టర్ల కృషి ఎంతో అవసరం అని ఆయన అన్నారు. ఆర్టీసి కార్గో టార్గెట్ 2వేల కోటుల ఇప్పుడు వచ్చింది 150కోట్లు ఆదాయం వచ్చింది. ఆర్టీసికి 90 డిపోలు ఉన్నాయి. అన్ని ప్రాంతాలకు ఆర్టీసిని నడుపుతాం మేడారం జాతరలో రవాణాశాఖ కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది ప్రయాణికులను పెద్ద సంఖ్యలో గమ్యస్థానంకు చేర్చింది. ఆటోడ్రైవర్‌లకు ఏడాదికి 12వేల రూపాయలు ఇస్తాం 2023 అక్టోబర్ నుంచి జిహెచ్ఎంసిలో 450 ఆటోలు రూరల్‌లో 3030 ఆటోలు కొత్తవి కొన్నారు, 2024లో జనవరి నెలలోనే 233 ఆటోలు కొనుగోలు చేశారు ఇతర జిల్లాలో 1836 ఆటోలు కొనుగోలు చేశారు ఆటోడ్రైవర్ల ఉపాధికి ఏలాంటి ఢోకాలేదు. ఆటోల డ్రైవర్లకు నష్టం కలిగితే కొత్తవి ఎందుకు కొంటారని పొన్నం ప్రశ్నించారు. కులగణ విషయంలో కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీహార్ తరహాలో కులగణన విదివిధానాలు అమలు పరుస్తాం. తెలంగాణలో కోటి ఇళ్ళుఉన్నాయి లక్షమందితో టీమ్ ఏర్పాటు చేసి కులగణన చేస్తాం త్వరలోనే అన్ని పార్టీలతో సమావేశం కూడా పెడుతాం అని ఆయన తెలిపారు. కులగణన కోసం కమీషన్‌ను ఏర్పాటు చేస్తాం కులగణన ప్రాతిపదికన రిజర్వేషన్‌లను అమలు పరుస్తాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీహార్‌లో 2.50లక్షల మంది అధికారులను 150 ఇళ్ళకు ఒకరి చొప్పున కేటాయించారని ఆయన తెలిపారు. తెలంగాణలో ఎన్యూమరేటర్లకు మంచి శిక్షణ ఇస్తామని పొరపాట్లు జరగకుండా చేస్తామని తెలిపారు.



## సిఎం రేవంత్‌తో గెజిటెడ్ అధికారుల సంఘం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 24:** సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు శనివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు.

టిజీఓ ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్‌రావు,వైఎస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్‌రావు, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎ.పరమేశ్వర్‌రెడ్డి, లేడీ రిప్రసెంటేటీవ్ జి.దీపారెడ్డి, ఈసీ మెంబర్ పంతంగి యాదగిరి తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# రెండు కోట్ల విలువైన నకిలీ నూనెలు, వస్తువుల ముఠా గుట్టురట్టు



నకిలీ వస్తువుల తయారీముఠా వివరాలు వెల్లడిస్తూ ఆ వస్తువులను మీడియాకు చూపుతున్న తూర్పు మండల డిసిపి గిరిధర్, టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆహార వస్తువులతో పాటు ఇంట్లో వాడే పలురకాల వస్తువులను నకిలీవి తయారుచేస్తూ వాటికి బడా కంపెనీల బ్రాండ్ లేబుల్ అంటిస్తూ అసలైన సరుకుగా మార్కెట్లో చలామణి చేస్తున్న ఓ అంతరాష్ట్ర ముఠాను తూర్పు మండల పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ ద్వారా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఈ ముఠా నుంచి రెండు కోట్ల రూపాయల విలువచేసే నకిలీ వస్తువులను, వీటి తయారీ, ప్యాకింగ్ కోసం వున్న యంత్రాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను తూర్పు మండల డిసిపి గిరిధర్ శనివారం మీడియాకు వెల్లడించారు.

రాజస్థాన్‌కు చెందిన మహేంద్ర సింగ్ (29) కొంత కాలంగా శివార్లలోని కీసరలో వుంటూ ఈ నకిలీ వస్తువుల దందాను సాగిస్తున్నాడు. ఇతనిపై ఇంతకు ముందే ఇటువంటివి పలు కేసులున్నాయి. కాగా ఇతని ముఠాలో బిహార్‌కు చెందిన మనీష్ కుమార్ (23), త్రియం కుమార్ (19)లు వున్నారు. మహేంద్ర సింగ్ ముఠా శివార్లలోని కాటేదాన్‌లో నకిలీ పారాచూట్ కొబ్బరి నూనెతో పా టు అనేక బ్రాండెడ్ కంపెనీలకు చెందిన వాషింగ్ పౌడర్లు, నకిలీ రెడ్ లేబుల్ టీ పౌడర్, బాత్‌రూంలను శుభ్రపరిచేందుకు వాడే కొన్ని ఉత్పత్తులకు నకిలీవి తయారు చే సేది. ఇందుకోసం ఏకంగా ఒక చిన్నపాటి ఫ్యాక్టరీనే నెలకొల్పింది. ఈ ఫ్యాక్టరీలో మనీష్ కుమార్, త్రయం కుమార్‌లు వుంటూ నకిలీ ఉత్పత్తులను తయారుచేస్తూ వాటికి బ్రాండెడ్ కంపెనీల లేబుళ్లను అంటిస్తూ మురికివాడల్లోని తమకు అనుకూలంగా వుండే దుకాణాలకు సరఫరా చేస్తూ ఈ ముఠా దండిగా సంపాదించేది. ఈ ముఠా గు రించి సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు కాచి గూడ పోలీసులతో కలిసి సంయుక్తంగా శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించా రు. ఈ సందర్భంగా రెండు కోట్ల రూపాయల విలువచేస్తే నకిలీ ఉత్పత్తులతో పాటు వీటిని తయారు చేసేందుకు అవపరం అయ్యే యంత్రాలను కాటేదాన్‌లో జప్తు చేశారు. పట్టుబడిన నిందితులతోపాటు వారివద్ద లభ్యమైన నకిలీ ఉత్పత్తులను తదుపరి విచారణ నిమిత్తం కాచిగూడ పోలీసులకు అప్పగించారు.

# వివాహ విందుతోపాటు లోక్‌సభ ఎన్నికల సమాలోచనలు

## షర్మిల కుమారుడి రిసెప్షన్‌కు హాజరైన ఖర్గే, వేణుగోపాల్

## సాదరంగా ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో గెలుపుగుర్రాల ఎంపిక కోసం కాంగ్రెస్ ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. అఖిలభారత కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నేతలు లోకసభ ఎన్నికల వ్యూహరచన కోసం ఏ అవకాశం వదులుకోవడానికి సిద్ధంగాలేరు. శనివారం ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడి వివాహరిస్పెన్‌లో పాల్గొనేందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్ శనివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్లానింగ్‌బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షీ ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ ఎమ్మెల్యే వినోద్ స్వాగతం పలికారు. రిసెప్షన్ అనంతరం తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ సీనియర్ నేతలు పిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీతో చర్చించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డిని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించారు. మిగితా 16స్థానాలో అభ్యర్థుల ఎంపిక చేయాల్సి వుంది. పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి ఇటీవల ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ప్రభుత్వం నియమించింది. ఈ పదవికి రాజీనామాచేసి నాగర్‌కర్నూల్ టికెట్ ఇవ్వాలని సిఎంకు లేఖ పంపినట్లు ఆయన శుక్రవారం ప్రకటించారు. ఈసీటు కోసం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో పాటు మరికొందరు నేతలు కూడా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఖమ్మం నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్య నందిని లోక్‌సభ సీటు కోరుతుండటంతో ఆమెకు టికెట్ లభించకుండా మల్లురవి పేరు తెరపైకి వ్యూహాత్మకంగా తీసుకొచ్చారని కాంగ్రెస్‌లో ఒక వర్గం ఆరోపణలతో కూడిన చర్చకు శ్రీకారం చుట్టింది. సికిందరాబాద్ సీటు వెనుకబడిన తరగతులకు ఇసేనత నగరంలో కాంగ్రెస్‌కు మద్దతు లభిస్తుందని పార్టీ వర్గాలు అంచనావేస్తున్నాయి. ప్రత్యర్థి బిఆర్ఓఎస్ కూడా వెనుకబడిన సామాజీక వర్గ నేతకే సికిందరాబాద్ టికెట్ ఇచ్చ అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

ఎస్సీ ఎస్టీ కోటాలోఐదు రిజర్వ్‌డ్ సీట్ల కోసం 50మంది అభ్యర్థులు టికెట్లకోసం దరఖాస్తు చేసకున్నారు. లోక్‌సభ కోసం వార్ రూమ్‌కూడా ఏర్పాటు చేశారు .కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీతో కూడా మల్లికార్జునఖర్గే సమావేశమై స్థానికంగా ఉన్న పరిస్థితులను తెలుసుకొంటారు. మరోవైపు కెసివేణుగోపాల్ వార్ రూమ్ కోసం నియమించిన అభ్యర్థుల వివరాలు కూడా దీపాదాస్‌ను అడిగి తెలుసుకున్నారు. చైర్మన్‌గా మల్లాది పవన్, సందేశ్‌శింగాల్కర్, మన్నెసతీష్, రుద్రసంతోష్ జక్కని అనిత కోచైర్మన్‌గా, పార్టీ శిక్షణ కోసం వసీం అరోస ్‌మీర్జా, విశ్లేషకుడిగా శ్రీకాంత్ గిరాజా షెట్టార్, నవీన్‌పట్టెంను సోషల్ మీడియా ఇంచార్జీలుగా నియమించామని ఆమె తెలిపారు.

# మా తాపత్రయమంతా తెలంగాణ ప్రజల మంచి కోసమే!

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లేఖకు సిఎం రేవంత్‌రెడ్డి స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 24:** మన తెలంగాణ యువతకు సంబంధించిన సమస్యని ప్రజా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలనే మీ ప్రయత్నానికి నా ధన్యవాదాలు అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ట్విట్టర్ వేదికగా రాసిన లేఖకు సమాధానం ఇచ్చారు. గడిచిన పదేళ్లలో తెలంగాణ యువత ఎంత దగాపడిందో,వారి భవిష్యత్తు మీద గత ప్రభుత్వం ఏ విధంగా కోలుకోలేని దెబ్బ తీసిందో మనందరం చూశామని పేర్కొన్నారు. ఆ దశాబ్దకాల విషాదాన్ని సాధ్యమైనంత త్వరగా అధిగమించాలని,ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా మనయువత భవితను పునర్నిర్మించాలనే సంకల్పంతో మా ప్రభుత్వం నిర్విరామంగా పని చేస్తోందన్నారు. గురుకుల టీచర్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి మీరు లేవనెత్తిన విషయాలను ఇచ్చిన సూచనలను నిశితంగా పరిశీలించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తున్నట్లు సిఎం తెలిపారు. పార్టీలకు... రాజకీయాలకు అతీతంగా తెలంగాణ పునర్నిర్మాణానికై ఎవరు కలిసి వచ్చిన వారి విలువైన సూచనలు,సహకారం తీసుకోవడానికి వారితో కలిసి పనిచేయడానికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందన్నారు. మా ప్రయత్నం... మా తాపత్రయం అంతా తెలంగాణ ప్రజల మంచి కోసమే తప్ప గుర్తింపు కోసం కాదని మీకు సవినయంగా మనవి చేస్తూ,మీరు ముున్ముందు కూడా ప్రజా సమస్యలేమైనా సరే మా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

కాగా, తాజాగా బిఎస్‌పి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ట్విట్టర్ వేదికగా లేఖ రాస్తూ తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామక మండలి ఉద్యోగ నియామకాల్లో సరైన విధానం పాటించి, అవరోహణ క్రమంలో ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు నియామకాలు కొందరికి మోదం, మరికొందరికి ఖేదం కలిగిస్తుందని సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. గత యేడాది గురుకుల బోర్డు డిగ్రీ లెక్చరర్, పిజిటి, టిజిటి లాంటి అనేక ఉద్యోగ నియామకాలకు వరుస నోటిఫికేషన్లు జారీ చేయడంలో అర్హత కలిగిన వేలాది మంది నిరుద్యోగులు అన్ని ఉద్యోగాలను దరఖాస్తు చేసుకుని పరీక్షలు రాశారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బోర్డు వెల్లడించిన అన్ని ఫలితాల్లో ఒకే అభ్యర్థి, ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఒకే అభ్యర్థి వివిధ ఉద్యోగాలకు ఎంపిక కావడం వల్ల ఎక్కువ ఉద్యోగాలు సాధించి వ్యక్తి ఏదో ఉద్యోగాన్ని ఎంచుకొని మిగితా వాటిని వదిలేయడం జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రస్తావించారు. ఫలితంగా ఆ అభ్యర్థి వదిలి వెళ్లిన ఉద్యోగాల అలాగే ఖాళీగా ఉండిపోవడం వల్ల తరువాత మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులను తీరని నష్టం జరుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బోర్డు తక్షణమే జనరల్ ర్యాంకింగ్ ప్రకటించి, అవరోహణ క్రమంలో ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. మరోవైపు ఉద్యోగాలు ఖాళీగా మిగిలకుండా ఉండాలంటే అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా రెండో జాబితా విడుదల చేసి ఖాళీలు లేకుండా ప్రకటించిన అన్ని ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఈఐ ఆర్‌బి ప్రకటించిన ఉద్యోగ నియమకాలను అవరోహణ క్రమంలో లేకపోవడం వల్ల సుమారు 1500 ఉద్యోగాలు ఖాళీగా మిగిలిపోయే అవకాశం ఉంది. దీని వల్ల అహర్నిశలు కష్టపడి చదివినా నిరుద్యోగులకు అన్యాయం తీరని జరుగుతున్నది. తక్షణమే టిఆర్ఈఐ ఆర్‌బి స్పందించి గురుకుల ఉద్యోగాల నియామకంలో ఖాళీలు లేకుండా అన్ని ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు.

# దాల్ విక్రయంపై ప్రభుత్వ వివరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** భారత్ దాల్ బ్రాండ్ పేరిట రాష్ట్రంలో సాధారణ పప్పును విక్రయించారనే ఫిర్యాదుల రావడంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం వివరణ కోరింది. సబిసడీపై విక్రయించాలని శనగపప్పును తెలంగాణకు పంపితే దాని బదులు సాధారణ పప్పును విక్రయించినట్లు వచ్చిన ఫిర్యాదుపై వివరాణ ఇవ్వాలని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వం తరపున నోడల్ ఏజెన్సీగా ఉన్న హైదరాబాద్ అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ (హాకా)ను ఆదేశించింది. భారత్ దాల్ పథకం కింద కేంద్ర సర్కార్ తెలంగాణలో 50 వేల టన్నుల శనగపప్పును విక్రయించేందుకు హాకాను నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేసింది. సబ్సిడీ ధరపై కిలో 60 రూపాయల చొప్పున విక్రయించేందుకు నిల్వలు పంపించింది. గత ఏడాది అక్టోబరు 1వ తేదీ నుండి హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘం విక్రయాలు ప్రారంభించింది. అయితే కేంద్రం పంపిన పప్పు కాకుండా వ్యవసాయ సహకార సంఘం తన వద్ద ఉన్న నిల్వలన భారత్ దాల్ బ్రాండ్ కింద విక్రయించారని కొందరు వ్యాపారులు కేంద్రానికి ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. దీంతో ఈ ఫిర్యాదలను ఆధారంగా చేసుకుని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజీవ్‌కుమార్ దీనిపై వివరణ ఇవ్వాలని వ్యవసాయ సహకార సంఘానికి లేఖ రాశారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి

## రాష్ట్రంలో రెండు రోజులు వర్షాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఇప్పటికే అదే ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మరట్వాడా నుండి దక్షిణ తమిళనాడు వరకూ అంతర్గతంగా కర్నాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి ఏర్పడింది. వీటి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు ఈ నెల 26వ తేదీ వరకూ తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దక్షిణ తెలంగాణ, పరిసర ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొంది. ఆదివారం ఉత్తర తెలంగాణతో సహా 14 జిల్లాల్లోను, సోమవారం దక్షిణ తెలంగాణలోని 8 జిల్లాల్లో వర్షం కురిసే వీలుందని వెల్లడించింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని ప్రకటించింది. హైదరాబాద్‌లో రాత్రి సమయాల్లో తేలకపాటి వర్షం పడుతుందని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ అండ్ ప్లానింగ్ సొసైటీ వెల్లడించింది. అదే సమయంలో రాత్రి పూట ఉష్ణోగ్రతలు పెరిగే వీలుందని తెలిపింది. కాగా ఈ నెల 27వ తేదీ నుండి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని పేర్కొంది.

# రాష్ట్రంలో 12.31 లక్షల టన్నుల పత్తి కొనుగోళ్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి పండించే దాదాపు అన్ని జిల్లాల్లోనూ మూడవ విడత పత్తి తీయడంలో రైతులు నిమగ్నమయ్యారు. ఈ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 7 లక్షల టన్నులకు పైగా పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా. మొదటి, రెండవ విడత తీసిన పత్తి నిల్వలు ఇప్పటికే రైతుల వద్ద ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇప్పటి వరకూ 12.13 లక్షల టన్నుల మేర పత్తిని కొనుగోలు చేసింది. వీటిని 5.36 లక్షల మంది రైతుల నుండి 8,569 కోట్ల రూపాయల విలువైన పత్తిని కొనుగోలు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

ఇదే సమయంలో ప్రైవేటు వ్యాపారులు మరో 5 లక్షల టన్నులకు పైగా పత్తిని కొనుగోలు చేశారు. కాగా గత వారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా సదాశివపేట్‌లో పత్తి కొనుగోళ్ల కార్యకలాపాలను నిలిపివేయాలని అకస్మిక నిర్ణయం తీసుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సీజన్ ముగిసేంత వరకూ అన్ని కొనుగోలు కేంద్రాలల్లో పత్తి విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్రంలోని అన్ని కొనుగోలు కేంద్రాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. కాగా ప్రస్తుత 2023-24 సీజన్‌కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 48 లక్షల బేళ్లకు పైగా పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.

# రైల్వేస్టేషన్ల అభివృద్ధికి ప్రధాని మోడీ శంకుస్థాపనలు

## రాష్ట్రంలో 15 రైల్వేస్టేషన్లు, ఎపిలో 43 స్టేషన్లు, మహారాష్ట్రలో 6, కర్ణాటకలో 2 స్టేషన్ల అభివృద్ధి




శనివారం రైల్ నిలయంలో వివరాలను వెల్లడిస్తున్న దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలో పరివర్తనాత్మకవృద్ధిలో మరొక ప్రధానమైలురాయి అధిగమిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 554 అమృత్ స్టేషన్లను, 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్‌బ్రిడ్జిలను ప్రారంభించనున్నట్లు దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్ కుమార్‌జైన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన సికింద్రాబాద్ రైల్ నిలయంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో సోమవారం రూ. 621 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పునరా భివృద్ధికి పిఎం నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అందులో భాగంగా మరో 550 స్టేషన్లకు శంకుస్థాపనలు చేయనున్నారు.

దక్షిణ మధ్యరైల్వే పరిధిలోని తెలంగాణలో 15, ఏపీలో 34, మహారాష్ట్రలో 6, కర్ణాటకలో 2 స్టేషన్లను 925 కోట్ల నిధులతో పనులను చేయబోతున్నట్లు చెప్పారు. జోన్‌లోని రైలు మౌళిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రైలు నెట్‌వర్క్‌లలో భద్రతా ప్రమాణాలను కూడ పెంచాలన్నారు. రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులకు అత్యంత ప్రధాన్యత ఇస్తున్నామని, అభివృద్ధి పనులను గడువులోపు పూర్తి చేస్తామని చెప్పారు. స్టేషన్ల అభివృద్ధితో రైలు ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలతో అద్భుతమైన ప్రయాణ అనుభుతిని అందిస్తుందని చెప్పారు.

**హైదరాబాద్‌లో అభివృద్ధి చేయనున్న స్టేషన్లు**

అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా హైదరాబాద్ నగరంలోని పలు రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారనున్నాయి. మల్కాజిగిరి, హైటెక్‌సిటీ, హఫీజ్‌పేట్, మలక్‌పేట్, ఉప్పుగూడ, నాంపల్లి రైల్వేస్టేషన్లలో పనులను ప్రారంభించినట్లు అధికారాలు వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ
(తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ)
TSIIC
ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారి సమక్షంలో బెంచ్, హైదరాబాద్
ది కంపెనీస్ చట్టం, 2013 యొక్క విషయంలో మరియు
2016, NCLT నిబంధనలు యొక్క 81 మరియు నిబంధన 11, 32, 34, 52తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క మరియు సెక్షన్ 213, 241కు 244 యొక్క విషయంలో మరియు దాని క్రింద చేయబడిన నిబంధనలు మరియు ఆ చట్టం యొక్క ఇతరత్రా వర్తించే ఏర్పాట్లు
మరియు ఎమార్ హిల్స్ టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క విషయంలో
C.P. No.36/241/242/HDB/2021
తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ....పిటీషనర్
V/s
M/s ఎమార్ హిల్స్ టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు 13 ఇతరులు ....ప్రతివాది(లు)
వీరికి
శ్రీ విజయ్‌మీనన్ (ప్రతివాది నం.6), S/o K.R. మీనన్, వృత్తి: వ్యాపారం, M/s EHTPL యొక్క పూర్వపు డైరెక్టర్, ప్రతివాది నం.1 బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ & కంట్రీక్లబ్, ISB ఎదుట, మణికొండ గ్రామం, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ వద్ద నమోదిత కార్యాలయం: 8-2-674/2/8/1/ రోడ్ నం.13, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034, తెలంగాణ యొక్క నివాసం.
A.J.జగన్నాథన్ (ప్రతివాది నం.7) S/o ఆరోగ్యస్వామి, వయస్సు 61 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం. M/s EHTPL యొక్క పూర్వపు డైరెక్టర్, ప్రతివాది నం.1. బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ మరియు కంట్రీక్లబ్, ISB ఎదుట, మణికొండ గ్రామం, గచ్చిబౌలి, తెలంగాణ వద్ద నమోదిత కార్యాలయం.
పిటీషన్ యొక్క నోటీస్
2016, NCLT నిబంధనలు యొక్క 81 మరియు నిబంధన 11, 32, 34, 52 మరియు 81తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క మరియు సెక్షన్ 213, 241కు 244 క్రింద ఫైల్ అయిన ఒక కంపెనీ పిటీషన్ మరియు దాని క్రింద చేయబడిన నిబంధనలు మరియు ఆ చట్టం యొక్క ఇతరత్రా వర్తించే ఏర్పాట్లు మరియు M/s తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌చే మీకు ఇతరులతో సహా వ్యతిరేకంగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్, బెంచ్-II వారి ఎదుట నిర్దేశిత రిలీఫ్‌లు కోరుతూ 11.12.2023 మరియు 02.202.2024న పిటిషన్. గౌరవనీయ ట్రిబ్యునల్ నం.6 మరియు 7 ప్రతివాదికి నోటీస్‌ను పత్రికా ప్రచురణ ద్వారా జారీ చేయవలసినదిగా, గౌరవనీయ ట్రిబ్యునల్ ఎదుట 15.03.2024 ఉ.10.30గం. వద్ద స్వయంగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కావలసినదిగా నోటీస్ జారీ చేయవలసినదిగా ఆదేశించింది. మీరు విఫలమైతే మీ గైర్హాజరులోనే చట్ట ప్రకారం విషయం నిర్ణయించబడుతుంది.
(గౌరవనీయ ట్రిబ్యునల్ యొక్క ఉత్తర్వుచే)
సం/- టి.రజనీ కాంత్‌రెడ్డి
అడిషనల్ అడ్వకేట్ జనరల్
D.V. A.S. రవి ప్రసాద్
ఎస్.రాహుల్ రెడ్డి
న్యాయవాదులు, కౌన్సిల్ ఫర్ పిటీషనర్.
DIPR.No.10863-PP/CL/Advt/1/2023-24 తేదీ: 24.02.2024

CSB Bank
Trusted Heritage Smart Future
PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS
The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 4th March 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 22-02-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | SR NAGAR | MUTCHERLA MANIKANTA | 7498360 | 2 | 110784.05 | 29 |
| 2 | SR NAGAR | RAJA MALLAREDDY THOTA | 7588269 | 2 | 1331796 | 277 |
| 3 | PRAGATHI NAGAR - HYDERABAD | CH MOHAN LAL | 4416700 | 8 | 295921.29 | 65.5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in
Authorised Officer
CSB Bank
HYDERABAD | 25 February 2024

# సంక్షేమంలో స్వాహాకారులు!

అవినీతి భరతం పడతామని, ఉక్కు పాదాలతో అణిచి వేస్తామని పాలకులు చెబుతున్నా మాటలు తప్ప చేతల్లో కనిపించడం లేదు. లక్ష్యాలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టిసారించి పాలకులు పథకాలను తీసుకొస్తున్నా కొందరు రాజకీయనేతలు, అధికారులు,దళారుల అక్రమాలు వారికి చెడ్డపేరు తెస్తున్నాయి. రాష్ట్రపురోగతి, పేదల అభ్యున్నతికి లక్షలకోట్ల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అవినీతి కారణంగా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోగా అక్రమార్కుల జేబులను నింపుతున్నాయి. కిందిస్థాయి ఉద్యోగి నుండి ఉన్నతాధికారులవరకూ కొంతమంది స్వార్థపరుల అవినీతి వేళ్లూనుకుపోవడం ఒక కారణమైతే,ప్రభుత్వాలను నడిపించే రాజకీయపార్టీలకు గట్టి సంకల్పం,నైతిక విలువలులేకపోవడం మరో కారణం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల నిధుల్లోనూ వేలకోట్ల రూపాయల మేర పక్కదారి పట్టించి,ప్రజాధనాన్ని కొందరురాజకీయ నేతలూ మింగేస్తున్నారు. ఈ విధంగానే తెలంగాణలో గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా, దేశంలో ఎక్కడాలేని విధంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టినా కొందరు నేతలు,అధికారుల స్వార్థం, అక్రమార్జన,అవినీతి వాటిని బడుగు, బలహీనవర్గాల దరికి చేరకుండా పోయాయి. ప్రధానంగా పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, దళితబంధు, గొల్లకురుమలను సామాజికంగా అభివృద్ధిచేసేందుకు సబ్సిడీపై అందించేలా తీసుకొచ్చిన గొర్రెలపథకం. రాజకీయపార్టీలనాయకులు,అధికారులు ఇలా ఎవరికి ఇష్టంవచ్చినట్లు అవకాశంఉన్నంతమేరకూ దండుకుంటున్నారు.ఇక కొత్తగా వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వివిధ పథకాలను ప్రవేశపెడుతుండగా, అవినీతి, అక్రమాలు జరగకుండా ఇవి ప్రజల వద్దకు సక్రమంగా చేరతాయనేది వేచి చూడాల్సిందే.

**సిహెచ్ వి వి రఘుబాబు**

రాష్ట్రంలో పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఒకటైన కళ్యాణలక్ష్మి పథకం ఎలా దుర్వినియోగం అవుతుందో కళ్లకు కట్టే సాక్ష్యం ఇది. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో కొందరు రాజకీయ నేతలు తమ చేతి వాటం చూపించారు. కూసుమంచి మండలానికి చెందిన ఒక మహిళకు 2017లో వివాహం జరిగింది. కిష్టాపురం అంగ్వాడీ కేంద్రంలో 2019 జనవరి 2న గర్భిణీగా నమోదు చేయించుకుని ప్రభుత్వం నుండి అందించే పౌష్టికాహారం కూడా నెలల తీసుకున్నట్లు రికార్డుల్లో నమోదైంది. ఆ తర్వాత ఆ మహిళ ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం రెండో కాన్పులో మరో బిడ్డకు కూడా జన్మనిచ్చింది. అయితే కొందరు నేతల వక్రబుద్ధి, అవినీతికి పాల్పడి ప్రభుత్వ సొమ్మును కాజేయాలనే దురుద్దేశ్యంతో అప్పటికే పెళ్లి అయి, ఇద్దరు పిల్లలు ఉన్న ఆ మహిళతో ఒప్పందం కుదుర్చుకుని కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2021 ఆగస్టు 16వ తేదీన మరోసారి పెళ్లి అయినట్లు ధృవీకరణ పత్రం కూడా తీసుకున్నారు. వాటితో పాటు పెళ్లికార్డులు, ఫొటోలు అన్నీ తయారు చేయించి కల్యాణ లక్ష్మిపథకం కోసం మీ సేవాలో దరఖాస్తు చేశారు. అనంతరం రూ.1,00,116 చెక్కుని అందుకుని ఒప్పందం ప్రకారం ఆ మహిళకు ఇవ్వాల్సిన వాటా ఇచ్చేసి మిగతా మొత్తాన్ని నేతలు తమ జేబులో వేసుకున్నారు. నిరుపేద ఆడపిల్లల పెళ్లి కోసం తీసుకొచ్చిన కళ్యాణలక్ష్మిని ఇటువంటి నేతలు, అధికారులు కలిసి పక్కదారి పట్టించడం విశేషం. ఇక దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తెచ్చింది. వాస్తవానికి దళిత బంధు అమలులో అవినీతి జరిగిందని గత సిఎం కేసీఆర్ బహిరంగంగా ఒప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023 ఏప్రిల్‌లో తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతూ దళితబంధు లబ్ధిదారుల నుండి కొందరు ఎమ్మెల్యేలు రూ.3 లక్షల వరకూ తీసుకుంటున్నారని, ఇది సరికాదని మందలించారు. కాగా వివిధ జిల్లాల్లో కొందరు దళారులు, ప్రజాప్రతినిధులు రవాణా, అధిక ధరలు, జిఎస్టీ పేరిట లబ్దిదారుల నుండి లక్షలకొద్దీ సొమ్ము వసూలు చేశారు. ఇంకొన్ని జిల్లాల్లో పార్టీ ఫండ్ పేరిట బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇవన్నీ ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి చేరవేశాయి. మరికొన్ని చోట్ల కొందరైతే నిబంధనలకు విరుద్ధంగా తమ ఖాతాల్లోకి అక్రమార్జన సొమ్మును మళ్లించుకున్నారు. రూ.10 లక్షల




విలువైన యూనిట్లు మంజూరైతే జిఎస్టీ తదితర పేర్లతో రూ. 2 నుండి 3లక్షల వరకూ కొందరు ప్రజాప్రతినిధులు వసూలు చేశారు. కొన్ని చోట్ల యూనిట్లు లేకున్నా, ఉన్నట్లు ఫొటోలు, తప్పుడు పత్రాలు సృష్టించి స్వాహా చేశారు. చారగొండ మండలంలో లబ్దిదారులకు రూ.10 లక్షలకు గాను రూ.7 నుండి 8 లక్షల విలువైన పరికరాలు, వస్తువులు మాత్రమే చేతికి అందాయి. రూ.10 లక్షల యూనిట్లకు రవాణా చార్జీల కింద రూ.20 వేలు, జిఎస్టీ నిమిత్తం 18 శాతంతో పాటు, కమిషన్ కింద మరికొంత మొత్తాన్ని కట్ చేసి మిగిలిన డబ్బుకే యూనిట్లు శాంక్షను చేశారు. మరోపక్క మంజూరైన డబ్బుకు యూనిట్లను ఇవ్వాల్సిన సంస్థలు ఇష్టానుసారం దోపిడీకి పాల్పడ్డాయి. లబ్దిదారుల ఖాతా నుండి యూనిట్ అమ్మిన సంస్థకు కాకుండా, ఇతరుల ఖాతాల్లోకి సొమ్ము మళ్లిపోయాయి. ఈ విధంగా ఒక ప్రజాప్రతినిధి తల్లికి చెందిన బ్యాంకు ఖాతాలోకి 7గురు లబ్దిదారుల నిధులు జమ అయ్యాయి. ఆ ప్రజాప్రతినిధి మేనత్త కుమారుడి ఖాతాలోకి మరో 5గురి సొమ్ము వెళ్లాయి. ములుగు జిల్లాలో పార్టీ డెవలప్‌మెంట్ ఫండ్ పేరుతో లక్షలు వసూలుచేశారు. కొందరి వద్ద రూ.20 నుండి 2లక్షల వరకూ వసూళ్లు చేశారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలంలో జరిగిన అక్రమాలపై కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కలెక్టరుకు వినతి పత్రం కూడా అందచేశారు. ఇక గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవినీతిని చూస్తే సంగారెడ్డి జిల్లాలో ఒక హీరోహోండా స్పెండర్ బండిపై 126 గొర్రెలను తరలించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆ రికార్డును బ్రేక్ చేస్తూ 168 గొర్రెలు టాటా ఇండికా కారులో సరఫరా చేశారు. ఖమ్మంలో 84 గొర్రెలు మారుతీ ఓమ్నీ అది కూడా అంబులెన్సు లో సర్దుకుని వెళ్లాయి. ఇక నల్లగొండ జిల్లాలో 126 గొర్రెలు ఒక ఆటోలో ప్రయాణం చేశాయి. ఇదేం అతిశయోక్తి కాదు. ప్రభుత్వ రికార్డులు ఇవే చెబుతున్నాయి. గొర్రెల పంపిణీలో భాగంగా ఈ గొర్రెలన్నీ అలా ఇరుకుగా సర్దుకుని లబ్దిదారుల ఇళ్లకు వెళ్లినట్లు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లుల్లో ఉన్నాయి. ఈ పథకం అమలుపై 7 జిల్లాల్లో లెక్కలు చేస్తే మొత్తం 336బిల్లుల్లో 53 రెండు చక్రాల బైకులు, 219 ప్యాసింజర్ ఆటోలు, 35కార్లు, 27బస్సుల్లో గొర్రెలను తీసుకెళ్లినట్లు రాశారు. మరో ఇద్దరు రెండు అంబులెన్సుల్లో తీసుకెళ్లినట్లు రికార్డు చేశారు.వీరింతా ఏదో ఒక బండి పేరు బిల్లుల్లో ఇరికించారు. మరో 262 బిల్లుల్లో అయితే వాళ్లు రాసిన నెంబరు పేరుతో అసలు ఏ బండీ లేదు. రవాణా శాఖ దగ్గర లేని రిజిస్ట్రేషన్ నంబర్లను రాసి గొర్రెలు పంపిణీ చేసిన అధికారులు, కాంట్రాక్టర్లునడబ్బు దండుకున్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నల్లగొండ, సంగారెడ్డి, సూర్యాపేట్, వరంగల్ జిల్లాల్లో లెక్కలు తీస్తే ఇవన్నీ బయటపడ్డాయి. ఈ జిల్లాల్లో మొత్తంగా 253.93 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగాయి. మిగిలిన 26 జిల్లాల్లో కూడా రికార్డులు పరిశీలిస్తే గొర్రెల కుంభకోణం ఎంత పెద్దదో అర్థమవుతోంది. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకూ రెండు రోజుల్లో ఇరవై ట్రిప్పులు వేయగలరా ఎవరైనా? కానీ గొర్రెల పంపిణీలో మాత్రం ఒకే బండి రెండు రోజుల్లో 74,364 కిలోమీటర్ల మేర ట్రిప్పు వేసింది. మహబూబ్‌నగర్ కేటాయింపుల్లో బిల్లు నంబరు 1808 కింద 9522 నంబరు కలిగిన బండి 2018 ఫిబ్రవరి 20న మీటర్ రీడింగ్ 2,54,553 కిలోమీటర్లు ఉంది. మళ్లీ ఫిబ్రవరి 22న మీటర్ రీడింగ్ 3,28,917కిలోమీటర్లు దగ్గరమొద లైంది.అంటే కేవలం రెండు రోజుల్లోనే ఇన్ని వేలకిలో మీటర్లు తిరేసిందని మన అధికారులు, కాంట్రాక్టర్ల లెక్క. ఒకే బండి ఒకే రోజు శ్రీకాకుళం నుండి మహబూబ్‌నగర్, కడప నుండి మహబూబ్‌నగర్ తిరిగింది. ఇక 2018 నుండి 2020 మధ్య చనిపో యిన 20 మందికి 2021లో గొర్రెలు ఇచ్చినట్లు రాశారు. వాళ్లు చనిపోయారని ప్రభుత్వమే ఆ కుటుంబాలకు బీమా కూడా ఇచ్చింది. దక్షిణ తెలంగాణలోని ఐదు జిల్లాల్లో 96 వేల యూనిట్ల పంపిణీ అని లెక్కల్లో చూపగా, వాస్తవానికి 29 వేలయూనిట్లే ఇచ్చారు.మరోపక్క గతఏడాది గొర్రెల స్కీం పేరుతో 8కోట్ల రూపాయల మేర అక్రమాలకు పాల్పడ్డారని మల్కాజిగిరి జిల్లా కొర్రెముల పశు వైద్యుని అరెస్ట్‌చేశారు.అంతేకాకుండా ఈ వ్యవహారంలో అతని భార్య, బావలతోపాటు,మరోవ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఇటీవల పశుసంవర్థక,భూగర్భజలాలు, వయోజన విద్య శాఖలకు చెందిన నలుగురు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బినామీ ఖాతాలతో 2.01 కోట్ల రూపాయలను స్వాహా చేయడంతో వారిని ఏసీబీ అరెస్ట్‌చేసింది. కాగా రాజు తలచుకుంటే కొరడా దెబ్బలకు కొదువేముంది అన్నమాటను నేటి పాలకులు గుర్తుంచుకుని వ్యవహరించాల్సి ఉంటుంది.రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ,అభివృద్ధి ఫలాలును సక్రమంగా అందించేందుకు అవినీతి,అక్రమాలకు పాల్పడిన రాజకీయ నేతలనుండి అధికారులు, ఇతరులు ఎవరైనాసరే వారిపై కఠినంగా చర్యలుతీసుకుని శిక్షలు పడేలా చూడాలి.అయితే దీనికి పాలకులు కఠిన నిర్ణయాలు తీసుకుని అమలు చేసే దమ్ము, ధైర్యంఉంటేనే పేదప్రజలకు ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు,పథకాల ఫలితాలందుతాయి. ●

# ఎత్తులు..పొత్తులు

ఉత్తరప్రదేశ్

ఇక కొద్ది రోజులలోనే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో అన్ని పార్టీలలోను వేడి పెరుగుతోంది.పార్టీల మధ్య పొత్తుల కోసం, సీట్ల సర్దుబాట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. శత్రువులు మిత్రులుగాను, మిత్రులు శత్రువులుగాను మారిపోతున్నారు. ఎవరు ఎవరితో ఎటువంటి పొత్తు కుదుర్చుకోవాలో, అందుకు ఎటువంటి ఎత్తులు వేయాలో, 'ఇదే ఆలోచన,' సమయం లేదు మిత్రమా'సర్దుకుపోదాం' అంటూ ఏదోఒక అంకెవద్ద రాజీపడుతున్నారు. ముఖ్యంగా 'ఇండియా' కూటమిలో ఈపాట్లు ఎక్కువగా కనిపిస్తున్నాయనిపిస్తుంది. మూడోసారి అధికారంలోకి రావాలనుకొంటున్న ఎన్డీయె ఈసారి 400 సీట్లు తమ టార్గెట్ అని ఘంటాపథంగా చెబుతుంటే, తమకు ఎన్ని సీట్లు రాగలవో, ఎన్ని వస్తాయో 'ఇండియా' కూటమి ఇంకా లెక్కలు వేసుకోలేకపోతోంది. 'మీకు 400 సీట్లురావు' అని ఖర్గే బిజెపిని ఎత్తి పొడుస్తున్నారుగానీ, తమ కెన్ని వస్తాయో చెప్పలేకపోతున్నారు. దానికి ప్రధాన కారణం 'ఇండియా' కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కప్పల తక్కెడలా మారడమే. ఆ కూటమిలో నిజంగా ఎన్ని పార్టీలున్నాయో ఇంకా అయోమయమే. తాము ఒంటరిగా పోటీ చేస్తామంటూ ప్రకటనలు చేసిన పార్టీలు మళ్లీ సీట్ల సర్దుబాటుకు ముందుకు రావడం, తాము సీట్ల సర్దుబాటు చేసుకొంటామని చెప్పిన పార్టీలు ఒంటరిగా రంగంలోకి దిగుతామనడం ప్రతిపక్ష శిబిరంలోకనిపిస్తున్న అస్పష్ట దృశ్యాలు.నితీశ్‌కుమార్ తన జెడి(యు)ను 'ఇండియా' కూటమి నుండి విడదీసి ఎన్డీయే కూటమిలోకి చేర్చిన తర్వాత ఆ బాటలో మరికొందరు కూడా నడవడం మొదలు పెట్టారు.బీహార్‌లో కూటమికి అనుకూల వాతావరణం బెడిసి కొట్టినా,ఉత్తరప్రదేశ్‌లో సామరస్యంగా సాగుతుందను కొన్న కాంగ్రెస్‌కు తొలుత అక్కడకూడా బెడిసికొట్టినా, తర్వాతమార్గం సుగమం కావడం కొంతలో కొంతఆశాజనకం. యుపిలో ప్రస్తుతం బిజెపి బలంగానేఉంది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న రాష్ట్రం తర్వాత కొంతకాలం ఎస్పీకి, కొంతకాలం బిఎస్పీకి కూడా రాచబాట వేసింది.ఆ రెండు పార్టీలు సమర్థపాలన ఇవ్వలేక అధికారాన్ని బిజెపికి అప్పగించాయి. అయితే గత వైభవాన్ని మాత్రం కాంగ్రెస్

**ఎ.వి.వి ప్రసాద్**

తిరిగి పొందలేకపోయింది. రెండు దశాబ్దాల తర్వాత కూడా తిరిగి తలెత్తుకోలేని స్థితిలోనే ఉండి పోయింది.ఈ దశలో ఏర్పడిన 'ఇండియా' కూటమిలో యుపికి సంబంధించి కాంగ్రెస్‌తో పాటు సమాజ్ వాది పార్టీ కూడా ఉంది. ఈ రెండుపార్టీలు గట్టిగా ప్రయత్నిస్తే బిజెపిని తెర వెనుకకు పంప గలవు. కానీ సీట్ల సర్దుబాటు దగ్గర తేడాలు రావడంతో వాటి భవిష్యత్తుపట్ల అందరు పెదవి విరిచారు.అయితే గత మంగళవారం (20, ఫిబ్రవరి) కాంగ్రెస్,ఎస్పీల అధినేతలు మరో దఫా జరిపిన కీలకచర్చలు చాలా వరకు అనుకూల ఫలితాలవివ్వడంతో ఈ రెండుపార్టీలు బిజెపికి గట్టిపోటీ నివ్వగలవనే అభిప్రాయం వినిపిస్తోంది. యుపితోపాటు మధ్యప్రదేశ్‌లో కూడా ఇరు పక్షాలమధ్యసీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చింది.యుపిలో మొత్తం 80 లోక్‌సభసీట్లు ఉండగా 62చోట్లఎస్పీ,17చోట్లకాంగ్రెస్, ఒక్క సీటులో ఆజాద్‌సమాజ్ పార్టీ పోటీ చేయడానికి అవగాహన కుదిరినట్లు ఉభయపార్టీల అధినేతలు ప్రకటించారు.ఇక పొత్తుపొసగదనుకొంటున్న సమయంలో సీట్ల సర్దుబాటు కూడా జరగడం వెనుక ఎఐసిసి ప్రధాన కార్యదర్శి అయిన ప్రియాంకగాంధీ కీలకప్రాత పోషించినట్లు చెబుతున్నారు. అయోధ్యలో రామాలయం పునఃప్రతిష్టతో బిజెపి 'ఇమేజ్' అనేక రెట్లు పెరిగిందని అందరు భావిస్తుండడంతో,యుపిలో ఇక తాము ఆశలు వదులుకోవలసిందేనని ఎస్పీ, కాంగ్రెస్ నేతలు భావించారు. దానికితోడు ఉభయ పార్టీలకు చెందిన రాష్ట్ర స్థాయినేతల మధ్య వైషమ్యాలు పెరగడంతో సీట్ల సర్దుబాటు సాధ్యం కాదనే అంతా భావించారు. ఎస్పీ అధినేత అయిన అఖిలేష్ యాదవ్‌కూడా కాంగ్రెస్ ఎస్పీ పొత్తుపై అనుకూల వ్యాఖ్యలు చేయకపోవడంతో ఇక ఈ రాష్ట్రంనుంచి నిష్క్రమించడమే మార్గమనికాంగ్రెస్ నేతలు భావించారు.కానీ అమేధి వంటి కంచు కోటలను వదిలివెళ్లడం ఇష్టంలేక పొత్తుయత్నాలు మళ్లీ చేశారు.అటు ఎస్పీకి కూడా కాంగ్రెస్ అవసరం చాలాఉంది.ఒంటరిగా బిజెపిని ఎదుర్కొనడం కష్టం గనుకచివరికి పొత్తుకు సమ్మతించింది. ఇప్పుడు సీట్ల సర్దుబాటు జరిగిన తర్వాత కూడా కాంగ్రెస్ అసంతృప్తిని వ్యక్తంచేస్తూ తాముకనీసం 25 సీట్లు ఆశించామనీ, కానీ17సీట్ల కంటె ఇవ్వబోమని ఎస్పీ చెప్పిందనీ అంటోంది. తొలుత 11 సీట్లు మాత్రమే ఇస్తామని చెప్పిన ఎస్పీ చివరికి 17 సీట్లు కొంత ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించాయి. ఎట్టకేలకు వారణాసిలో పోటీ చేయ బోమనీ కాంగ్రెస్‌కు పూర్తిగా సహకరిస్తామనీ ఎస్పీ తెలిపింది. అదే సమయంలో మొరాదాబాద్ సీటును వదులుకొనేందుకు ఎస్పీ అంగీకరించింది. 29 లోక్‌సభస్థానాలున్న మధ్యప్రదేశ్‌లో సమాజ్‌వాదీ ఒక్క ఖజురహో స్థానంలో మాత్రమే పోటీ చేసి, మిగిలిన సీట్లలో కాంగ్రెస్‌కు మద్దతు పలుకనుంది. మధ్యప్రదేశ్‌లో ఎస్పీకి తగినంత బలం లేకపోయినా, కాంగ్రెస్‌కు కూడా గణనీయంగా తగ్గడంతో 28 సీట్లలో పోటీ చేసే కాంగ్రెస్ ఎన్ని స్థానాలను గెలుచుకొంటుందనే విషయంలో మాత్రం కచ్చితమైన అంకెలు చెప్పలేకపోతోంది. మరోపక్క ఆప్‌తో కూడా కాంగ్రెస్ చర్చలు జరుపుతోంది.హర్యానా, గోవా, అసోం, గుజరాత్‌లలో ఆప్‌కు ఒక్కో సీటు ఇచ్చి మిగిలిన అన్ని సీట్లలో కాంగ్రెస్ పోటీ చేయాలనుకొంటోంది.దక్షిణాదిలో కూడా పొత్తుల కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదిగాని, అవి అనుకూల ఫలితాలు ఇచ్చేలా కనిపించడం లేదు. అధికారంలో ఉన్న తెలంగాణ మినహా మిగిలినచోట్ల చాలా బలహీనంగా ఉంది. ఏం చేసినా మరో 100 రోజులే. ఏ పార్టీతో ఎలాంటి పొత్తుకుదుర్చుకోవాలనే విషయంపైనే కాంగ్రెస్ భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పకతప్పదు. బిజెపికి అయోధ్య కొన్ని సీట్లు అదనంగా ఇవ్వనున్నట్లు, రాహుల్ జోడో యాత్ర కాంగ్రెస్‌కు ఎన్ని ఇవ్వగలదో చూడాలి. ●


అఖిలేష్ యాదవ్

# జైల్లో ఉన్నా ఇమ్రాన్ రారాజే!

పాకిస్థాన్

ప్రజా జీవితంలో ప్రవేశించిన నాయకులకు జైళ్లు, అత్యవసర పరిస్థితి లాంటి చీకటి రోజులు కొత్తేమీ కాదు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిలదొక్కుకుని మళ్లీ ప్రజల్లోకి వచ్చిన నేతలు అనేకమంది ఉన్నారు. అందుకు అమెరికా, చైనా వంటి అగ్రరాజ్యాలు కూడా మినహాయింపేమీ కాదు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో ఇప్పుడు అదే జరుగుతోంది. సుమారు 171కిపైగా కేసులు ఎదుర్కొంటూ నాలుగు కేసుల్లో జైలుశిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ తాను జైలులో ఉన్నా రారాజునేనని నిరూపించుకుంటున్నారు. వాస్తవానికి పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ ఎన్నికల్లో పోటీచేసే అర్హత కోల్పోయింది. ఆయన పార్టీకి ఉన్న క్రికెట్ బ్యాట్ గుర్తును కూడా పాక్ ఎన్నికల సంఘం రద్దుచేసింది. అసలు ప్రతిపక్షమే లేకుండా చేసి ఎన్నికల్లో గెలవాలని సంకీర్ణ కూటమి తలపోసినా పప్పులేమి ఉడకలేదు. మాజీ ప్రధానిపై నమోదయిన కేసుల్లో సైబర్ క్రైమ్, అధికార రహస్యాల లీకేజి, తోషా ఖానా కేసు ఇలా ఒకటేమిటి ఒక్కొక్కటిగా తీర్పులు వెలువడుతూ వస్తున్నాయి. అయినప్పటికీ ఈనెలలో జరిగిన ఎన్నికల్లో పిటిఐ మద్దతుదారులు, పార్టీ నాయకులు అందరూ కూడా స్వతంత్రులుగా గెలిచి సంకీర్ణానికి సవాల్ విసిరారు. జాతీయ అసెంబ్లీలో ఉన్నమొత్తం 336 స్థానాల్లో 266మంది సభ్యులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70స్థానాల్లో పది మంది మైనార్టీలు, 60 సీట్లు మహిళలకు రిజర్వు అయ్యాయి. ఎన్నికల్లో పార్టీలు గెలిచిన స్థానాల సంఖ్య ఆధారంగా ఈ నామినేటెడ్ స్థానాలు దక్కుతాయి. ప్రభుత్వం ఏర్పాటుకు కనీసం 135స్థానాలు కావాలి. ఇమ్రాన్‌పార్టీపై బ్యాన్ ఉంది. కానీ ఏపార్టీకి చెందని అభ్యర్థులుగా స్వతంత్రులుగా ఎన్నికయి ఇప్పుడు నవాజ్‌షరీఫ్ సంకీర్ణ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం ఏదో ఒక పార్టీతర పున గెలిచినవారై ఉండాలి. అందుకోసం ఖాన్ మద్దతుదారులు వేసిన వ్యూహానికి ఇప్పుడు నవాజ్ కూటమికి కళ్లు బైర్లు కమ్మాయి. దాయాది దేశంలో ఇస్లామిక్ రాజకీయ పార్టీల గ్రూప్‌గా పేరున్న ఇస్లామిక్

**గన్ని మోహన్**


రాజకీయ, మతపరమైన పార్టీల గ్రూప్‌లో ఒక చిన్న పార్టీగా ఉన్న సున్నీ ఇత్తేహాద్ మండలిలో చేరేందుకు నిర్ణయించారు. ఎస్ఐసిగా పిలుస్తున్న ఈపార్టీ ఛైర్మన్ సయ్యద్ మహఫూజ్ ఒక్కరే ఈ ఎన్నికల్లో గెలిచారు. ఈ కూటమి పార్టీలో చేరడం వల్ల ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటుకు వాతావరణం సానుకూలం అవుతోంది. ఇప్పటికే తమ పార్టీ ప్రధాని అభ్యర్థిని ఒమర్ ఆయూబ్‌ఖాన్‌ను రంగంలోకి దించింది. పిటిఐ ఛైర్మన్‌గా ఉన్న గోహర్ ఆలీఖాన్ అయితే కూటమి మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అన్న ధీమాతో ఉన్నారు. ఎస్ ఐసిలో చేరేందుకు ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేస్తుంది. దేశ ఎన్నికల సంఘం అంగీకరిస్తే రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతాయి. సుమారు 100కిపైగా సీట్లు గెలిచిన ఇమ్రాన్ మద్దతుదారులు మైనార్టీ, మహిళలకు కేటాయించిన రిజర్వుడు స్థానాలు కూడా మరికొన్ని కలుస్తాయి. ఒకటో రెండో తక్కువయితే మరికొన్ని చిన్నపార్టీలను తెరపైకి తెచ్చి వారికి మంత్రిపదవుల తాయిలాలు పంపిణీతో తామే ప్రభుత్వం ఏర్పాటు చేసే ఏకైక లక్ష్యంతో పిటిఐ మద్దతుదారులున్నారు. దీనికితోడు ఎన్నికల్లో రిగ్గింగ్‌కు తాను తలొగ్గానని సీనియర్ అధికారి ప్రకటించడం, ఎన్నికల ఫలితాలను వెనువెంటనే ప్రకటించకపోవడం వంటి విమర్శలపాలవుతున్న నవాజ్‌షరీఫ్ సంకీర్ణ కూటమి మాత్రం మరోసారి షెహబాజ్ షరీఫ్‌నే ప్రధానిని చేసే దృఢనిర్ణయంతో ఉంది. అవిశ్వాసంతో గద్దె నుంచి దిగిపోయిన ఇమ్రాన్‌ను కేసులు వెంటాడుతున్న సంగతి తెలిసిందే. ప్రజల మధ్య ఉన్నా, జైలులో ఉన్న తన పలుకుబడి, పరపతి, జనాదరణ తగ్గలేదని ఇమ్రాన్ మరోసారి నిరూపించు కుంటున్నారు. ఎన్నికల్లో నవాజ్ పార్టీకి 75 స్థానాలు, భుట్టో స్థాపించిన పిపిపికి 54స్థానాలు రావడంతో మళ్లీ సంకీర్ణ కూటమికి బీజం పడింది. జాతీయ అసెంబ్లీలో 93 స్థానాలు గెలిచి ఇమ్రాన్ మద్దతుదారులు మళ్లీ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇప్పుడు ఈ సంఖ్యాబలంతోనే రిజర్వుడు స్థానాలు దక్కించుకున్న తర్వాత చిన్న పార్టీలతో కలిసి పనిచేస్తే మళ్లీ ప్రభుత్వం మాదేనన్న ధీమాతో ఇమ్రాన్‌తో పాటు ఆయన మద్దతుదారులు ఉన్నారు. 266 స్థానాల్లో 134 స్థానాలు మెజార్టీ మార్కుతో ఉంటాయి. ఇవికాక 70 సీట్లు మహిళలు, మైనార్టీలకు కేటాయించేవి కూడా ఇమ్రాన్ మద్దతుదారులను ఊరిస్తున్నాయి. ఇప్పటికీ పిటిఐ మద్దతుదారులు 93స్థానాల్లో కాదని మేం 180 స్థానాల్లో గెలిచా మని, ఎన్నికల్లో అక్రమాలు వల్లనే 93గా ప్రక టించారని ఆరోపించారు. సంకీర్ణంలో నవాజ్ షరీఫ్‌తోపాటు పిపిపి బిలావల్ జర్దారీ భుట్టోపార్టీ, ఎంక్యూఎం పార్టీలు కలిసిప్రభుత్వం ఏర్పాటుకు స్పష్టమైన మెజార్టీతో ఉన్నాయి. అయినా కూడా ఎక్కడ తమ అభ్యర్థులను ఇప్పుడు సున్నీ ఇస్లామిక్ కౌన్సిల్ లాగేసుకుంటుందోనన్న భయం ఈ పార్టీల నేతలకు పట్టుకుంది.అదే జరిగితే ఇమ్రాన్ మళ్లీ పాకిస్థాన్ గద్దెపై చక్రం తిప్పుతాడని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ఇప్పుడు ఇమ్రాన్ మద్దతుదారుల వ్యూహాలు ఇలా ఉంటే ఇక అధికార కూటమి నుంచి మాత్రం ఇమ్రాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోను జైలునుంచి రానీయకుండా చేసే లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మరో 25ఏళ్లపాటు పాక్ రాజకీయాల్లోకి ఇమ్రాన్ రాకుండా ఉంటే ఇక భవిష్యత్తు తమదేనని చెపుతున్నాయి. అందుకోసమే అన్నట్లుగా పాక్ కోర్టులు ఒక్కొక్కటిగా ఇమ్రాన్‌పై నమోదయిన కేసుల్లో తీర్పులు వెలువరిస్తున్నాయి. అయినా కూడా ఇమ్రాన్ జైలునుంచే చక్రం తిప్పుతున్నాడంటే మా నాయకుడు జైల్లో ఉన్నా మారాజే అని ఆపార్టీ నేతలు చెపుతున్న వివరాల్లో వాస్తవాలను కొట్టిపారేయలేం. ●


ఇమ్రాన్‌ఖాన్

# పాఠశాల విద్యపై సిసిఇ విఫల ప్రయోగం!

**డాక్టర్ ఏరుకొండ నరసింహుడు**

నిరంతరం సమగ్ర మూల్యంకనం(సిసిఇ) వల్ల విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగం లేదని దేశంలోని 27 రాష్ట్రాలతో పాటు దీనిని 2009లో ప్రారంభించిన సెంట్రల్ బోర్డ్ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సిబిఎస్ఇ) సిసిఇ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దీనిని రద్దు చేసినా, ఇది విఫలవుతున్నదని రిపోర్టులు వచ్చే సందర్భంలో పూర్వపద్ధతులను పునఃరుద్ధరించుకుంటున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు దానిపై ఎటువంటి సమీక్షలు నిర్వహించకుండా, ఆయా రాష్ట్రాలు రద్దు చేయడానికి పేర్కొన్న ఏకారణాన్ని కూడా అధ్యయనం చేయకుండా పాఠశాల విద్యలో దీనిని కొనసాగిస్తుండటం వల్ల రోజు రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్యతోపాటు విద్యాప్రమాణాలు పడిపోయి పతనం అంచుకు చేరుకున్నాయి. ఒక విధానాన్ని ప్రవేశపెట్టేటప్పుడు అది ఎక్కడైనా విజయం సాధించిందా అని పరిశీలించిన అనంతరం, మన రాష్ట్రంలో కూడా ప్రయోగాత్మకంగా కొన్ని పాఠశాలల్లో ప్రారంభించి దానిని విస్తరించాలి. ఇదేది లేకుండానే సిసిఇలో భాగంగా ఒకసారి పరీక్షలలో, మరోసారి పాఠ్యపుస్తకాలలో, చివరకు ఉపాధ్యాయుల బోధనలో సంస్కరణలని ఎవరికి అంతుబట్టని, అర్థం కాని గందరగోళ విధానాలతో పాటు ఇటు ఉపాధ్యాయులను, అటు విద్యార్థులను గజిబిజికి దీనిని ప్రవేశపెట్టిన ఎస్‌సిఇఆర్‌టి గురిచేస్తున్నది. గతంలో యూనివర్సిటీ, ఆర్.ఐ.ఇ,సీఫెల్ లాంటి ఉన్నత విద్యా సంస్థలలో పనిచేసే సుదీర్ఘ బోధానానుభవం కలిగిన ఉన్నత విద్యావంతులతో విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా వారి పరిణతి పెంచే విధంగా పుస్తకాలు, పాఠ్యాంశాలు ప్రామాణికత కలిగి ఉండేవి. సిసిఇలో అర్హత, అనుభవం లేని కాపీ,పేస్ట్ మేధావులను రచయితలుగా మార్చడంతో, తమ పెత్తాన్నంత పాఠ్యాంశాలుగా రాయడంతో బోధించాల్సిన సిలబస్ విపరీతంగా పెరిగిపోయి పాఠ్యాంశాల తయారీలో పూర్తిగా శాస్త్రీయత లోపించి విద్యార్థులకు అటు అర్థం కాక, ఇటు చదువు రాక విద్యావ్యవస్థ సర్వనాశనమైంది. అక్షరాల నుండి, పదాలు, వ్యాక్యాలు నేర్చుకొనే విధానానికి స్వస్తి చెప్పి, వ్యాక్యాల నుండి పదాలు, అక్షరాలు నేర్చుకోవాలని కొత్తగా సూత్రీకరించడంతో మొత్తం బెడిసికొట్టి పేద విద్యార్థులకు చదువు రాకుండా పోయింది. మీరు చదువు గిట్లనే నేర్చుకున్నారాఅయ్యా అంటే ఏ సమాధానం రాదు! బ్యాగ్ బరువు తగ్గించాలని కమిషన్ చెబుతూ, నో బ్యాగ్ డేలు జరుపుతుంటే విపరీతమైన సిలబస్‌పెంచి బ్యాగు బరువు పెంచారు. ఇంటర్, డిగ్రీ,పి.జి పాఠ్యపుస్తకాలతో లింక్ తెగిపోయింది.ఇవిచదివితే మెడికల్, ఐఐటి సీట్లు అటుంచి ఐటిఐ సీటు కూడా రాదు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సాంఘిక సబ్జెక్టులతో పాటు 1.కళలు, సాంస్కృతిక విద్య,2.ఆరోగ్య,వ్యాయామ విద్యా, 3.పని, కంప్యూటర్ విద్యా, 4. విలువ విద్య, జీవన నైపుణ్యాలు లాంటి సహ పాఠ్యాంశాలను ప్రారంభించి విద్యార్థిపై భారం పెంచి, బోధకులను నియమించకపోవడంతో, ఈ 11 సంవత్సరాల కాలంలో ఏ పాఠాశాలలో వీటిని బోధించకుండానే మార్క్స్ వేస్తున్నారు. జాయ్‌ఫుల్ లర్నింగ్ పేరుతో ప్రారంభించబడిన ఈ ప్రోగ్రాం విద్యార్థికి ఏంజాయ్ లేకుండా చేయడమే కాక యాంత్రికంగా మార్చింది. ఉపాధ్యాయుడు, ఒక గైడ్‌గా, ఏమి బోధించకుండా ఉండాలట! విద్యార్థే అంతా అర్థం చేసుకోవడం, నేర్చుకోవడం ఎలా సాధ్యం? ఈ విధంగా భారం పెంచి అద్భుతమైన విద్యార్థిని సృష్టించబోతున్నామని అందమైన అబద్దంతో సమాజాన్ని నమ్మించి సిసిఇని ప్రవేశపెట్టినవారు మోసం చేస్తున్నారు. పరీక్షల్లో సంస్కరణల పేరిట వాటి సంఖ్యను తగ్గించలేదు సరికదా, ఎప్పుడంటే అప్పుడు విద్యార్థికి చెప్పకుండా పరీక్ష పెట్టవచ్చు అనడం ఉపాధ్యాయుడిని, విద్యార్థిని గందరగోళానికి గురిచేయడమే కాకుండా సమయం వృథా అవుతున్నది!



ప్రశ్నపత్రం మొత్తం మార్చి పాఠ్యాంశం బయటి నుండి ప్రశ్నలు ఇచ్చి చిన్నపిల్లలను రాయమంటే ఎలా రాస్తారు? పాఠశాలల్లో నిరంతం ఇచ్చి అన్ని సబ్జెక్ట్‌ల ప్రాజెక్ట్ పనులతో విద్యార్థి కంప్యూటర్ సెంటర్స్ చుట్టే తిరుగుతూ వేల రూపాయలను దోచిపెడుతున్నామని తల్లిదండ్రులు అభిప్రాయపడటం ఒక యూనియన్ అధ్యయనంలో తేలింది. ఈ విధానంలో ప్రవేశపెట్టిన పనుల వలన విద్యార్థిపై మానసిక ఒత్తిడి బాగా పెరిగి చదవడం, రాయడంలో వెనుకబడుతున్నాడు. పాఠశాలల్లో, ఇంటి దగ్గర కూడా విద్యార్థికి ప్రైవేట్ జీవితాన్ని ఈ విధానం దోచేసింది. దిన, వార,మాస పత్రికలు, గ్రంథాయాలు, ల్యాబ్‌లు, ఇంటర్నెట్ లాంటి సౌకర్యాలు అందుబాటులో లేని చోట ప్రాజెక్ట్ పనులు ఎలా సాధ్యం? అంతేకాదు ప్రతి ఉపాధ్యాయుడు తమ తమ సబ్జెక్ట్‌లకు చెందిన పనులను పదే పదే అడగడంతో ఆ బాధలు భరించలేక విద్యార్థులు పాఠశాలకు రోజుల తరబడి హాజరు కావడం లేదనేది ఆ యూనియన్ అధ్యయనంలో తేలింది. ప్రైవేటు పాఠశాలలు చదవడం, రాయడానికి ప్రాధాన్యత ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో సిసిఇ, పరీక్షల విధానం ద్వారా మోక్షం వెతుకుతున్నారు. ప్రతి సంవత్సరానికి 4 ఫార్మెటీవ్, 2 సమ్మెటీవ్ పరీక్షలు. 4.ఎఫ్ఏల నుండి 20 ఇంటర్నల్ మార్కులు వేయడానికి ప్రైవేటు పాఠశాలలకు సిసిఇ ఒక ఆదాయవనరు. కొన్ని పాఠశాలల వారైతే దీనిని పాఠశాల ఫీజులో భాగం చేశారు. అమ్మాయిలకు అనేక ఇబ్బందులు, వేధింపులతో సిసిఇ గుదిబండగా మారింది. కుల జాడ్యం కూడా ఇందులో తగలబడి, హోదాలు, పలుకుబడి,పైరవీల వారీగా మార్కులు పడుతున్నాయి. 60 శాతం ప్రైవేటు పాఠశాలలు దీని పరంగా ఏ రికార్డు నిర్వహించడం లేదని తనిఖీ బృందాల అధ్యయనంలో వెల్లడైంది. ఈ పనులను సకాలంలో పూర్తి చేసి సమర్పించని విద్యార్థులను ఉపాధ్యాయులు మందలించారని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు జరిగి, తప్పు ఉపాధ్యాయుని మీదకు నెట్టి విద్యాశాఖాధికారులు బలిచేశారు.సి.సి.ఇలో గ్రేడింగ్ పద్ధతి చాలా విచిత్రంగా ఉంటుంది. ఈ విధానంలో ఎక్కడ కూడా ఒక సబ్జెక్ట్‌లో మార్కులు ఎన్నివచ్చాయో ఎవ్వరికి తెలియనివ్వరు. అన్ని సబ్జెక్ట్‌లలో 92పై బడిమార్కులు వచ్చి ఒక దానిలో 92కు లోపల వస్తే అతని సి.జి.పి.ఏ 10/10 అవకాశం లేదు. 10/10 సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థికంటే 9.8, 9.7సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థికి మొత్తం మార్కులు ఎక్కువగా కూడా ఉండే అవకాశంఉంది. దీనిని బట్టి అర్థమయ్యేదేమిటంటే మార్కులు ఎక్కువ వచ్చిన వానికంటే కూడా 10/10 సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థిని తెలివైన విద్యార్థిగా ఈ విధానం ద్వారా దీనిని ప్రవేశపెట్టిన మేధావులు గుర్తిస్తున్నారు. ఇది ప్రైవేటు పాఠశాలల ప్రచారానికి బాగా ఉపయోపడుతున్నది. సిసిఇకి ఉన్నతి, ఎఫ్.ఎల్.ఎన్ లాంటి అనేక ప్రోగ్రాములు తెచ్చి ట్రైనింగ్‌లు ఇవ్వడం వల్ల పాఠశాల బోధనా సమయం పూర్తి నాశమవడంతోపాటు, ఎస్.సి.ఇ.ఆర్‌టి.లో డిప్యూటేషన్లు, ఫారిన్ సర్వీస్‌లపై చేరిన కొంతమందికి ఇది ఓ పెద్ద ఆదాయ వనరుగా మారి విద్యాశాఖలో ఓ ముఠా సామ్రాజ్యం సృష్టించబడి ఇంతకాలం రాజ్యమేలింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపై చేస్తున్న ప్రయోగాలను ఆపి, సిసిఇని రద్దు పరిచి సెమిస్టర్ విధానం లేదా పాత విధానం ప్రవేశపెడుతూ, కొత్త పాఠ్యపుస్తకాలను నిపుణులతో రాయించి, విద్యార్థిపై బ్యాగు బరువును, పరీక్షల భారాన్ని తగ్గించి చదవడానికి, రాయడానికి ప్రాధ్యాన్యత ఇచ్చినప్పుడే పాఠశాలవిద్యావ్యవస్థ గాడినపడి విద్యార్థులకు నాలుగు అక్షరాలు వస్తాయి.పాపం చిన్న పిల్లలకు వాళ్లపై జరుగుతున్న ప్రయోగాలుతెలియవు. వాళ్ల అభిప్రాయలు అడిగే వాళ్లులేరు, వాళ్లకు తెలియజెప్పే వాళ్లులేరు. వాళ్ల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రయోగాల విషయంలో కళాశాల విద్యార్థుల్లాగా వాళ్లకు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం తెలియదు. ●

# కొత్త నేర చట్టాలు.. జులై నుంచి అమల్లోకి

## నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** మూడు నేర చట్టాలు ఈఏడాది జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు కేంద్రం అధికారికంగా ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృతి,నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం -1872ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగర్ సురక్షా సంహిత,భారతీయ సాక్ష్య చట్టాలను వర్తింపజేయనున్నారు. గతేడాది ఆగస్టులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈ మూడు బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఉభయ సభల ఆమోదం అనంతరం డిసెంబర్ 25న రాష్ట్రపతి సంతకంతో అవి చట్టరూపం దాల్చాయి. నేర న్యాయ వ్యవస్థలో సమగ్ర మార్పులతో నేర బిల్లులను కొత్తగా తెచ్చామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈబిల్లులు ఆమోదం సందర్భంగా పార్లమెంట్‌లో తెలిపారు. ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఇవ్వడంతో పాటు రాజద్రోహం వంటి పదాలను తొలగించామని, దేశానికి వ్యతిరేకంగా జరిగే దాడులను చేర్చామని వివరించారు. భారతీయ భావనతో న్యాయ వ్యవస్థ ఉండేలా బిల్లులను తెచ్చామని బానిసత్వ భావన నుంచి విముక్తి కల్పించామని చెప్పారు. పాతచట్టంలో అత్యాచారానికి 375,376 సెక్షన్లు ఉండేవి. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 63గా పేర్కొన్నారు. పాత చట్టంలో హత్యకు 302 సెక్షన్ ఉండగా.. కొత్త బిల్లులో దానిని 101 సెక్షన్‌గా పెట్టారు. కిడ్నాప్‌నకు పాత చట్టంలో 359వ సెక్షన్ ఉండేది. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 136 కిందచేర్చారు. ఏయే బిల్లులో ఏముందంటే.. న్యాయ సంహిత బిల్లులో కొత్తగా 20 నేరాల చేర్పు, ఐపీసీలోని 19 నిబంధనల తొలగింపు, 33నేరాల్లో జైలు శిక్ష పెంపు, 83 నేరాల్లో జరిమానా పెంపు, 23నేరాల్లో తప్పనిసరి కనీస శిక్ష విధింపు, కొత్తగా 6 నేరాల్లో సమాజ సేవా శిక్ష, పిల్లలకు నిర్వచనం, జెండర్‌లో ట్రాన్స్ జెండర్ల చేర్పు,దస్త్రాలుగా ఎలక్ట్రానిక్, డిజిటల్ రికార్డుల పరిగణన, చరాస్తికి విస్తృత నిర్వచనం, మహిళలు, పిల్లలపై నేరాలకు కొత్త అధ్యాయం, నేరప్రయత్నం, ప్రేరణ, కుట్రకు ప్రత్యేక అధ్యాయం. వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాద చర్యలు, హిట్ అండ్ నర్,మూక దాడి పిల్లలను నేరాలకు వినియోగించడం, మహిళలను వ్యభిచార వృత్తిలో దింపడం గొలుసు దొంగతనం విదేశాల్లో నేరాలను ప్రోత్సహించడం, భారత సార్వభౌమత్వాన్ని, సమగ్రతను ఐక్యతను దెబ్బ తీయడం,ఫేక్ వార్తలను ప్రచురించడం వంటి నేరాలకు నిర్వచనం, ఆత్మహత్యకు ప్రయత్నించడం నేర జాబితానుంచి తొలగింపు, 44చోట్ల కోర్ట్ ఆఫ్ జస్టిస్ స్థానంలో కోర్టు అని వాడుక. పిల్లలు అనే పదానికి బిల్లు మొత్తంలో ఏకీకృత నిర్వచనం, 12చోట్ల డీనోట్స్ స్థానంలో మీన్స్ వాడుక దటీజ్ టూసే స్థానంలో నేమ్‌లీ వాడుక. దటీజ్ టూసే స్థానంలో నేమ్‌లీవాడుక, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలో మేజిస్ట్రేట్ విధించే జరిమానా పరిమిత పెంపు, నేరాంగీక పరిధి విస్తరణ. గతంలో 19 నేరాలుండగా ప్రస్తుతం 10 ఏళ్ల అంతకంటే అధిక శిక్షల కేసులన్నింటికీ వర్తింపు. కొత్తబిల్లులో అత్యాచార కేసు చేర్పు మూడేళ్లలోపు శిక్షలుపడే కేసుల్లో అరెస్టుకు సీనియర్ పోలీసు అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి, మొదటి 40 నుంచి 60 రోజులు రిమాండ్‌లో 15 రోజుల పోలీసు కస్టడీకి అనుమతి. అయితే బెయిలు ఇవ్వడానికి ఇది అడ్డంకికాదు, జప్తు, స్వాధీనం వంటి చర్యలకు విధివిధానాలు, తీర్పు వచ్చేవరకూ స్వయంగా హాజరు కాకపోయినా విచారణకు అవకాశం, దేశమంతా జీరో ఎఫ్ఐఆర్, ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఎఫ్ఐఆర్ నమోదు, మూడు నుంచి ఏడేళ్ల లోపు శిక్షలు పడే కేసుల్లో ప్రాథమిక విచారణకు అనుమతి, దర్యాప్తుల్లో ఫోరెన్సిక్ సాయానికి అనుమతి, తీవ్రమైన నేరాల్లో డీఎస్పీస్థాయి అధికారి దర్యాప్తు, బెయిలుకు అర్థం సరళీకరణ, మొదటి కేసు నిందితుల సత్వర బెయిలుకు అవకాశం, నిర్దోషిగా విడుదల చేయాలని కోరుతూ వేసే కేసుల్లో బెయిలు సరళీకరణ, తొలిసారి నేరంచేసిన వారికివిధించే శిక్షల్లో మినహాయింపు నాలుగోవంతుగానీ, ఆరోవంతుగానీ విధింపు, కేసుల్లో పారదర్శకత, జవాబు దారీతనం, వేగంగా న్యాయంకోసం ఆడియో రికార్డుల పరిగణన, సాక్షులు, నిందుతుల వాంగ్మూలాల ఆడియో, వీడియో రికార్డులకు అవకాశం. ప్రజా ప్రతినిధులు, శాస్త్రీయ నిపుణులు, వైద్యాధికారి సాక్ష్యాలను రికార్డు చేయడానికి అవకాశం. శోధన,సీజ్ చేయడాన్ని విడియోతీసే అవకాశం. క్షమాభిక్ష పిటిషన్ విధి విధానాలు, సాక్షుల రక్షణకు ప్రత్యేక పథకం, మొదలైనవి ఉన్నాయి.



## గిర్ ఆవుల పెంపకంతో మేం ఆర్థికంగా బాగుపడ్డాం

### వారణాసిలో ప్రధానిమోడీతో మహిళా పాడిరైతులు

**వారణాసి, ఫిబ్రవరి 24:** ప్రధాని మోడీ తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, వివిధప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారు. కొత్తగా నిర్మించిన అమూల్ బనస్ డైరీ ప్లాంట్‌నుప్రారంభించిన ఆయన స్థానికంగా పాల వ్యాపారం నిర్వహిస్తున్న కొంతమంది మహిళలతో ముచ్చటించారు. పశువుల పోషణ, దానివల్ల ఆర్థికంగా వారికి చేకూరే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో సరదా వ్యాఖ్యలుచేసారు. గిర్ ఆవుల పెంపకంతో మా కుటుంబ ఆదాయం పెరిగింది. మేం ఆర్థికంగా ఎదిగాం. ఈ ఆవులు మా కుటుంబంలో భాగం అయ్యాయి. పాలద్వారా వచ్చిన ఆదాయాన్ని మహిళల ఖాతాలోనే జమచేయాలనేది మా ఆలోచన. మీకు ఇపుడు ఆదాయం వస్తోంది కదా ఇంట్లో మీరు దాదాగిరి చేస్తున్నారా, అయితే దీనివల్ల మీ ఇంట్లో ఏదైనా గొడవ జరిగితే మాత్రం మోడీ వల్లే అని అనకూడదు అంటూ సరదాగా అన్నారు. ఆవులతో సెల్ఫీ తీసుకున్నారా అని మోడీ అడిగితే ఆపని ఎప్పుడో చేసామని మహిళలు జవాబిచ్చారు. తన సోషల్‌మీడియా అకౌంట్‌లో వీటిని పోస్టుచేస్తూ మహిళా సాధికారతకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, గిర్ ఆవులు వచ్చిన తర్వాత వారణాసి తల్లులు సోదరీమణుల జీవితాలు మారాయని తెలిసి ఎంతో సంతృప్తిగా ఉందని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాద్యమాల్లో వైరల్ అయ్యాయి. గుజరాత్‌కు చెందిన మేలుజాతి రకమైన గిర్ ఆవులు భారత్‌తోపాటు అమెరికా,మెక్సికో వంటి దేశాల్లో కూడా చాలా పాపులర్, రాష్ట్రీయ గోకుల్ మిషన్‌కింద కేంద్రం వీటిని దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొంతమంది మహిళలకు అందిస్తోంది. తాజాగాప్రధాని ముచ్చటించిన మహిళలు ఈ పథకం కింద గిర్ ఆవులను పోషిస్తున్నవారే.



## బాలరామునికి నేపాల్ నుంచి కానుకలు!

**కట్మాండు,ఫిబ్రవరి 24:** అయోధ్యలో నూతన రామాలయం ప్రారంభమైంది. మొదట బాల రాముని దర్శనం కోసం భక్తులు బారులు తీరుతున్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా బాలరాముని దర్శనం కోసం జనం తరలివస్తున్నారు. తాజాగా నేపాల్ విదేశాంగ మంత్రి ఎన్.పి.సౌద్ అయోధ్యలో బాలరాముణ్ణి దర్శించుకునేందుకు వచ్చారు. ఆయన తనతో పాటు బాలరామునికి ఐదు కానుకలు తీసుకువచ్చారు. అయోధ్యలోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయంలో నేపాల్ విదేశాంగ మంత్రికి యూపీకి చెందని సీనియర్ అధికారులు స్వాగతం పలికారు. నేపాల్ విదేశాంగ మంత్రితో పాటు ఆయన భార్య జ్యోత్స్నా సౌద్ కూడా అయోధ్యకు వచ్చారు. ఈ దంపతులు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేపాల్ విదేశాంగ మంత్రి రామ్‌లల్లాకు ఐదు రకాల వెండి ఆభరణాలను సమర్పించారు. వీటిలో విల్లు,గద, కంఠహారం,చేతులు,కాళ్లకు ధరించే కంకణాలు మొదలైనవి ఉన్నాయి. విదేశాంగ మంత్రి సౌద్ అయోధ్యను సందర్శించడానికి వచ్చిన నేపాల్ ప్రభుత్వ తొలి మంత్రి. ఆయన సరయూనది ఒడ్డున సాయంత్రం జరిగే హారతిలో కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే హనుమాన్ గరి ఆలయాన్ని సందర్శిస్తారు.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం 24 మంది దుర్మరణం

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి 24:** ఉత్తర ప్రదేశ్‌లోని కస్‌గంజ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నేటి ఉదయం 10గం.భక్తులతో నిండిన ఒక ట్రాక్టర్‌ట్రాలీ అదుపు తప్పి పటియాలీ- దరియావ్ గంజ్ రహదారిలోని చెరువులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇప్పటికి 24 మంది మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, పలువురు చిన్నారుల ఉన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## పాకిస్థాన్‌పై ఇరాన్ సర్జికల్ స్ట్రైక్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 24:** బలూచిస్థాన్‌లోని ఉగ్రవాద గ్రూప్‌పై ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా పాక్ జరిపిన దాడితో రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో పాకిస్థాన్ భూభాగంలో ఇరాన్ మరోసారి మిలిటరీ ఆపరేషన్ చేపట్టింది. ఈ దాడిలో ఉగ్ర సంస్థ 'జైష్ అల్ అదిల్' కమాండర్ ఇస్మాయిల్ షాభక్ష్ హతమైనట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. అతడి అనుచరులు కొందరిని కూడా అంతమొందించినట్లు పేర్కొంది. గత నెల కూడా ఇరాన్ ఈ తరహా దాడులు చేసింది. బలూచిస్థాన్ ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా 'జైష్ అల్ అదిల్' ఉగ్రవాద సంస్థకు చెందిన రెండు ప్రధాన కార్యాలయాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఆ మరుసటిరోజే పాక్ ప్రతీకార దాడులుచేపట్టింది. ఇరాన్‌లోని సిస్థాన్-ఒ-బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులు చేసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ ప్రకటించింది. 'జైష్ అల్ అదిల్' సున్నీ మిలిటెంట్ గ్రూపు పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తూ ఇరాన్‌లోని సిస్థాన్-బలూచిస్థాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే పశ్చిమాసియాలో హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణలతో ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో ఇరాన్-పాక్ ఘర్షణపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## యుపి జోడోన్యాయ్‌యాత్రలో పాల్గొన్న ప్రియాంక



**లక్నో, ఫిబ్రవరి 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర శనివారం రాష్ట్రంలోని మొరాదాబాద్‌నుంచే మళ్లీ ప్రారంభించారు. ఈసారి యాత్రలో యుపి ఇన్‌ఛార్జి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా పాల్గొనడంతో యాత్రకు ప్రాధాన్యత పెరిగింది. అమ్రోహా, సంభల్, బులంద్‌శహర్, అలీఘర్, హత్రాస్, ఆగ్రాలమీదుగా వెళ్లే యాత్ర పొడవునా ఆమె పాల్గొంటున్నట్లు ప్రకటించారు. జోడోన్యాయ్ యాత్ర ఫతేపూర్‌సిక్రీవద్ద ఆదివారం ముగుస్తుంది. రాహుల్ జిందాబాద్; ప్రియాంక జిందాబాద్ అంటూ కార్యకర్తలు, ప్రజలనుంచి పెద్ద ఎత్తున ప్రశంసలు లభించాయి. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ యాత్రపొడవునా కేడర్ నినాదాలతో ఆప్రాంతాలన్నీ దద్దరిల్లిపోయాయి. మొరాదాబాద్‌నుంచి విభిన్నప్రాంతాల మీదుగా రాహుల్‌యాత్ర విజయవంతంగా సాగింది.

సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌కూడా ఆగ్రానుంచి రాహుల్ యాత్రలో పాల్గొంటానని ప్రకటించారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల కోసం యుపిలో సీట్ల పంపకాలను కూడా చేపట్టాల్సి ఉంది. ఆదివారం రోజున యాత్ర రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో బ్రేక్ ఇస్తుంది. అలాగే ఈనెల 26నుంచి మార్చి ఒకటవ తేదీవరకూ యాత్రకు బ్రేక్‌ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈలోపు కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఈనెల 27, 28 తేదీల్లో రాహుల్ ప్రసంగించాల్సి ఉంది. తిరిగి ధోల్‌పూర్‌నుంచి మార్చి 2వ తేదీ బయలుదేరుతుంది. మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశించి మోరేనా, గ్వాలియర్, శివ్‌పురి, గుణ, షాజాపూర్; ఉజ్జయిన్ జిల్లాల్లో పర్యటిస్తుంది. మార్చి 5వ తేదీ ఉజ్జయిన్‌లోని మహాకాళేశ్వర్ దేవాలయంలో రాహుల్ ప్రార్థనలు నిర్వహిస్తారు. గతంలో భారత్‌జోడో యాత్రలో కూడా రాహుల్ మహాకాళేశ్వర్ దేవాలయంలో పూజలునిర్వహించారు.

## బడ్జెట్ జాప్యానికి కారణాలు తెలపాలి



### 19న కేంద్రం ఆమోదిస్తే ఎందుకు జాప్యం జరిగింది?

### ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు లెఫ్టినెంట్ గవర్నర్ ఘాటులేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** మద్యం కుంభకోణంతో ఇరుకున పడిన ఢిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి లెఫ్టినెంట్ గవర్నర్‌నుంచి మరో చిక్కు వచ్చిపడింది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో గల జాప్యానికి కారణం తెలియజేయాలంటూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు లేఖరాసారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా తనలేఖలో కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా అకారణంగా బడ్జెట్‌ను జాప్యంచేసారని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ నిధులపై వివరణ కోరే హక్కు ఉంటుందని ఆయన అన్నారు. కాగ్ ఐదు నివేదికలను అనుసరించి కూడా ఆయన ప్రస్తావిస్తూ ఢిల్లీ ఆర్థికమంత్రి అతిషి వద్ద 2023 ఆగస్టు నుంచి పెండింగ్‌లో ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీనే బడ్జెట్ సమావేశాలను మార్చి మొదటి వారం వరకూ పొడిగించామని, ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఆర్థిక నివేదికలు ఖరారుచేయడంలో కొంత జాప్యం జరగడంవల్లనే బడ్జెట్ సమావేశాలు పొడిగించినట్లు తెలిపారు. గవర్నర్ తన లేఖలో బడ్జెట్ అంశాలనుప్రస్తావిస్తూ కేంద్రం నుంచి 19వ తేదీనే క్లియరెన్స్ వచ్చినట్లు తనవద్ద సమాచారంఉందని అయితే ఎందుకు బడ్జెట్ ప్రవేశ పెట్టడం జాప్యం జరిగిందని వివరణ ఇవ్వాలనికోరారు. 19వ తేదీనే కేంద్రం బడ్జెట్‌ను ఆమోదించిందని, మూడు రోజుల తర్వాత ఢిల్లీప్రభుత్వం ఆ సమాచారం చెప్పిందని, ఆతర్వాతకూడా ఎలాంటి కారణం లేకుండానే బడ్జెట్‌ను స్తంభింపచేసారని తెలిపారు. ఢిల్లీప్రజల ప్రయోజనాలకోసం వార్షిక ఆర్థిక నివేదికను సాధ్యమైనంత త్వరగా ఆమోదించి అమలుకు తీసుకురావాల్సి ఉందని సక్సేనా అన్నారు. అలాగే కాగ్ ఇచ్చిన ఐదు నివేదికలను కూడా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే చర్చకు ప్రవేశపెట్టాలని కోరారు. ప్రభుత్వ పనితీరును అంచనావేసే రాజ్యాంగబద్ధమైన కాగ్ సంస్థ నివేదికలను పెండింగ్‌లో ఉంచడం చట్టవ్యతిరేకమని ఢిల్లీ ఎల్జీ తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్ నటుడు రాజ్‌పుత్ అరెస్టు

**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 24:** తన సమీప బంధువుని గడచిన 13 ఏళ్లుగా అత్యాచారంచేస్తున్నాడన్న అభియోగాలపై ఛత్తీస్‌ఘర్ నటుడు డైరెక్టర్ నిర్మాత మనోజ్ రాజ్‌పుత్‌ను పోలీసులు అరెస్టుచేసారు. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి 13 ఏళ్లుగా తనను శారీరకంగా వాడుకున్నా డని ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసింది. దీనితో పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేసారు. దుర్గ్‌జిల్లాలోని ఆయన కార్యాలయంలో ఉండగానే పోలీసులు మనోజ్ రాజ్‌పుత్‌ను అరెస్టుచేసారు. ఈనెల 22వ తేదీనే ఆమె రాజ్‌పుత్ సమీపబంధువు తన ఫిర్యాదులో రాజ్‌పుత్ 2011నుంచి తననును లైంగికంగా వేధించాడని, పెళ్లిచేసుకుంటానని నమ్మించి మరీ తనను శారీరకంగా వాడుకున్నాడని, ఆతర్వాత తాను ముఖం చాటేసాడని ఆరోపించింది. ఆమెచేసిన ఫిర్యాదును తీసుకున్నామని ఎస్‌హెచ్‌ఒ రాజ్‌కుమార్ బోర్జా తెలిపారు. పాతభిలాయి రైల్వేపోలీస్‌స్టేషన్‌లో ఆమెచేసిన ఫిర్యాదుపై కేసునమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని, ముందుగా ప్రాథమికంగా రాజ్‌పుత్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఐపిసిలోని రేప్, అసహజ శృంగారం, భయకంపితులను చేయడం వంటి నేరాలతోపాటు పోక్సో చట్టాన్ని కూడాప్రయోగించినట్లు తెలిపారు.

## సింగిల్‌పంచ్ పద్ధతివల్లనే నవాల్నీ మృతి

### రష్యాలో హక్కుల సంస్థ వెల్లడి




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్నీని ఆతని గుండెపై వేసిన సింగిల్‌పంచ్‌తోనే అంతమొందించారని, ఈ విధానాన్ని కెజిపి చిరకాలంగా వినియోగిస్తోందని హక్కుల కార్యకర్త ఒకరు ఆరోపించారు. రష్యా అధికారులు ఇప్పటికీ నవాల్నీ మృతదేహాన్ని బంధువులకు అప్పగించలేదు. వారం రోజుల నరకితం ఆర్కిడిక్ పీనల్ కాలనీలో నవాల్నీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినప్పటికీ అధికారులు వారి కుటుంబసభ్యులకు అందచేయలేదు. సమాచారంకూడా ఇవ్వలేదన్న ఆరోపణలున్నాయి. నవాల్నీపై వివిధ కేసులు నమోదుచేసి ఆయనకు 30 ఏళ్లపాటు జైలులోనే ఉండేవిధంగా రష్యా అధికారులు అక్రమ కేసులు బనాయించారని హక్కుల సంఘం కార్యకర్త ఆరోపించారు. కెజిబిలోని స్పెషల్ ఫోర్స్ డివిజన్ సిబ్బంది ఈ పాతపద్ధతిని ఎప్పటినుంచో వాడుతున్నారని హక్కుల గ్రూప్ గులాగు డాట్‌నెట్ ఆరోపించింది. తమకు పీనల్‌కాలనీనుంచే సమాచారం అందిందని పేర్కొంది. ఛాతిపై బలంగా వేసే ఒక్కగుద్దుతోనే ప్రాణం పోయే విధంగా వారుప్రత్యేక గ్రూప్‌కు శిక్షణ ఇస్తారని, కెజిబికి ఈ శిక్షణ హాల్‌మార్క్‌గా ఉంటుందని గులాగుడాట్‌నెట్ ప్రతినిధి ఓసెచ్‌కిన్ తెలిపారు. పాత సోవియట్ కాలంనాటి కెజిబి విధానాలు అత్యంత భయకంపితులను చేసేవిధంగా ఉంటాయి. 1991 డిసెంబరులో అధికారికంగానే కెజిబిని రద్దుచేసారు. ఆ తర్వాత రష్యా ఈ వ్యవస్థకు ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌గా అమలుకు తెచ్చింది. ఆ తర్వాత ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ఎఫ్ఎస్‌బిగా నామకరణంచేసింది. 47 ఏళ్ల నవాల్నీ తలను బహిరంగప్రదేశంలో ఉంచారని, అత్యంత శీతల ఉష్ణోగ్రతల్లో ఉంచుతూ ఆతని మృతదేహాన్ని మరింత క్షీణించేవిధంగా చర్యలుచేపట్టారని ఆరోపించారు.

శీతల వ్యవస్థలో ఉంచడంద్వారానే ఆతని మృతదేహాన్ని ధ్వంసంచేయాలనిచూసారని, దీర్ఘకాలం ఉంచితే రక్తకప్రసరణ అత్యంత కనిష్టస్థాయికి చేరిపోతుందని ఓసెచికిన్ తెలిపారు. ఆ తర్వాత సెకన్లలోనే ఆ వ్యక్తిని చంపివేయవచ్చని జైలు నుంచే తమకు సమాచారం అందించారన్నారు. జైలులో చనిపోయినవారి మృతదేహాలను సహజంగా విదేశీ మెడిసిన్‌బ్యూరోకు తీసుకెళతారని, కానీ నవాల్నీ మృతదేహాన్ని క్లినికల్ ఆసుపత్రికి తరలించారన్నారు. ఆతని మృతదేహంపై ఉన్న మచ్చలను తుడిచివేసేందుకే ఈ చర్యలు చేపట్టారని ఆరోపణలున్నాయి. ఆర్కిటిక్‌జైలులోనే నవాల్నీని ఖననంచేస్తామని నవాల్నీ తల్లికి తెలిపారని కూడా హక్కులసంస్థ ప్రతినిధి తెలిపారు. నవాల్నీ భార్య యూలియా ఒక విడియో విడుదలచేస్తూ తన భర్తమృతదేహం వెంటనే అప్పగించాలని, ఖననంచేసుకునేందుకు తమకు అందించాలని, పుతిన్ రాక్షసవైఖరితో కనీసం శవాన్ని కూడా మాయంచేస్తున్నారని ఆరోపించింది.

## గాజాను డీమిలిటరైజేషన్ చేస్తాం

### ఇజ్రాయెల్ ప్రధాని సంచలన నిర్ణయం



**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 24:** 2023 అక్టోబర్ 7వ తేదీ నుంచి హమాస్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న విషయం అందరికీ తెలుసు. ఉగ్రవాద సంస్థ అయిన హమాస్ అంతం చేయడమే లక్ష్యంగా.. గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఈ యుద్ధం తర్వాత గాజా పరిస్థితి ఏమిటి? ఇన్నాళ్లూ హమాస్ పాలించిన ఆ ప్రాంతాన్ని యుద్ధం తర్వాత ఎవరుపాలిస్తారు? అనే ప్రశ్నలు తలెత్తాయి. మొదట్లో ఇజ్రాయెల్ తీరు చూసి, ఆ దేశమే గాజాను తన అధీనంలోకి తీసుకోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు అదే నిజమైంది. యుద్ధం ముగిశాక గాజాను ఎలా నియంత్రించాలన్న ప్రణాళికకు సంబంధించి .. ఓ కీలక పత్రాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు 'వార్ కేబినెట్' ముందు ఉంచారు. ఆ పత్రంలో.. గాజాను డీమిలిటరైజేషన్ చేస్తామని బెంజిమిన్ కుండబద్ధలు కొట్టారు. అంతే కాదు.. భద్రతతోపాటు పాలనా వ్యవహారాలను పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌తో పాటు గాజా, జోర్డాన్ పశ్చిమాన ఉన్న భూభాగాలపై భద్రతా నియంత్రణను ఇజ్రాయెల్ నిర్వహిస్తుందని చెప్పారు. అలాగే.. పాలస్తీనాను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించడాన్ని ఆయన తిరస్కరించారు. గాజాలో శాంతిభద్రతలను కాపాడుతూ హమాస్ పాలనను భర్తీ చేసేందుకు స్థానిక ప్రతినిధులతో కలిసి చేస్తామని తెలిపిన నెతన్యాహు.. ఉగ్రవాద గ్రూపులతో సంబంధం లేనివారితో కలిసి నడుస్తామని స్పష్టం చేశారు. గాజా-ఈజిప్ట్ సరిహద్దులో ఇజ్రాయెల్ తన ఉనికిని కలిగి ఉందని.. రాఫా క్రాసింగ్‌తోపాటు స్థానికంగా స్మగ్లింగ్ ప్రయత్నాలను నిరోధించేందుకు తాము ఈజిప్టు, అమెరికా దేశాలకు సహకరిస్తామని వెల్లడించారు. ఐక్యరాజ్య సమితి నేతృత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని మూసివేయాలని ప్రతిపాదించారు. దానిస్థానంలో ఇతర అంతర్జాతీయ సహాయ బృందాలను కొనసాగించాలని చెప్పుకొచ్చారు.

## 100 సీట్లతో బిజెపి తొలిజాబితా సిద్ధం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** లోక్‌సభ ఎన్నికలకోసం మరికొన్ని రోజుల్లో నోటిఫికేషన్ వచ్చేస్తుందన్న ప్రచారంతోను రాజకీయ పార్టీల ముందస్తు అంచనాలతో తల్లకిందు లవుతుండగా కేంద్రంలోని ఎన్డీయే ప్రధాన పక్షం బిజెపి తొలివిడతగా 100 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తుందని వినిపిస్తోంది. ఈ జాబితాలోనేన ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వంటివారిపేర్లు ఉంటాయని తెలుస్తోంది. బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ వచ్చే గురువారం ఇదే విషయమై సమావేశం అవుతుంది. ఆ తర్వాతనే మొదటి జాబితాను ఆరోజే ప్రకటిస్తారని అంచనావేస్తున్నారు. అధికారపార్టీకి ఈ సారి ఎన్నికల్లో మొత్తం 543 సీట్లలో 370స్థానాలుగెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉంది. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయేకు 400 స్థానాలవరకూ రావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. పార్లమెంటు ఉభయసభల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యనక్రమంలోకూడా ప్రధానిమోడీ మాట్లాడుతూ దేశం మూడ్ ఎలా ఉందో తెలుస్తోందని, ఎన్డీయే పరంగా 400 స్థానాలు గెలుస్తుందని, బిజెపి ఒక్కపార్టీకే 370 స్థానాలు లభిస్తాయని ప్రకటిం చారు. అంతేకాకుండా పదేపదే ప్రస్తావిస్తూ అబ్‌కీబార్ 400 పార్ అన్న

## 36 శాతం అభ్యర్థులపై క్రిమినల్ కేసులు

### సగటు ఆస్తులు రూ.127కోట్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 24:** రాజ్యసభ ఎన్నికల్లో పోటీ పడుతున్న 58 మంది అభ్యర్థుల్లోన 21మంది (36శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.రాజ్యసభ ఎన్నిలకు సంఘం సిద్ధమైంది. ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. 15 రాష్ట్రాల నుంచి పోటీలో ఉన్న మొత్తం 59 మంది అభ్యర్థుల్లో ఒకరి వివరాలు మినహా, మిగిలినవారిలో 21 మంది (36శాతం) పై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.

'అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ ఫార్మ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్‌లు.. అభ్యర్థుల స్వీయ ప్రమాణ పత్రాలను విశ్లేషించి ఈ వివరాలు వెల్లడించాయి. పోటీదారుల సగటు ఆస్తులు రూ.127.81కోట్లుగా ఉన్నట్లు తెలిపాయి. డాక్యుమెంట్స్ సరిగా స్కాన్ చేయనందున కర్ణాటక నుంచి పోటీ చేస్తున్న జీసీ చంద్రశేఖర్ వివరాలను పరిగణలోకి తీసుకోలేదు. తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించిన 36శాతం మంది 17 శాతం అభ్యర్థులు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఒకరిపై హత్యాయత్నానికి సంబంధించిన కేసు కూడా ఉంది, మొత్తం 58మందిలో 12 మంది (21శాతం) కోటీశ్వరులు, వారు రూ.100కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నవారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వి (రూ. 1,872కోట్లు),సమాజ్ వాదీ పార్టీ నేత జయా బచ్చన్(రూ.1,578కోట్లు),కర్ణాటక జేడీఎస్‌కు చెందిన కుపేంద్ర రెడ్డి (రూ.871కోట్లు) మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు.మధ్యప్రదేశ్ నుంచి బీజేపీ అభ్యర్థి బాలయోగి ఉమేశ్‌నాథ్ (రూ.47 లక్షలు) పశ్చిమ బెంగాల్ ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేస్తున్న అదే పార్టీనేతలు సమిక్ భట్టాచార్య, సంగీతలు (రూ.కోటి) తక్కువ ఆస్తులు కలిగి ఉన్నారు.17శాతం మంది 5వ తరగతి నుంచి 12 వరకు విద్యార్హత కలిగినవారు, 79శాతం మంది గ్రాడ్యుయేట్, ఆపై డిగ్రీలు పూర్తిచేశారు.మెజార్టీ పోటీదారులు (76శాతం) ..51-70 ఏళ్ల మధ్యవయస్కులే. 31-50 ఏళ్లలోపు వారు 16శాతం మంది ఉన్నారు. ఐదుగురు 70ఏళ్ల పై బడినవారు. మొత్తం 11 మంది మహిళా అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

# నాటి రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన ఈశ్వరీబాయి

## 33వ వర్థంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఈశ్వరీబాయి 33వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో డా. గీతారెడ్డి, మంత్రులు జూపల్లి, పొన్నం, పొంగులేటి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ప్రస్తుతం రాజకీయాల్లో మహిళలు రావాలంటేనే సంకోచిస్తున్నారని, కాని నాడు రాజకీయాల్లోకి వచ్చిన ఈశ్వరీబాయి తనదైన ముద్ర వేశారని ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. ఆమె ఒకవైపు రాజకీయాల్లో రాణిస్తూనే, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. అలాగే మరొకవైపు రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని గీతారెడ్డిని డాక్టర్ చదివించడానికి ఎంతో శ్రమించారని ప్రశంసించారు. భాషా సాంస్కృతిక శాఖ, ఈశ్వరీ బాయి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రవీంద్ర భారతిలో జరిగిన ఈశ్వరీబాయి 33వ వర్ధంతిసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి పురుషుడి విజయం వెనుక మహిళ సహకారం ఉంటుందని, కాని గీతారెడ్డి విజయం వెనుక ఆమె భర్త డాక్టర్ ఉన్నారని గుర్తుచేశారు. పిసిసిలో గీతారెడ్డి నాలుగు దశాబ్దాలుగా క్రియాశీలకంగా పనిచేశారని, తన ఆరోగ్యం బాగాలేక పోయినప్పటికీ పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా కొనసాగుతూ పార్టీకి విశేషమైన సేవలు అందించారన్నారు. నల్లగొండ జిల్లా ఇన్‌చార్జిగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా డిజిటల్ సభ్యత్వం చేయించిన ఘనత ఆమెదేనన్నారు. నల్లగొండ జిల్లాలో అత్యధిక ఎంఎల్‌ఎ సీట్లు దక్కించుకున్నామని, గీతక్కలాంటి వారు మంత్రి వర్గంలో లేకపోవడం లోటని సిఎం అన్నారు. మంచి చెడులకు తనకు అండగా ఉండే గీతక్కకు ఏ ఒక్క అవకాశం వచ్చిన వారి కుటుంబానికి అండగా ఉంటానని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈశ్వరీబాయి వర్ధంతి కార్యక్రమానికి తాను హాజరుకావడం బాధ్య తగా భావిస్తానన్నారు. అంతకుముందు ఆయన ఈశ్వరీబాయి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో మ ంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే సత్యనారాయణ, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్ పర్సన్ డాక్టర్ జె.గీతారెడ్డి, ఎమ్మెల్యే కె.సత్యనారాయణ, శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొత్తిళ్లలో పెట్టుకుని ప్రజలను కాపాడుకుంటాం

### జాతర విజయవంతానికి కృషిచేసిన వారందరికీ ధన్యవాదాలు: మంత్రి కొండా సురేఖ

**వరంగల్, ప్రభాతవార్త :** సమ్మక్క-సారలమ్మ అమ్మ వార్ల కుంకుమ భరిణి అంత పవిత్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజ లను పొత్తిళ్లలో పెట్టుకుని కాపాడుకుంటామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి ప్రకటన విడుదల చేశారు.
మేడారం జాతరను భక్తులు అనుక్షణం ఆస్వాదించేలా జాతరను వియవంతంగా నిర్వహించడంలో భాగస్వా ములైన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణలో అన్ని శాఖలు పరస్పర సహకారంతో, సమన్వయంతో వ్యవహరించి చిత్తశుద్ధిని కనబరిచి ఈ మహా జాతరను ద్విగిజయవంతంగా పూర్తి చేశామని మంత్రి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జాతర పనుల ముందు నుంచే ప్రణాళికాబద్ధంగా చేపట్టడంతో భక్తులు అమ్మవార్లను ప్రశాంతంగా దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యారని తెలిపారు. కోట్లాది భక్తులతో పోటెత్తిని ఈ మహాజాతరలో తెలిసీ తెలియక భక్తులు ఏమైనా ఇబ్బందులకు గురైతే పెద్ద మనసుతో క్షమించాలని కోరారు. అమ్మవారి దయతో అనారోగ్యాన్ని జయించానని తెలిపారు. సమ్మక్క-సారలమ్మ దయ తెలంగాణ ప్రజలపై ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

# మున్నూరుకాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర మున్నూరు కాపు సంఘం డిమాండ్



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కొండా దేవయ్యపటేల్, రవికుమార్, సంజీవ్‌పటేల్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరు కాపు లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిం చాలని రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్య క్షుడు కొండా దేవయ్యపటేల్ అన్నారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా స మావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్స రాలుగా మూన్నురు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కోసం ఉద్యమం చేస్తున్నా ఎలాంటి ఫలితం పొందలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో మున్నురుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పొందపరచడాన్ని తమ జాతి మొత్తం స్వాగతించిందన్నారు. ఏపీలో ఇప్పటికే కాపుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి 2వేలకోట్ల నిధులు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్ల కంటే ముందే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ అధ్యక్షుడు ఆర్వీ మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు ఎడ్ల రవికుమార్ పటేల్, యూత్ అధ్యక్షులు బండి సంజీవ్‌పటేల్, యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆరె దశరథం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో నెగ్గిన అవిశ్వాస తీర్మానం

## పదవులు కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మారిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అధికారం నుండి అవిశ్వాసం ద్వార తొలగించే క్రమంలో మంథని డివిజన్‌లో రెండు స్థానిక సంస్థల చైర్మన్లను అవిశ్వాసంతో తొలగించే పనిని కాంగ్రెస్ నాయకులు విజయవంతంగా పూర్తి చేశారు. డివిజన్ కేంద్రమైన మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న జడ్పీ ్ర చైర్మన్ పుట్ట మధు సతీమణి పుట్ట శైలజతో పాటు వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌ను మున్సిపల్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టి పదవినుండి తొలగించారు. మంథని మున్సిపాలిటిలో 13మంది కౌన్సిలర్లకు గాను కేవలం 2 మాత్రమే కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు. ఇక్కడ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శ్రీనుబాబు సూచనల మేరకు డిసిసి అధికార ప్రతినిధి, మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తనదైన శైలిలో రాజకీయ తంత్రం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 7గురు కౌన్సిలర్లను కాంగ్రెపార్టీలోకి తీసుకవచ్చి చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌పైన అవిశ్వాసం నోటీసు ఇప్పించి అవిశ్వాస ప్రక్రియలో అవిశ్వాసానికి అనుకూలంగా ఓటువేసి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మంథని మున్సిపల్‌లో లేకుండా చేశారు . అదేవిధంగా ముత్తారం మండల సింగిల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డిపైన డైరక్టర్లు 10మంది పెట్టిన అవిశ్వాసం శు క్రవారం నెగ్గటంతో ఇక్కడ బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. దీనితో మంథని డివిజన్‌లో రెండు బిఆర్ఎస్ స్థానిక సంస్థలను ఆపార్టీ కోల్పోవలసి వచ్చింది. ఈ రెండింటిలో అవిశ్వాసంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులే కీలకంగా వ్యవహరించటం విశేషం. కాగా ముత్తారం సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డిని, వైస్ చైర్మన్ రమణారెడ్డిలపైన అవిశ్వాసం పెట్టి వారిని పదవినుండి తొలగించటంలో మాజీ జడీ ్పటీసీలు నాగినేని జగన్‌మోహన్‌రావు, చొప్పరి సదానందం, మండల పార్టీ అద్యక్షుడు బాలాజీ, మద్దెల రాజయ్య కీలక భూమిక పోషించారు.

# ఎస్ఐ చెంపపైకొట్టి.. కింద కూర్చోబెట్టిన ఎస్‌పి

### మేడారం జాతరలో ఉన్నతాధికారి దురుసు ప్రవర్తన

### వివరణ కోరిన డిజిపి ఆఫీస్?

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే ఎస్ఐలు, ఇతర సిబ్బందిపై మంత్రులతోపాటు ఉన్నతాధికారుల దురుసు ప్రవర్తన చర్చనీయాంశంగా మారు తోంది. గత యేడాది అక్టోబర్‌లో అమీర్‌పేట్‌లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభోత్సవవేళ అప్పటి హోంమంత్రి మహమూద్‌అలీ తన గన్‌మన్ చెంపచెళ్లుమని పించడం సంచలనంకావడం తెలిసిందే. పోలీసు అధికారుల సంఘం మౌనంగా ఉండడం విమ ర్శలకు తావిచ్చింది. ఇదిలా శనివారం మేడారం జాతరలో బందోబస్తుకు వచ్చిన వరంగల్ కమి షనరేట్ ఎఆర్‌ఎస్ఐ రవికుమార్ రోప్ పార్టీ ఇన ్ఛార్జిగా వున్నారు. అప్పుడే తన కుటుంబ సభ్యులు జాతరకు రాగా వారిని క్యూలైన్‌లో పంపించారు. అది నచ్చని ఆదిలాబాద్ జిల్లా ఎస్‌పి గౌస్‌ఆలం ఎఆర్‌ఎస్ఐని చెంపపై కొట్టి కింద కూర్చోబెట్టారు. అక్కడే వున్న రవికుమార్ సహచరసిబ్బంది నిరసన తెలిపేందుకు యత్నిం చగా ఉన్నతాధికారులు సర్దిచెప్పారు. కాగా ఈ ఘటనపై ఆదిలాబాద్ ఎస్‌పిగౌస్ ఆలంను డిజిపి కార్యాలయ వివరణ కోరినట్లు తెలిసింది.

# సహకార రంగం బలోపేతానికి కృషి చేస్తాం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 8వ జాతీయ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సహకార రంగాన్ని బలోపేతానికి కృషి చేస్తామని, ఆ దిశగా ఉద్యోగులు కూడా తమ వంతుగా కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సహకార రంగం బలపడితే ఆ రంగం మిమల్ని బలోపేతం చేస్తుందన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో ఆల్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 8వ జాతీయ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుంచి తాము ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నామని తెలిపారు. ఎర్రజెండా లేకపోతే ఈ ట్రేడ్ యూనియన్స్ కూడా లేవని గుర్తు చేశారు. సహకారం రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల డిమాండ్లు ఆమోదయోగ్యమైనవని, ఈ డిమాండ్ల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామి అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాబశివరావు మాట్లాడుతూ గ్రామగ్రామాన సహకార బ్యాంకులున్నాయని, వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సహకార బ్యాంక్ ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్‌కు భారతరత్న ఇచ్చారని, అయితే మరోవైపు ఆయన చేసిన సిఫార్సులను అమలు చేయాలని పోరాటం చేస్తున్న వారిని చంపేస్తున్నారని విమర్శించారు. ఎఐబిఈఏ జాతీయ కార్యదర్శి బిఎస్.రాంబాబు మాట్లాడుతూ పెన్షన్ స్కీంను కోఆపరేటివ్ బ్యాంకులో పనిచేస్తున్న వారికి కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిరువ్యాపారులతో పాటు రైతులకు కూడా సహాయం చేస్తున్న సహకార వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా కోఆపరేటివ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సురేందర్, పిఎస్‌సిఏబి ప్రెసిడెంట్ గొంగడి మహేందర్‌రెడ్డి, కె.నాగభూషణయ్య, డాక్టర్ ఎన్.మురళీధర్, చిట్టి దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐఇఆర్‌పిలను క్రమబద్ధీకరణ చేయండి

### సిఎం రేవంత్‌రెడ్డికి కలిసి వినతిపత్రం సమర్పణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగులకు కాంట్రాక్టు పద్ధతనిన నియామకమైన 996 మంది ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ (టీచర్లు)గత 20ఏళ్ళుగా విద్యాబోధనలు చేస్తున్నామని జివో 97 ప్రకారం 1523 ప్రత్యేక ఉపాధ్యపోస్టులను విలీనం చేసి ప్రస్తుతం పనిచేస్తున్న 996 మంది సర్వీసును క్రమబద్ధీకరణచేయాలని ఐఇఆర్‌టి యూనియన్ ప్రసిడెంట్ సిలువేరి వెంకటేశం, జనరల్‌సెక్రటరీ కె.కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారు కలిసి ఈ ఉద్యోగాల నియమాకం కోసం రాతపరీక్ష మౌఖిక పరీక్ష కూడా చేశారని అంతేకాకుండా రోస్టర్ విధానంతో అన్ని రిజర్వేషన్‌లు కూడా పాటించారని మేం బిఇడి డిఇడి వంటి సాంకేతిక విద్యార్హతను కూడా కలిగి ఉన్నామని వారు ముఖ్యమంత్రి తెలిపారు.
ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇటీవలె 118జిఓ అనుసరించి 47 మందిని రెగ్యులర్ చేశారని తెలిపారు. వారు కూడా మాతోనే 2002-03లో రిక్రూట్ అయినారని వారు తెలిపారు.దివ్యాంగుల బోధన కోసం ప్రాథమిక స్థాయిలో 796 ఉన్నతస్థాయిలో 727 ప్రత్యేక ఉపాధ్యయపోస్టులు మంజూరు అయినవని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ విధివిధానాలను అనుసరించి న్యాయం చేస్తామని తెలిపారు.

# వ్యవసాయ డైరెక్టరుగా గోపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన విభాగాలకు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ శాఖకు ప్రస్తుతం డైరెక్టరుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం రఘునందన్‌రావు స్థానంలో బి గోపిని నియమించింది. అలాగే ఉద్యాన శాఖ డైరక్టరుగా ఉన్న ఎం హనుమంతరావు స్థానంలో కె అశోక్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకులాల విలీన ప్రతిపాదన తగదు

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకులాలను విలీనం చేయాలనే ప్రతిపాదన ఆపాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు శనివారం తనప్రతినిధి బృందంతో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసిల గురుకులాలు ఆయా సంబంధిత శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్నాయని వీటిని విలీనం చేయాలని ఏ సంఘం, ఏ పార్టీ అడగలేదని, ఏ కమిటీ రిపోర్టు ఇవ్వలేదన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వీటిని అన్నింటిని సమగ్ర గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం అన్యాయమన్నారు. విలీనం చేయడం వల్ల ఆయా కులాలకు తీవ్రఅన్యాయం జరుగుతుందన్నారు. అన్ని గురుకులాలను కలిపి నిర్వహిస్తే బడుగు బలహీనవర్గాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, ప్రభుత్వం ఆ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, రాజేందర్, నందగోపాల్, రఘుపతి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ అవినీతి అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపించాలి

### రాష్ట్రపతికి మాజీ ఎంపి రవీంద్రనాయక్ విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కెసిఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లో అవినీతి అక్రమాలు జరిగాయిని, దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని మాజీ ఎంపి, బిజెపి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు రవీంద్రనాయక్ ఆరోపించారు. కెసిఆర్ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని ఈ మేరకు రాష్ట్రపతి, కే ంద్ర హోం మంత్రి, సిబిఐ, ఇడికి వినతి పత్రాలను సమర్పించామని చెప్పారు. శనివారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవీంద్రనాయక్ మాట్లాడుతూ కెసిఆర్ అవినీతి, అక్రమాలను కాగ్ బట్టబయలు చేసిందని గుర్తు చేశారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే అన్ని ప్రాజెక్టుల్లో కంటే వేలాది కోట్ల రూపా యల అవినీతి జరిగిందన్నారు. రాష్ట్రంలో బిజెపి లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించాలంటే కెసిఆర్, ఆయన కుటుంబసభ్యులు చేసిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని కే ంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అధిష్ఠానవర్గం తనకు నల్లగొండ సీటును కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే ఆ తరువాత తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని చెప్పారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాయక్

# రూ.300 కోట్ల లాభాల్లో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) లాభాల్లో నడుస్తోంది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు 31తో ముగిసిన మూడో త్రైమాసికానికి సంబంధించి 300 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని ఆర్జించింది. ఈ మేరకు రామగుండం ఎరువుల కర్మాగారం అధికారులు వివరాలను వెల్లడించారు. అత్యాధునిక సాంకేతక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ కర్మాగారం విజయవంతంగా యూరియాను ఉత్పత్తి చేస్తోంది. డిసెంబరు 31తో ముగిసిన త్రైమాసికంలో 3,523 కోట్ల రూపాయల నిర్వహణతో ఉంది. అయితే అంతకుముందు 2022-23 సంవత్సరంలో 4,586 కోట్ల రూపాయల లావాదేవీలతో కేవలం 8.53 కోట్ల రూపాయల మేర మాత్రమే లాభాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సాంకేతిక అవరోధాలు, బ్రేక్ డౌన్లను అధిగమించడంతో లాభాల బాట పట్టింది. సెప్టెంబరు నాటికి 2,488 కోట్ల రూపాయల వ్యాపారంతో 186.53 కోట్ల రూపాయల మేర లాభాలను ఆర్జించిన రామగుండం ఎరువుల ఫ్యార్టరీ డిసెంబరు నాటికి 300 కోట్ల రూపాయల లాభాల్లోకి చేరుకోవడం విశేషం. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అది దాదాపు 400 కోట్ల రూపాయలకు చేరుతుందని అధికారవర్గాలు వెల్లడించాయి.

# హైదరాబాద్‌లో మార్చి 4 నుండి పాడిపరిశ్రమల సదస్సు

### ఇండియన్ డెయిరీ అసోసియేషన్ ఛైర్మన్ కులకర్ణి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మార్చి 4వ తేదీ నుండి పాడి పరిశ్రమల సదస్సు (డీఐసీ)ను నిర్వహిస్తున్నట్లు ఇండియన్ డెయిరీ అసోసియేషన్ సౌత్ జోన్ చైర్మన్ డాక్టర్ సతీష్‌కులకర్ణి వెల్లడించారు. ఇది 6వ తేదీ వరకూ జరుగుతుందన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ పాల ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. ప్రపంచ పాల ఉత్పత్తిల్లో భారత్ 26 శాతం వాటాను కలిగి ఉందన్నారు. పాల ఆర్థిక వ్యవస్థ 8 లక్షల కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనాగా చెప్పారు. ప్రపంచ వృద్ధి 1.5 శాతంతో పోలిస్తే దేశంలో పాల ఉత్పత్తి 5 శాతం పెరగుతోందని వివరించారు

# ఎఇఇ పోస్టింగ్‌ల విషయంలో ప్రభుత్వ ఉదాసీనత

### ఆరు నెలలు ఆగాం.. అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇవ్వండి

### 'హలో నిరుద్యోగి చలో గాంధీభవన్' పేరుతో ఉద్యమించిన అభ్యర్థులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎఇఇ) అపాయిర్‌మెంట్ ఆర్డర్‌లు జారీచేసే విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదని ఎఇఇ అభ్యర్థులు ఆరోపించారు. హలో నిరుద్యోగి -ఛలోగాంధీభవన్ పేరుతో చేపట్టిన ఆందోళనలో రాష్ట్రం నలుమూల నుంచి తరలివచ్చిన నిరుద్యోగ ఇంజనీర్లు పాల్గొన్నారు. గాంధీభవన్ ముట్టడించి లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రాకముందే ఎఇఇ పరీక్ష ఫలితాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1540 మంది అభ్యర్థులు ఎంపికైనారని ఆరునెలలుగా పోస్టింగ్ ఇవ్వడంలేదని వారు నిరసన వ్యక్తం చేశారు. గురుకులాలు,సింగరేణి అభ్యర్థులపోస్టింగ్ ఇచ్చి తమకు ఎందుకు పోస్టింగ్ ఇవ్వడంలేదని వారు వారు ప్రశ్నించారు. టెక్నికల్ అభ్యర్థుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు తగదని వారు ఆవేదన వ్యక్తం చేవారు. ఇంజనీర్ పరీక్ష పేపర్ లీకేజి వల్ల చాలా ఇబ్బం దులు ఎదుర్కొ న్నామని తర్వాత కోర్టుకేసుల పేరిట కాలయాపనజరిగిందని వారు వివరించారు. 2022లో నోటిఫికేషన్ వచ్చిందని అన్ని డిపార్టుమెంట్లకు ఇచ్చినట్లు మాకు కూడా పోస్టింగ్ ఇవ్వాలని కోరుతూ పిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డికి వినతి పత్రం అందించారు. భవానిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళుతానని వారికి న్యాయం కలిగించేలా సిఎం చేస్తారని భవానిరెడ్డి తెలిపారు.

# తెలుగు జాతి హక్కుల సాధనకు 13 కోట్ల మంది ఏకమవ్వాలి

### ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం ఫౌండర్ చలసాని శ్రీనివాస్




శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం ఫౌండర్ చలసాని, మాజీ సిబిఐ జెడి వివి లక్ష్మీనారాయణ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తెలుగుజాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం తెలుగుజాతి మొత్తం ఉమ్మడిగా పోరాడాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం ఫౌండర్ చలసాని శ్రీనివాస్, జైభారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సిబిఐ జెడి వివి లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. చలసాని మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు, పెట్రోలియంలో 5 శాతం వాటా, సింగరేణి గనుల వంటి అంశాలపై తెలుగుజాతి ఒక్కటిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణాగోదావరి బేసిన్‌లో ఇటీవలే ముడిచమురు ఉత్పత్తి మొదలైందని స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం 50శాతం వాటా రాష్ట్రాలకు రావాలన్నారు. విశాఖ ఉక్కు, సింగరేణి భూగర్భ గనులకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉండాలన్న విషయంపై ఉమ్మడిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా తెలంగాణకి కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, ఖమ్మం బయ్యారం ఫ్యాక్టరీ ఇవన్నీ అమలుచేయలేదని రెండు రాష్ట్రాల కోసం తాము పోరాటం చేస్తామన్నారు. ఒయు లా కాలేజీ మాజీడీన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతున్నదని తెలంగాణ రాష్ట్రం విడిపోయింది దీనికోసమేనా అని ఆవేదన వ్యక్తం చేశారు.



# పోరాడి ఓడిన యుపి వారియర్స్

## రెండు పరుగులు తేడాతో గెలిచిన ఆర్సీబి

**బెంగళూరు, ఫిబ్రవరి 24:** మహిళల ప్రీమియర్‌లీగ్‌లో రెండో రోజు రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుజట్టు యుపి జట్టును రఫ్ఫాడించింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ జట్టు యూపి వారియర్స్‌తో సొంతమైదానంలోనే గెలిచింది. అయితే మ్యాచ్‌పరంగా యూపి వారియర్స్ జట్టు బ్యాటర్లు చివరి బంతివరకూ విజయం కోసం పోరాటంచేసారు. చివరకు రెండు పరుగుల తేడాతో ఆర్సీబీ గెలిచింది. టాపార్డర్ విఫలం అయినా, మిడిలార్డర్ రాణించడంతో ఆర్సీబీ భారీ స్కోరే నమోదుచేసింది. రీచాఘోష్ 62 పరుగులు, తెలుగమ్మాయి సబ్బినేని మేఘన 53పరుగులుతో అర్థశతకాలుచేసి కదం తొక్కారు. నిర్ణీత 20 ఓవర్లలో ఆర్సీబీ ఆరువికెట్ల నష్టానికి 157 పరుగులుచేసింది. యుపి బౌలర్లలో రాజేశ్వరి గైక్వాడ్ రెండు వికెట్లు తీసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకి ఆదిలోనే షాక్ తగిలింది. గ్రేస్ హ్యారిస్ ఓవర్‌లో ఓపెనర్ సోఫిడెవిన్ ఎల్బీగా పెవిలియన్‌చేరింది. కెప్టెన్ స్మృతి మంధాన 13 పరుగులుచేసి పుల్‌షాట్ ఆడబోయి బ్రిందా దినేశ్‌చేతికిచిక్కింది. దాంతో బెంగళూరు జట్టు 36 పరుగులకే రెండు ప్రధాన వికెట్లు కోల్పోయింది. ఆదశలో ఎలీసా పెర్రీ ఎనిమిదిపరుగులుచేసి ఆమెతో కలిసిన సబ్బినేనిమేఘన 53 పరుగులుచేసి బౌండరీలతో విజృంభించింది. రీచాఘోష్ 62 పరుగులుచేసింది. ఆర్సీబీ బోర్డు ఈ ఇద్దరితో పరుగులుతీసింది. పోటాపోటీగా బౌండరీలు కొట్టడంతో 15 ఓవర్లకే జట్టు స్కోరు 115 దాటింది.అయితే రాజేశ్వరి ఒకే ఓవర్‌లో మేఘన వరేహాలను ఔట్‌చేసింది. వికెట్లుపడుతున్నా ధాటిగా ఆడిన రీచా ఫిఫ్టీ సాధించింది. చివరిలోమొలినెక్స్ తొమ్మిదిపరుగులుచేస్తే శ్రేయంక పాటిల్ 8 పరుగులుచేసి ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. పరుగులు నిలకడగా చేయడంతో స్మృతి మంధానసేన విజయానికి ఢోకాలేదన్నట్లు నిలిచింది. ఆర్సీబీ నిర్దేశించిన 158 పరుగుల ఛేదనలో ఆదిలోనే ఓపెనర్ ఆలీసా హేలీ ఐదుపరుగులకే క్రీజును వీడింది. యూపీని ఓపెనర్ బ్రిందాదినేశ్ 18, తహ్లియా మెక్‌గ్రాత్‌లు 22 పరుగులతో ఆదుకున్నారు. అయితేశోభనా ఆశ ఒకే ఓవర్‌లో ఇద్దరినీ ఔట్‌చేసింది. తర్వాత వచ్చిన శ్వేతా షెరావత్31, గ్రేస్ హ్యారిస్ 38లు నాలుగో వికెట్‌కు 77 పరుగులుజోడించి యుపిగెలుపుపై నమ్మకంపెంచారు. చివరిలో పూనమ్ ఖెమ్నర్14 పరుగులుచేసింది. వరుస బౌండరీలతో హడలెత్తించింది. చివరి ఓవర్‌కు ఐదు పరుగులు అవసరం కాగా దీప్తిశర్మ రెండుపరుగులుచేసింది. దాంతో ఆర్సీబీ రరెండు పరుగుల తేడాతో గెలిచింది.

# కఠినమైనా భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే

## ఎమ్మెల్యే లాస్యనందిత మృతిపై ఎసిబి డిజి ఆనంద్ ట్వీట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారు జామున పటాన్‌చెరు వద్ద ఒఆర్‌ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంపై ఎసిబి డిజి సివి ఆనంద్ ఆసక్తికర ట్వీట్ చేశారు. లాస్య నందిత తండ్రి సాయన్న ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారని, డిసిపిగా ఉన్నప్పటి నుంచి ఆయన తనకు తెలుసునని ఆనంద్ వెల్లడించారు. సాయన్న అకాలమరణం తర్వాత ఆయన తనయ చిన్న వయస్సులోనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని, అయితే అనుకోని దుర్ఘటనలో ఆమె మరణించారని ఆనంద్ అన్నారు. కారు ప్రమాదంలో లాస్య నందిత మరణించిన విషయమై ఆనంద్ వ్యాఖ్యానిస్తూ సీటుబెల్టు ధరించి ఉంటే ఆమె ప్రమాదం నుంచి బయటపడి ఉండేవారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నుంచి భద్రతానియమాలు కచ్చితంగా కాపాడతాయని, కఠినంగా అనిపించినా వీటిని అందరు పాటించాలని ఆనంద్ కోరారు. హైదరాబాద్‌లో అయినా ఏ ప్రాంతంలో అయినా కారులో ప్రయాణిస్తే సీటుబెల్టు, ద్విచక్ర వాహనంపై వెళితే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిందేనని, రద్దీ ప్రాంతంలో కూడా వీటిని విడనాడరాదని ఆయన కోరారు.

# త్వరితగతిన 'యాదాద్రి పవర్'

## పెరుగుతున్న అంచనాలతో అదనపుభారం

### ప్రాజెక్టుకు పూర్తి సహాయం: డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** యదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కమల్లు అధికారులను అదేశించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి శనివారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో నిర్మాణంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన భట్టి మాట్లాడుతూ ఇప్పటికే రెండుసార్లు ప్రాజెక్టు అంచనా వ్యయాలు పెంచడంతో బడ్జెట్‌గా భారీగా పెరిగిందన ఫలితంగా రాష్ట్ర ఖజానాపై భారం పెరుగుతుందన్నారు. ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం ఉంటుందని, ప్రాజెక్టు నిర్వహణలో స్కిల్డ్, అన్‌స్కిల్డ్ ఉద్యోగాల్లో స్థానికులనే నియమించాలన్నారు. త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేసి రోడ్లు, రైల్వేవంటి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. సోలార్, హైడ్రో, విండ్ ఎనర్జీ వంటి గ్రీన్ ఎనర్జీ రంగాలు దూసుకొస్తున్న తరుణంలో అవి విస్తరించే లోపు థర్మల్ పనులు పూర్తి కావాలన్నారు. పాత ప్రభుత్వం అలోచనలు, అలవాట్లు పద్దతు మార్చుకోవాలని, పనుల్లో నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే సహించేది లేదన్నారు. సెప్టెంబర్లో 2 యూనిట్ల నుంచి 1600 మెగా వాట్లు మార్చి 2025 నాటికి మొత్తం ఐదు యూనిట్ల ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి తెస్తామని అధికారులు మంత్రికి వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న జీరో పర్సెంట్ దూళి బయటకి రాదన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి తీసుకున్న రుణాలు వాటి వడ్డీ రేట్ల గురించి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. కమర్షియల్ బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ రేటు ఉంటే దానిని తగ్గించాలని ఎంపిగా పనిచేసి సమయంలో తనకు అనుభవం ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు పనుల్లో జాప్యానికి కారణాలను మంత్రి ఉత్తమ్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఎన్ని క్వార్టర్స్ అందుబాటులో ఉన్నాయని, ప్రాజెక్టు వినియోగంలోకి వచ్చే సరికి ఎన్ని క్వార్టర్స్ నిర్మిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి అధికారులను కోరారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమర్కమల్లు, మంత్రులు ఉత్తమ్‌కమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అయన వెంట డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పగిడి రామలింగయ్యయాదవ్, మహిబూబ్‌అలీ, దేశిడి శేఖర్‌రెడ్డిలున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

# నిజామాబాద్-జగదల్‌పూర్ నాలుగులేన్ల రహదారి

## కేంద్రం గ్రీన్‌సిగ్నల్

### రూ.3,850 కోట్లతో విస్తరణ


**హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** నిజామాబాద్ -జగదల్‌పూర్ జాతీయ రహదారి విస్తరణపనులు కొలిక్కి వచ్చాయి. రైతులు పోరాటంతో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు బదులు ఉన్న రోడ్డును నాలుగులేన్లుగా విస్తరించేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించడంతో రైతులు ఊపిరి తీసుకుంటున్నారు. నేషనల్‌హైవే 63 ఇరుకుగా ఉండటంతో నాలుగు వరసల రహదారిగా విస్తరించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయిచింది. నేషనల్ హైవే అథారిటి ఆఫ్ ఇండియా రహదారుల వెంట గ్రీన్ కారిడార్‌లను అభివృద్ధి చేయడానికి 2018లో నేషనల్ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది, అందులో భాగంగా మహారాష్ట్ర నుంచి చత్తీస్‌గఢ్‌ను తెలంగాణ మీదుగా కలుపుతూ గ్రీన్‌కారిడార్‌ను అభివృద్ధి పరచాలని నిర్ణయించారు. ఈ జాతీయ రహదారి తెలంగాణ రాష్ట్రంలోని 63 గ్రామాలలోని పంటపొలాలను కబలిస్తూ, ఇళ్లను కూల్చుకుంటూ వెళ్ళుతుంది. రూ3,850 కోట్లరూపాయలతో నాలుగువరసర రోడ్డు ఆర్మూర్‌నుంచి మంచిర్యాల వరకు 131.8కిమి. నిర్మిస్తారు. ఇందులో 46వంతెలను రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు ఉంటాయి. ఇది రాష్ట్రంలోనే మరో ఎక్స్‌ప్రెస్‌వే తరహాలో యాక్సెస్ కంట్రోల్డ్ హైవేగా రూపొంద బోతున్నది.

# ఎపిలో టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థులు రెడీ

## తొలివిడతలో టిడిపి-94, జనసేన-5గురు అభ్యర్థుల జాబితా

### పొత్తులో జనసేనకు 24 అసెంబ్లీ, 3 ఎంపి సీట్లు

### కుప్పం నుంచి చంద్రబాబు, మంగళగిరి నుంచి లోకేష్, తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్ బరిలోకి



శనివారం విజయవాడలో ఉమ్మడి జాబితాను విడుదలచేస్తున్న చంద్రబాబు, పవన్

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం,జనసేన పార్టీల తరపున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్డుల తొలి జాబితా విడుద లైంది. టిడిపి అధినేత చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి ఈ అభ్యర్డుల పేర్లను ప్రకటించారు.తొలి విడుతగా 94 చోట్ల పోటీ చేసే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల పేర్లను చంద్రబాబు ప్రకటించారు పొత్తులో భాగంగా అసెంబ్లీ స్దానాలు,3 లోక్‌సభ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్డులను పవన్ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి,చలనచిత్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ హిందుపురం నుంచి, ఆయన అల్లుడు నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తారు జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి పోటీ చేస్తారు.ఈ సీటు విషయంలోను,నందిగామ,జగ్గయ్యపేట టిక్కెట్లు విషయంలో కొంతసేపు జనసేన పట్టుబట్టిన చివరి టిడిపికే ఆ సీట్లు ఇవ్వడానికి జనసేన అంగీకరించిందంటున్నారు. పవన్ కల్యాణ్ ప్రస్తుతానికి జనసేన నుంచి తొలి జాబితాలో అయిదుగురి అసెంబ్లీ అభ్యర్డులను ప్రకటించారు.ఉమ్మడి జాబితాల విడుదల సందర్భంగా టిడిపి నేత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం,భావి తరాల భవిష్యత్తు కోసమే జనసేనతో పొత్తు నిర్ణయం అన్నారు. తమ పొత్తు కుదిరిన రోజే వైఎస్సార్సీ పార్టీ కాడి వదిలేసేందన్నారు. భారతీయ జనతా పార్టీ కలిసివస్తే తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. తాము ఈ రోజు ప్రకటించిన ఉమ్మడి అభ్యర్డుల జాబితాను గమనిస్తే జనసేన అభ్యర్డులంతా విద్యావంతులేనన్నారు. టిడిపి, జనసేన జాబితాలో మొత్తం 19మంది మహిళలకు అవకాశం కల్పించామన్నారు.అభ్యర్డుల్లో 45 ఏళ్లలోపు వారు 24 మంది ఉండగా 60 ఏళ్లలోపు వారు 55 మంది,70 ఏళ్లలోపు వారు 20 మంది ఉన్నారన్నారు

**తెలుగుదేశం పార్టీ తొలి జాబితా అభ్యర్డులు వీరే**

ఇచ్చాపురం- బెండాళం అశోక్, టెక్కలి-అచ్చెన్ననాయుడు, అముదాలవలస- కూనరవికుమార్, రాజాం-కోండ్రు మురళీ,కురుపాం-తోయ్యక జగదీశ్వరి, పార్వతీపురం-విజయ్‌బోనెల,సాలూరు-గుమ్మడి సంధ్యారాణి, బొబ్బిలి -ఆర్‌ఎస్‌వీకేకు రంగారావు(బేబి నాయన) , గజపతినగరం-కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం-అదితి గజపతిరాజు, విశాఖ ఈస్ట్- వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ వెస్ట్ - పిజివిఆర్ నాయడు,అరకు-సియ్యారి దొన్నుదొర, పాయకరావుపేట-వంగలపూడి అనిత, నర్సీపట్నం- చింతకాయల అయ్యన్న పాత్రుడు, తుని-యనమల దివ్య,పెద్దాపురం- నిమ్మకాయల చిన రాజప్ప, ముమ్మిడివరం-దాట్ల సుబ్బరాజు,పి,గన్నరం- రాజేశ్‌కుమార్, కొత్తపేట-బండారు సత్యానందరావు, మండపేట-జోగేశ్వర రావు, రాజమండ్రి సీటి-ఆదిరెడ్డివాసు, జగ్గంపేట- జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రు), ఆచంట-పితాని సత్యనారాయణ, పాలకొల్లు- నిమ్మల రామానాయుడు, ఉండి-మంతెన రామరాజు, తణుకు-అరిమిల్లి రాధాకృష్ణ, చింతలపూడి-సోంగరోషన్, నూజివీడు- కొలసు పార్దసారధి, గన్నవరం-యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ-వెనిగండ్ల రాము,పెడన-కాగిత కృష్ణ ప్రసాద్, మచిలీపట్టణం-కొల్లు రవీంద్ర, పామర్రు-వర్ల కుమార రాజ, విజయవాడ ఈస్ట్ - గద్దె రామ్మోహనరావు, నందిగామ- తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట- శ్రీరామ్‌రాజగోపాల్ (తాతయ్య),తాడికొండ - తెనాలి శ్రవణ్‌కుమార్,మంగళగిరి-నారా లోకేష్, పొన్నూరు- దూళిపాళ్ళ నరేంద్ర, మేమూరు(ఎస్సీ) - నక్కా ఆనంద్‌బాబు,రేపల్లె - అనగాని సత్యప్రసాద్, బాపట్ల - వి.నరేంద్రవర్మ, ప్రత్తిపాడు(ఎస్సీ)-బూర్ల రామాంజినేయులు, చిలకలూరిపేట-పత్తిపాటి పుల్లారావు, సత్తెనపల్లి-కన్నా లక్ష్మినారాయణ, వినుకొండ-జివి ఆంజనేయులు, మాచర్ల-జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యర్రగొండపాలెం (ఎస్సీ)-గూడూరి ఎరిక్సన్‌బాబు, పర్చూరు- ఏలూరి సాంబశివరావు, అద్దంకి-గొట్టిపాటి రవికుమార్,సంతనూతలపాడు(ఎస్సీ)- బొమ్మాజీ నిరంజన్ విజయకుమార్,ఒంగోలు-దామచర్ల జనార్దన రావు, కొండపి-డోలా బాలవీరాంజనేయస్వామి, కనిగిరి-ముక్కు ఉగ్రనరసింహరెడ్డి, కావలి-కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు సిటీ- పి.నారాయణ, నెల్లూరు రూరల్-కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గుదూరు(ఎస్సీ)- పాశం సునీల్‌కుమార్, సూళ్లూరుపూట (ఎస్సీ)-నెలవేల విజయశ్రీ, ఉదయగిరి-కాకర్ల సురేష్, కడప -మాధవిరెడ్డి, రాయచోటి-మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పులివెందుల-మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,మైదుకూరు-పుట్టా సుధాకర్ యాదవ్, ఆళ్ళగడ్డ-భూమా అఖిలప్రియ, కర్నూలు- టిజి భరత్, పాణ్యం-గౌరు చరితారెడ్డి, నంద్యాల-ఎన్ఎండీ ఫరూక్, బనగాలపల్లి- బిసి జనార్ధనరెడ్డి, డోన్-కోట్ల సూర్యప్రకాశరెడ్డి, పత్తికొండ- కెఇ శ్యాంబాబు,కోడుమూరు-బొగ్గుల దస్తగిరి,రాయదుర్గం-కాలువ శ్రీనివాసులు,ఉరవకొండ-పయ్యావుల కేశవ్, తాడిపత్రి- జెసి అస్మిత్‌రెడ్డి,శింగనమల(ఎస్సీ)-బండారు శ్రావణిశ్రీ, కల్యాణ్‌దుర్గం-అమిలినేని సురేంద్ర బాబు, రాప్తాడు - పరిటాల సునీత, మడకశిర(ఎస్సీ)- ఎంఈ సునీల్‌కుమార్, హిందుపురం-నందమూరి బాలకృష్ణ, పెనుకొండ-సవిత, తంబళ్ళపల్లె-జయచంద్రారెడ్డి,పీలేరు-నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, నగరి - గాలి భానుప్రకాశ్, గంగాధరనెల్లూరు(ఎస్సీ)-డాక్టర్ విఎం థామస్, చిత్తూరు-గురజాల జగన్‌మోహన్, పలమనేరు-ఎస్.అమరనాథ్‌రెడ్డి, కుప్పం-నారా చంద్రబాబునాయుడులు టిడిపి అభ్యర్డులుగా పోటీ చేస్తారు.,

**జనసేనపార్టీ అసెంబ్లీ తొలిజాబితా అభ్యర్డులు వీరే ,**

నెల్లిమర నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, రాజానగరం నుంచి బత్తుల రామకృష్ణ,కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీ, తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్‌లు జెఎస్పీ అభ్యర్డు లుగా రంగంలో ఉంటారు,ఈ జాబితా విడుదల సందర్భంగా పవన్ కల్యాణ్ ఉద్వేగంగా మాట్లాడుతూ మనం ఒక లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.ఎన్ని సీట్లుల్లో పోటీ చేస్తున్నామో కాదు,ఎన్నింటిలో మనం అనుహ్య విజయాలను సాధించాలనే దానిపై దృష్టి పెట్టాలన్నారు.

# బిఆర్‌ఎస్‌కు జిహెచ్‌ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి దంపతుల రాజీనామా

### సిఎం రేవంత్‌ను కలిసిన తీగల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్, రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

### గాంధీభవన్ గూటికి చేరుతున్న గులాబీ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 24:** తెలంగాణలో కాంగ్రెస్‌లో చేరికల పర్వం కొనసాగుతోంది. పలు పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు సహా పలువురు నాయకులు హస్తం గూటికి చేరుతున్నారు. గ్రేటర్‌లో బిఆర్‌ఎస్‌కు పెద్ద దెబ్బ తగిలింది. జిహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి దంపతులు ఆదివారం ఉదయం 11 గంటలకు పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధినేత శోభవన్‌రెడ్డి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను బిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు పంపారు. పార్టీ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లిందని లేఖలో పేర్కొన్నారు. కష్టకాలంలో మీ వెంట ఉన్న కార్యకర్తలు పార్టీలో ప్రాధాన్యత లేకపోవడంతో బాధపడ్డారన్నారు. తాను 24 ఏళ్లుగా పార్టీలో పనిచేస్తున్నానని, పార్టీలో ఉద్యమకారులకు మనుగడ లేదంటూ రాజీనామా లేఖలో మోతే దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీలతో పాటు మరో 15 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సమాచారం. మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు, రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్సీ డి. రాజేశ్వర్‌రావు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,బొంతు రామ్మోహన్‌లు కూడా మర్యాదపూర్వకంగా రేవంత్ నివాసంలో కలిశారు.లోక్‌సభ ఎన్నికలు దగ్గరవుతున్న వేళ ఇతర పార్టీల నుంచి చేరికలు అధికంగా ఉండే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. డిప్యూటీ మేయర్ దంపతులతో పాటు ఇతర నాయకులు కూడా ఆదివారం చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిని కలుస్తున్న వారిలో ఎక్కువ భాగం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖత చూపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. బిఆర్‌ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. ఇటీవల ప్రముఖ సినీనటుడు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఆయన సతీమణి వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతా,జిహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,ఆయన భార్య చర్లపల్లి బిఆర్‌ఎస్ కార్పొరేటర్ శ్రీదేవి, ప్రొఫెసర్ బానోతు రమణ నాయక్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వీరందరికీ గాంధీభవన్‌లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపదాస్ మున్షీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డితో పాటు ఇతర నేతలంతా అసెంబ్లీకి వెల్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. చాలా మంది గులాబీ నేతలు గాంధీభవన్ గూటికి చేరుకున్నారు.

# పలువురు ఐపిఎస్‌లకు పదోన్నతి

### స్టీఫెన్ రవీంద్రకు అదనపుడిజి కేడర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 24:** తెలంగాణలో పలువురు ఐపిఎస్ అధికారులకు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1999 బ్యాచ్‌కు చెందిన ఐజీ స్టీఫెన్ రవీంద్రకు అదనపు డీజీ క్యాడర్ పదోన్నతి కల్పించింది. అంతేకాకుండా 2010 బ్యాచ్‌కు చెందిన డి. జోయల్ డేవిస్, న్యాలకొండ ప్రకాశ్‌రెడ్డిలను డిఐజీలుగా... 2006 బ్యాచ్‌కు చెందిన వి. సత్యనారా యణ (అదనపు సీపీ,కెఏఆర్), బి. సుమతి (ఎస్ఐబి, ఇంటెలిజెన్స్), ఎ.వి. రంగనాథ్(అదనపు సీపీ,క్రైమ్స్, సిట్), కార్తికేయ (ఇంటె లిజెన్స్),కె. రమేశ్‌నాయుడు(ఎండీ టూరిజం కార్పొరేషన్), ఎం.శ్రీనివాసులు(రామగుండం సీపీ)కు ఐజీలుగా పదోన్నతి కల్పిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు అరుదైన గౌరవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 24:** దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావుకు అరుదైన గౌరవం దక్కింది. ఇక నుంచి ఆయన జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈమేరకు శనివారం ఉత్వర్వులు జారీ చేసింది.

# ఎడారి కాదు.. సస్యశ్యామలం

>> పథకాలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఇందిరమ్మ పాలనలో రాష్ట్రంలో మరుగున పడిన ఎత్తిపోతల పథకాలను పునరుద్దరించి రైతులకు సాగునీరందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు,పదిలక్షల వైద్య సౌకర్యంలాంటి రెండు పథకాలను అమలుచేశామని ఈనెల 27న చేవెళ్లలో ప్రియాంకగాంధీ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సమక్షంలో రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, 5వందల రూపాయలకే గ్యాస్ పథకాలను అమలుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. అదేవిధంగా మహిళలకు వడ్డీలేని రుణాలను పోడు భూములు సాగుచేసుకునేవారికి పట్టాలను అందచేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అందచేస్తామన్నారు. అంగన్‌వాడి టీచర్లకు, ఆశావర్కర్లకు, స్కావెంజర్లకు ప్రతినెల వేతనాలను అందచేస్తామన్నారు. రాష్ట్ర సంపదంతా ప్రజలకు అందేలా చేసి ప్రజలను సంతోషంగా ఉంచాలన్నదే ప్రజాపాలన లక్ష్యమన్నారు.

కృష్ణానది జలాలపై బిఆర్‌ఎస్ నిర్లక్ష్యం : మంత్రి ఉత్తమ్

కృష్ణానదిపై బిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించి ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు తీవ్రంగా అన్యాయం చేసిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతనే ఈప్రాంతం అభివృద్ధి జరిగిందని ఉత్తమ్ సభలో గుర్తుచేశారు. నక్కగూడెం ఎత్తిపోతల స్కీం కింద 3200 ఎకరాలకు సాగునీరందించి ఈప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో 2012 సంవత్సరంలో ఈపథకాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. పులిచింతల బ్యాక్ వాటర్ కింద సుమారు 1.2 కిలోమీటర్ల పొడవునా పైపులైన్ మునిగిపోవటంతో ఈ ఎత్తిపోతల పునరుద్దరణ కోసం 37.70 కోట్లు మంజూరు చేయించి ఈరోజు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధి ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి మీ కళ్లముందే ఉందన్నారు. అదేవిధంగా బెట్టతండా, రెడ్లకుంట గ్రామాలకు కూడా లిఫ్టులను మంజూరు చేసినట్లు తెలిపారు. హుజుర్‌నగర్‌లో తమ హయాంలో మంజూరయిన పక్కాగృహాలు, ఇండ్లస్థలాలు గత ప్రభుత్వం పాలనలో మరుగున పడిపోయాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అర్హులైన వారికి అందచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్పోరేట్ ఆసుపత్రికి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కోదాడు, హుజుర్‌నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి లిఫ్టు ఇరిగేషన్ పథకాలకు సంబంధించిన పూర్తి వివరాలు అందచేయాలని అధికారులను ఆదేశించారు.

**బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది : కోమటిరెడ్డి**

బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పదిసంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను, ప్రజల సమస్యలను పట్టించుకోకుండ కుటుంబ పాలన సాగించిందన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రంలో కనుమరుగైపోతుందని తెలిపారు. రాబోయే ఎంపి ఎన్నికల్లో నాయకులు,కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఇంతలా శ్రమించే నాయకుడు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని ఈకార్యక్రమంలో తనని భాగస్వామ్యుని చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం దొండపాడు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న ఇన్నోవేరా లైఫ్ సైన్సెస్ ప్రైవేటు కంపినీ శంకుస్థాపన కార్యక్రమంలో ముగ్గురు మంత్రులు పాల్గొన్నారు .ఈసందర్భంగా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఎన్‌ఆర్‌ఐ శ్రీకాంత్ ఐతరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, ఎస్‌పి రాహుల్‌హెగ్డే, సూర్యాపేట చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబు, డిపిఆర్‌వో.ఆర్డీవో జగదీశ్‌రెడ్డి, కోదాడు ఎస్ఇ నర్సింహారావు, ఇఇ సత్యనారాయణ, శ్రీనివాస్, హుజుర్‌నగర్ డిఇ స్వామి, ఏఇ శ్రీనివాస్, తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, రెవిన్యూ, ఇరిగేషన్,పోలీస్ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ఘనత మోడీదే

### కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**నర్సాపూర్, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త:** బిజెపి హయాంలో నరేంద్ర మోడీ అధ్వర్యంలో దేవ ప్రజల అభివృద్ధి కోసమే పోరాటాలు చేస్తున్నాడని కాగా బిజెపి తప్ప మిగతా విపక్ష పార్టీలన్ని కుటంభాల అభివృద్ధి కోసమ పాకులాడుతున్నాయని, దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత ప్రదాన మంత్రి నరేంద్రమోడిదేనని కేంద్ర పశుసంవర్ధక, మత్య శాఖ మంత్రి పురుశోత్తం రూపాల పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లో బిజెపి విజయ సంకల్ప యాత్రలో బాగంగా నర్సాపూర్ పట్టణంలో భారీ భహిరంగ సభను నిర్వహించారు. ఈ సభ కు కేంద్ర పశుసంవర్ధక, మత్య శాఖ మంత్రి పురుశోత్తం రూపాల ముఖ్య అతిథిగా హాజరు కాగా నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మినారాయణ, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మెదక్ ప్లామెంట్ ఇంచార్జీ బసవ లక్ష్మినర్సయ్య, జిల్లా అద్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, రఘువీరారెడ్డి,ఓబిసి రాౖసన అధికార ప్రతినిధి పెద్ద రమేశగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోద రాజెందర్, ఓబిసి జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్ కౌన్సిలర్ బుచ్చెస్‌యాదవ్,రమేశ్‌యాదవ్ తదితరుల పాల్గొన్నారు. ఈసందర్భంగా ,కేంద్ర పశుసంవర్ధక, మత్య శాఖ మంత్రి పురుశోత్తం రూపాల మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం బిజెపి ప్రభుత్వం లో ప్రధాన మంత్రి నరేంద్రమోడి దేశ అబివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈమేరకు రెండు పర్యాయాలు బిజెపి ప్రభుత్వంలో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడి ఎన్నో సంక్షేమ పథకాలు, మరెన్నో అభివృద్ధి పథకాలను చేపట్టాడని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రగునందన్‌రావు, మురళీయాదవ్, గడ్డం శ్రీనవాస్ లు మాట్లాడుతూ వచ్చె పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ స్థానంలో బిజెపి పార్టీ యే విజయసాధించి మెదక్ కోటాలో కాషాయం జెండా ఎగురవేస్తామన్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్ డ్రామా 'బహుముఖం'

హర్షివ్ కారీనతక్ ప్రధాన పాత్రలో నటించటంతోపాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహించిన చిత్రం బహుముఖం. సస్పెన్స్ డ్రామాగా రూపొందింది.. అట్లాంటా, మాకాన్, కాంటన్, జార్జియా, యుఎస్ఎ ప్రాంతాల్లో అనేక ప్రదేశాల్లోచిత్రీకరించారు.. ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేయటం ద్వారా మేకర్స్ ఇటీవల ప్రచార కార్యక్రమాలను ప్రారంబించారు. దీనికి అద్భుతమైనస్పందన వచ్చింది.. శనివారం టీజర్‌ను విడుదలచేశారు. నిర్బంద కేంద్రంలో కొన్నేళ్లు గడిపిన తర్వాత తన్వీర్ తన కౌన్సె లింగ్ సెషన్‌లో భాగంగా ప్రతినెలా సైకోథెరపిస్ట్ దిశను



కలుస్తాడు.. నటుడిగా తన, తన తల్లి కలలను కొనసాగించటానికి ఆమె నుంచి సహాయం కోరతాడు.. అయినప్పటికీ తన చుట్టూ ఉన్న వ్యక్తులకు ముప్పు కల్గించే టెర్రిఫిక్ సీక్రెట్స్ తనకి తెలుసు... థ్రిల్లింగ్ రివీల్‌లు, కథలో ఊహించని మలుపులతో ఈ ఉత్సంఠభరితమైన డ్రామాలో కథ ప్రేక్షకులను అందులో లీనం చేస్తుందని మేకర్స్ తెలిపారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకుడు శశికిరణ్ తిక్క మాట్లాడుతూ, టీజర్ చాలా ప్రామిసింగ్‌గాఉందన్నారు. చాలా బాగా నచ్చిందనాననరు. విజువల్స్ బాగున్నాయని తెలిపారు..సినిమా కోసం రిలీజ్‌కోసం ఎదురు చూస్తున్నా నని తెలిపారు. సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, హర్షివ్ కార్తీక్, చిత్ర సంగీత దర్శకుడు ఫణికళ్యాణ్ తదితరులు మాట్లాడారు.తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు.



న్యూ ఫోటో లుక్: తమన్నా భాటియా

# 'సరిపోదా శనివారం' టీజర్ రిలీజ్

నాచురల్‌స్టార్ నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్‌లో రాబోతున్న పాన్ ఇండియా మూవీ సరిపోదా శనివారం.. అంటే సుందరానికి చిత్రంలో నాని సాఫ్ట్ పాత్రలో కన్పించగా, ఈచిత్రంలో మునుపెన్నడూ లేని యానక్షన్ ప్యాక్డ్ క్యారెక్టర్‌లో ఆశ్చ ర్య పరచబోతున్నారు.. డివివి ఎంటర్ టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య ,. కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. నానికి బర్త్‌డే విషెస్ చెబుతూ, మేకర్స్ టీజర్ ను విడుదల చేశారు.. నాని పాత్ర ప్రత్యేక స్వభావాన్ని సూచించే ఎస్‌జె సూర్య వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారం భమైంది. ఆయన పాత్ర పేరు సూర్య. ప్రతి మనిషిలాగే, హీరోకి కూడ కోపం వస్తుందఇ... కానీ అతను దాన్ని ప్రతిరోజు చూపించడు. నాని క్యారెక్టర్ డిజైన్ చాలా ఫ్రెష్‌గా ఉంది.. ఆయన రగ్గడ్, స్టైలిష్ లుక్‌లో కన్పించారు. టీజర్ లో డైలాగులు లేకపోయినా, ఆయన స్క్రీన్ ప్రజెన్స్ అద్భు తంగా ఉంది.. నానిలోని మాస్ ఎనర్జీని అం దరినీ ఉగ్రాతలూగిస్తుంది... ఆయన సిగరెట్ తాగే విధానం, పాత్రకు డైన



మిజాన్ని తీసుకొచ్చింది. ఈచిత్రంలో ప్రియాంకా అరుల్‌మోహన్ హీరోయిన్‌గా నటించింది.. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్‌గా పనిచేశారు.. ఈపాన్‌ఇండియా మూవీ ఆగస్టు 29న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'గామి' నుంచి క్వెస్ట్ సాంగ్ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ చిత్రం 'గామి' ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.. ఇప్పటికే ఫస్ట్‌లుక్, క్యారెక్టర్ పోస్టర్లతో పాటు చిన్న టీజర్‌ను కూడ విడుదల చేశారు. ఇపుడు మ్యూజికల్ జర్నీ టైం నుస్టార్ట్ చేశారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'గమ్యాన్నే.. పాటను విడుదల చేశారు.. స్వీకర్ అగస్తీ స్కోర్ చేసిన గమ్యాన్నే.. అఘోరా పాత్రలో నటించిన విశ్వక్‌సేన్ తన



వ్యాధికి మందు వెతకాలనే తపనతో కూడిన అన్వేషణకు సంబందించిన పాట. అతని వద్ద రూట్‌మ్యాప్ ఉంది. నివారణను కనుగొనటానికి ఇది సాహసోపేతమైన ప్రయాణం... తనికి మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధి ఉంది.. సనాపతి భరద్వాజ్ సాహిత్యం ఆకట్టుకుంది.. ఈ పాట వాస్తవానికి వ్యాధి కారణంగా అతన పడే బాధనుచూపుతుంది.. ఇందులో విశ్వక్‌సేన్ భావోద్వేగాలను అద్భుతంగా పండించారు. హాంటింగ్ ఎఫెక్ట్ ఉన్న ఈ పాటను థియేటర్లలో చూసినపుడు మరింత ఎఫెక్టివ్‌గా ఉంటుందని మేకర్స్ తెలిపారు. విదాధర్ కాగిత దర్శకత్వం వహించారు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. చాందినీ చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# వెన్నెల కిశోర్‌ను మైండ్‌లో పెట్టుకునే 'చారి 111' రాశా

**మళ్లీమొదలైంది.. సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన టీజీ కీర్తికుమార్.. ఆ తర్వాత తీసిని సినిమా చారి 111. వెన్నెల కిశోర్ టైటిల్ రోల్ చేశారు.. ఆయన సరసన సంయుక్తా విశ్వనాధన్ నటించారు.. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మించారు. ఈసినిమా మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...**

నేను సహాయ దర్శకుడిగా ఎవరి వద్ద పనిచేయలేదు.. ఎడిటర్‌గా నా కెరీర్‌స్టార్ట్ చేశా.. విజువల్ కమ్యూనికేషన్ కోర్సు చేశా.. టీవి, కమర్షియల్, కార్పొరేట్ ఫిలిమ్స్ , ఎడిట్ చేశా.. కాలేజీ రోజుల్లో పాకెట్ మనీ కోసం టివి సీరియల్స్ ఎడిటింగ్ కూడా చేశా... తర్వాత బెంగళూరు వచ్చి యాడ్ ఫిల్మ్స్, ఎడిటింగ్ చేశా.. కొన్ని యాడ్ ఫిల్మ్స్‌కు డైరెక్టు చేశా.. సుమారు ఐదేళ్లు యాడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్నా.. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చా. దర్శకుడిగా నా తొలి చిత్రం మళ్లీ మొదలైంది. నేను దర్శకత్వం వహించిన మళ్లీ మొదలైంది చిత్రంతో వెన్నెల కిశోర్ కమెడియన్ రోల్ చేశారు.. ఆ సినిమా చేసేటపుడు చారి 111 ఐడియా చెప్పాను.. ఆయనతో చాలా రోజుల నుంచి ఇలాంటి సినిమాచేయాలని అనుకుంటున్నాను.. ఆయన స్క్రిప్టు సెండ్ చేయమని అడిగారు. నేరేషన్ ఇవ్వమనలేదు.. స్క్రిప్టు చదివిన తర్వాత ఓకే చెప్పారు.. చారి 111కు ఇన్‌స్పిరేషన్ పింక్ పాంథర్.. జానీ ఇంగ్లీషు వంటి హాలివుడ్ ఫిలిమ్స్.. నాకు అటువంటి సినిమాలు ఇష్టం.. నేను



వెన్నెల కిశోర్ ఫ్యాన్‌ని.. జానీ ఇంగ్లీష్ ఫిల్మ్ చూసినపుడు నేను ఇండస్ట్రీలోకి ఎంటరైతే ఆయనతో అలాంటి సినిమా తప్పకుండా చేయడాలని అనుకున్నా... నా మొదటిసినిమాలో ఆయన కమెడియన్ రోల్ చేశారు. తర్వాత ఆయనతో సినిమా చేశా.. ఇలాంటి సినిమాలకు కాస్టింగ్ రచాలా ఇంపార్టెంట్. కిశోర్, మురళీ శర్మగారిని మనసులో పెట్టుకుని ఈ సినిమా స్క్రిప్టును రాశా.. తర్వాత విలన్, కాన్‌ఫ్లిక్ట్ ఇష్యూ వచ్చాయి..ఇందులో వెన్నెల కిశోర్‌గారు బాస్‌ను ఇరిటేట్ చేసానతరు.. ఆ పాత్రను ఆన్‌స్క్రీన్ సీరియస్‌గా కన్పించే యాక్టర్ కావాలని అనుకున్నా. ఎంత సీరియస్‌గా ఉంటే కామెడీ అంత పండు తుంది.. అందుకని మురళీశర్మగారిని అప్రోచ్ అయ్యాం. వెన్నెల కిశోర్‌గారు ఎన్నో సినిమాల్లో కామెడీ అద్భుతంగా చేశారు. నాకు ఆయనలో నటుడు ఇష్టం.. కామెడీ అవసరం అయినపుడు కామెడీని బాగా చేస్తారు. గూఢచారిలో కూడా సీరియస్ సీన్స్ బాగా చేశారు. భవిష్యత్‌లో స్టార్ హీరోలతోతప్పకుండా సినిమాలు చేయాలని ఉందఇ.. యాక్షన్ ఎంటర్‌టైనర్స్ చేయాలని ఉందఇ.. దానికి ముందు నన్ను నేను ప్రూవ్ చేసుకోవాలి కదా.. రచయితగా, దర్శకుడిగా, ప్రేక్షకుడిగా ఈ సినిమా చేయటం నాకుచాలా సంతోషంగా అన్పించింది...

# 'ముఖ్య గమనిక'ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు

శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై రాజశేఖర్, సాయికృష్ణ సంయుక్తంగా నిర్మించిన చిత్రం ముఖ్య గమనిక.. వేణుమురళీధర్.వి. దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి, లావణ్య సాముకార జంటగా నటించారు. మిగతా పాత్రాల్లో చిత్రం బాషా, ఆర్యన్ కృష్ణన్ నటించారు. ఈచిత్రం సక్సెస్‌మీట్‌ను శనివారం జరిపారు. దర్శకుడు వేణు మురళీధర్



మాట్లాడుతూ, సినిమా విడుదలై మంచిస్పందన అందుకుంటోందన్నారు. కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కిం దన్నారు. కంటెంట్ బాగుంటే తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని మరోసారి రుజువైందన్నారు. అందుకే సీడెడ్ లాంటి చోట్ల థియేటర్స్‌ను పెంచుతున్నామని తెలిపారు. ఇది నాడెబ్యు మూడీ అని, గతంలో ఈగ అసిస్టెంట్ కెమెరామెన్, బాహుబలికి సెంథిల్ వద్ద చీఫ్ అసోసియేట్‌గా పనిచేశానని తెలిపారు. గత 16 ఏళ్లుగా సినీ పరిశ్రమలో వివిధ సినిమాలకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశానని తెలిపారు. ఈచిత్ర హీరో విరాన్‌ఎంతో సహకరించారని తెలిపారు. తొలి చిత్రం అయినా బాగా నటించారని అన్నారు.. కార్యక్రమంలో నిర్మాతలు రాజశేఖర్, సాయికృష్ణ మాట్లాడుతూ, మా ప్రొడక్షన్‌లోన వచ్చిన తొలి చిత్రమన్నారు. కార్యక్రమంలో నటి ఆర్యన్ కృష్ణన్, సంగీత దర్శకుడు కిరణ్ వెన్న, ఎడిటర్ శివ తదితరులు మాట్లాడారు.

# గోపీచంద్ 'భీమా' పవర్ ప్యాక్డ్ ట్రైలర్

మాచో స్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా.... ఈసీజన్‌లో చాలా మంది ఎదురుచూస్తున్న సినిమాల్లో ఇదొకటి.. ఈ సినిమాకు ఎ.హర్ష దర్శకత్వం వహించారు.. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ లావిష్‌గానిర్మించారు.. టీజర్ నుంచి పాటల వరకు సినిమాకు సంబంధించిన ప్రతి ప్రోమోను అన్నివైపులా నుంచి చాలా మంచి స్పందన వచ్చింది.. రిలీజ్ డేట్ ఎంతో దూరంలో లేకపోవటంతో మేకర్స్ ప్రమోషన్స్ డోస్ పెంచేశారు.. సినిమా ట్రైలర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈసందర్భంగా హీరో గోపీచంద్ మాట్లాడారు.. అభిమానులతో కలిసి ట్రైలర్‌ను చూడటం చాలా ఆనందంగా ఉందన్నారు. నేను ప్రేక్షకులతోపాటే ట్రైలర్‌నుచూశానని తెలిపారు. చాలా అద్భుతంగా అన్పించిందన్నారు. దర్శకుడు హర్ష కథచెప్పినపుడే



ఎంత బాగా చెప్పాడో అంత బాగా తీశాడని, హర్ష కన్నడలో చాలా మంచి దర్శకుడు అని తెలిపారు. ఈసినిమాతో తెలుగులో కూడ మంచి పేరు తెచ్చుకుంటాడని అన్నారు. ఈ కథను ఇంత అద్భుతంగా నిర్మించటానికి కారణం నిర్మాత రాధామోహన్‌గారే అని అన్నారు.. ఈచిత్రం మార్చి 8న మహాశివరాత్రి రోజున విడుదల అవుతుందని తెలిపారు.. నరేష్‌గారితో చాలా రోజుల తర్వాత వర్క్‌చేశానని తెలిపారు. చాలా మంచి సినిమా అని, ప్రేక్షకులు తప్పకుండా ఎంజాయ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు ఎ.హర్ష, హీరోయిన్ ప్రియా భవానీ, హీరోయిన్ మాళవిక శర్మ, నిర్మాత కెకె రాధామోహన్, నటుడు డాక్టర్ నరేష్ విజయ్ కృష్ణ తదితరులు మాట్లాడారు.

# 'సుందరం మాస్టర్' విజయం ప్రేక్షకుల విజయం

## -సక్సెస్‌మీట్‌లో హీరో హర్ష చెముడు

ఆర్‌టీ టీం వర్క్స్, గోల్డెన్ మీడియా పతాకాలపై మాస్ మహారాజా రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు నిర్మించినచిత్రం సుందరం మాస్టర్.. ఈచిత్రంలో హర్ష చెముడు , దివ్య శ్రీపాద ప్రధానపాత్రల్లో నటించారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదలైంది. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది.. పెద్ద విజయం సాధించింది. ఈసందర్భంగా శనివారం యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. హర్ష చెముడు మాట్లాడుతూ, ఈ



కథనువిని మాకు సపోర్టచేసిన రవితేజగారికి థాంక్స్ అనాననరు. ఈచిత్రాన్ని నిర్మించిన సుధీర్ అన్నయ్యకు ధన్యవాదాలు అని తెలిపారు.. సంధనయలో సినిమాను చూసి శ్రీచరణ్ పాకాల ఇచ్చిన ఆర్‌ఆర్‌కు ఎమోషనల్ అయ్యానని తెలిపారు. ఈచిత్రం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశాం న్నారు. అందరూ హ్యాపీగా ఎంజాయ్ చేశారన్నారు. దర్శకుడు కళ్యాణ్ సంతోష్ మాట్లాడుతూ, థియేటర్‌లో ప్రేక్షకుల స్పందన చూసి ఆనందంగా ఉన్నామని అన్నారు.. ఫ్యామిలీ మొత్తం కలిసి చూసేలా ఉందని అందరూ కాల్స్, మెసేజ్‌లుచేసి చెబుతున్నారని అన్నారు. అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటోందని తెలిపారు.. ఫిలాసఫీని ఇంతసింపుల్‌గా చెప్పటం బాగుందని ప్రశంసిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత సుధీర్‌కుమార్ మాట్లాడుతూ, రేపటి నుంచి సక్సెస్‌టూర్స్ పెట్టిప్రతి ఊరుకి వెళ్లాలని అనుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో దివ్య శ్రీపాద, శ్రీచరణ్ పాకాల తదితరులు మాట్లాడారు.

# 'మార్కెట్ మహాలక్ష్మి' టీజర్ బాగుంది : శ్రీవిష్ణు

కేరింత మూవీ ఫేమ్ హీరో పార్వతీశం..నూతన పరిచయ హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్న చిత్రం మార్కెట్ మహాలక్ష్మి... వివిస్ ముఖేష్ యువ దర్శకత్వంలో , ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారు నిర్మించారు.. బి2పి స్టూడియోస్ ద్వారా తెరకెక్కిన ఈ చిత్రంలో హర్షవర్ధన్, మహబూబ్ బాషా, ముక్కు అవినాష్ ప్రధాన పాత్రల్లో నటించనున్నారు.. ఈమూవీ టీజర్ ను



టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. మార్కెట్ మహాలక్ష్మి మూవీ టీజర్ చూశానని, చాలా ఫన్నీగా ఉంటూనే, హీరో, హీరోయిన్స్ క్యారెక్టరైజేషన్ బాగుం దన్నారు. హీరో పార్వతీశం నాకు ఇష్టమైన వ్యక్తి అని అన్నారు. అయన కామెడీ టైమింగ్ బాగుం దని తెలిపారు.. ఈసినిమా ప్రతి ఒక్కరికీ మంచి పేఉ తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నా రు.టీమ్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ అని తెలిపారు.. హీరో పార్వతీశం, కమెడియన్ మహబూబ్ బాషా తదితరులుమాట్లాడారు.

# గౌరవ డాక్టరేట్ అందుకున్న దర్శకుడు విఎన్ ఆదిత్య

మనసంతా నువ్వే, నేనున్నాను. వంటి చిత్రాలకు దర్శకత్వం వహించి టాలీవుడ్‌లో ప్రముఖ దర్శకుడిగా పేరొందిన విఎన్ ఆదిత్య దాదాపు పాతికేళ్లుగా ఇండ్రస్టీలో తన ప్రస్థానాన్ని సాగిస్తున్నారు. తాజా ఆయన అమెరికాలోని జార్జ్ వాషింగన్ యూనివర్సిటీ ఆఫ్ పీస్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. బెంగళూరులో జరిగిన అంత ర్జాతీయ పీస్ కాన్ఫరెన్స్‌లో అమెరికా జార్జ్ వాష్టింగన్ యూనివర్సిటీ ఆఫ్ పీస్ వివిధ రంగాల్లో ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేసింది.. అందులో సినిమా రంగం




నుంచి దర్శకు డు విఎన్ ఆదత్య డాక్టరేట్ అందుకు న్నారు. నీతి అయోగ్ ఐఈఎస్ సలహా దారు శివప్ప, సెక్రటరీ జనరల్ డాక్టర్ శ్రీనివాస్ ఏలూరి, జార్జ్ వాష్టింగన్ యూనివర్సిటీ ఆఫ్ పీస్ డైరెక్టర్ నీలమణి, నేషనల్ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు దినేష్ గురూజీ తదితరులు పాల్గొన్నారు.

# 'ఉజాలా'తో ఆపేయొద్దనుకున్నా..

**సంస్థ పగ్గాలు తీసుకున్న తొలిరోజు.. ఇంటి నుంచే పనిచేయాల్సిన పరిస్థితి. ఆరునెలల తర్వాత ఆఫీసులో అడుగుపెట్టినా పట్టుమని పదిమంది ఉద్యోగులు కూడా లేరక్కడ. అదంతా కొవిడ్ ప్రభావం! అలాంటి గడ్డు పరిస్థితుల నుంచి సంస్థని ముందువరుసలో నిలిపింది జ్యోతి లేబొరేటరీస్ అధినేత్రి ఎంఆర్ జ్యోతి. ఫోర్బ్స్ ఇండియా కవర్‌పేజీ మీదకెక్కిన ఈ అమ్మాయి స్ఫూర్తి తెలుసుకుందాం.**



జ్యోతి అంటే ఠక్కున గుర్తుపట్టకపోవచ్చు. కానీ, దుస్తులు తెల్లగా మార్చే 'ఉజాలా' పాత్రలని మెరిపించే ప్రిల్ లిక్విడ్ డిష్‌వాషర్, మార్గో సోప్, హెన్కో, ఎక్సో, మిస్టర్ వైట్ డిటర్జెంట్.. వీటిల్లో వేటిని చూసినా ఆమె శ్రమ. నాయకత్వ లక్షణాలని తేలిగ్గానే అంచనా వేయొచ్చు. నిజం చెప్పాలంటే.. ఉజాలా నీలిమందు కంటే ఓ ఐదేళ్ల ముందు పుట్టింది జ్యోతి. ఆమె తండ్రి రామచంద్రన్ కేరళలోని త్రిసూర్ నుంచి వచ్చి, బతుకుతెరువు కోసం ముంబయిలో స్థిరపడ్డారు. చిన్న సంస్థలో అకౌంటెంట్‌గా పనిచేసేవారాయన. ఆయనకో అలవాటు ఉండేది. తెల్లని దుస్తుల్లో తన ఆత్మగౌరవాన్ని చాటాలనుకొనేవారు. వాటిని ఎవరు ఉతికినా, ఆయనికి నచ్చేదికాదు. స్వయంగా ఉతుకోనకవాలినసందే. ఈ క్రమంలో తను పనిచేసునతన్న సంస్థలోని పాత ల్యాబ్‌ని వాడుకుని బట్టల్ని మెరిపించే ప్రయోగాలు చేసేవారు. ఆ ప్రయోగాల ఫలితమే 'ఉజాలా'. నలభై ఏళ్ల క్రితం అన్నగారిచ్చిన ఐదువేల రూపాయలతో.. తన పెద్దకూతురు జ్యోతి పేరుతో ఈ ల్యాబ్‌ని స్థాపించారాయన. రామచంద్రన్ దుస్తులు ఉతకడానికి సిగ్గుపడలేదు. అలాగే తన కూతురికి ధైర్యం నూరిపోసి మగపిల్లాడిలా పెంచడంలోనూ వెనక్కి తగ్గలేదు. కుట్టీ.. గర్ల్ పవర్ గురించి తెలుసా నీకు? తెలుసుకోవాంటే ఇందిరాగాంధీ గురించి చదువు! అనేవారు నాన్న. ఆ మాటలే నాపై మంత్రంలా పనిచేశాయి. ఉజాలాని కొనిపించడానికి నాన్న, ఓ పదిమంది మార్కెటింగ్ అమ్మాయిలు ముంబయిలో ఇంటింటికీ తిరగడం నాకు గుర్తే. నాలుగు చుక్కల ఉజాలా అంటూ నాన్నే పాట (జింగిల్) రాసి ప్రచారం చేశారు. మా వ్యాపారం దేశమంతటా విస్తరించింది.

కానీ ఒక్క దానితోనే ఆగిపోతే..వ్యాపార ప్రపంచంలో నిలదొక్కుకోలేం అనిపించింది. సంస్థ సంపదనే కాదు.. సవాళ్లనూ వారసత్వంగా తీసుకోవాలనుకున్నా అనే జ్యోతి 2005లోనే మార్కెటింగ్ విభాగంలో అడుగుపెట్టింది. ముంబయిలోని వెలింకర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ రిసెర్చ్ నుంచి ఎంబిఎ.. హార్వర్డ్ యూనవర్సిటీ నుంచి ప్రెసిడెంట్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్, ఫ్యామిలీ బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులనీ పూర్తి చేసింది.

**రెండున్నరవేల కోట్లతో...**

తండ్రి నమ్మకాన్ని నిలబెట్టాలి. ఎఫ్ఎమ్‌సిజి విభాగంలో గట్టి పోటీనిస్తున్న బహుళజాతి సంస్థలు హిందుస్థాన్‌లీవర్, పిఅండ్‌జి, ఐటిసి.. వంటి సంస్థలతో సమానంగా ముందుకు వెళ్లాలన్న లక్ష్యంలో ఎన్నో సవాళ్లనీ ఎదుర్కొంది. జ్యోతి ఒక మహిళ అవసరాన్ని తోటి మహిళలే అర్థం చేసుకోగలదు. అందుకే సామాన్య మహిళతో మాట్లాడేదాన్ని. ఇళ్లకి వెళ్లి వాళ్ల అవసరాలను తెలుసుకునేదాన్ని మార్కెటింగ్ సహా అన్ని విభాగాల్లో పనిచేయడంతో సంస్థ బలాలు. బలహీనతలు అర్థమయ్యాయి. పరిశోధనా విభాగాన్ని బలోపేతం చేసి మాక్సో మస్కిటో రెపల్లెంట్, నీమ్ టూత్‌పేస్ట్, చెక్, మిస్టర్ వైట్ డిటర్జెంట్ వంటి కొత్త బలోపేతం చేసి మాక్సో మస్కిటో రెపల్లెంట్, నీమ్ టూత్‌పేస్ట్, చెక్, మిస్టర్ వైట్ డిటర్జెంట్ వంటి కొత్త ఉత్పత్తులు తయారు చేయడంతోపాటు.. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న మార్గో, హెన్కో వంటి సంస్థల్ని టేకోవర్ చేయగలిగాం. టీంవర్క్‌పై పట్టుండటంతో కొవిడ్‌లాంటి గడ్డు పరిస్థితుల్లోనూ ఏ ఆటంకాలూ లేకుండా మా ఉత్పత్తులు ప్రజలకు చేరవయ్యాయి. ఏ మధ్యతరగతి ఇంట్లో అడుగుపెట్టినా మా ప్రొడక్ట్స్ కనిపించాలన్నదే నా కల' అనే జ్యోతి సంస్థ ఆదాయాన్ని రూ.1,700కోట్ల నుంచి రూ.2,500 కోట్లకు చేరింది. జ్యోతి ల్యాబ్స్ షేర్‌మార్కెట్‌లో అడుగుపెట్టి లాభాల బాట పట్టడానికి కారణం. ప్రజల మాపై పెట్టుకునన నమ్మకమే. కుటుంబం, కెరియర్ ఈ రెండింటి మధ్య సమన్వయం చేయడం నేర్చుకుంటే మనం విజయం సాధించడం తేలిక అంటోంది జ్యోతి □

# మహిళాశక్తితో దేశమంతా విస్తరించి ..



**ఇల్లు కట్టుకోవాలన్నా, బాగు చేయించుకోవాలన్నా వాళ్లు రుణాలిస్తారు. కానీ మహిళలకు మాత్రమే! ఇంకా చెప్పాలంటే ఆ రుణాలు ఇచ్చేది, ఇప్పించేది కూడా మహిళలే! ఆశ్చర్యంగా ఉంది కదా? లక్షమంది 'మహిళాశక్తి'తో దేశమంతా విస్తరించిన ఏవియోమ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ విజయగాథ ఇది..**

ఇల్లాలు, గృహిణి, హౌస్‌వైఫ్.. అంటూ ఇంటితో ముడిపెట్టి ఆడివాళ్లని పిలుస్తారు. కానీ ఆ ఇంటిపై ఎంతమంది మహిళలకు హక్కుంది? ఆర్థికంగా ప్రతి చిన్న అవసరానికీ భర్తపై ఆధారపడాలి. వాళ్లు కాదంటే ఆ నీడా ఉండదు. అదే ఆ ఇల్లు వాళ్ల పేరనే ఉంటే? దేశ ఆర్థిక ప్రగతిలో స్త్రీలకో గుర్తింపుతోపాటు.. వాళ్ల జీవితాలకు భద్రత, భరోసా ఉంటాయి. అందుకే ఏవియోమ్ హౌసింగ్ ఫైనాన్స్ ఆడవాళ్లకు మాత్రమే ఇంటి రుణాలిస్తుంది. అంటారు ఆ సంస్థ సిఇవో కాజల్ ఇల్మీ. రెండు దశాబ్దాలపాటు. లింగవివక్షపై లోతుగా అధ్యయనం చేసిన కాజల్ ఆడవాళ్ల సమస్యలను ఇల్లు ఓ పరిష్కారం ఇస్తుందని భావించి 2016లో ఏవియోమ్‌కి శ్రీకారం చుట్టారు. కాజల్ తండ్రి దౌత్యవేత్త కావడంతో చైనా, డెన్మార్క్, ఒమన్, బహ్రెయిన్, మంగోలియా వంటి చోట్ల విద్య అభ్యసించారు. ఇండియాకొచ్చాక రిలయన్స్, పివిఆర్, డిఎల్ఎఫ్ వంటి కార్పొరేట్ సంస్థలతో పనిచేసి అనుభవమూ ఉంది. ఆపై రెండు దశాబ్దాలు.. మానవహక్కుల సంఘాలతో కలిసి లైంగిక వివక్షని తగ్గించే దిశగా పనిచేశారు. నగరాలతో పోలిస్తే.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలపై వివక్ష ఎక్కువ. అందుకే మహిళలకు రుణాలివ్వడం అక్కడి నుంచే ప్రారంభించాం. ఇల్లు నిర్మించుకోవాలన్నా, మరమ్మతు చేయించుకోవాలన్నా రూ.5వేల నుంచి రూ.5 లక్షల వరకూ రుణాలిస్తాం. టాయిలెట్ మాత్రమే నిర్మించుకోవాలన్నా రుణం ఇస్తాం. మనదేశంలో ఎంతోమంది మహిళలు.. ఇప్పటికి బహిరంగ విసర్జననే ఆశ్రయిస్తున్నారు. దాంతో వారిపై అఘాయిత్యాలూ జరుగుతున్నాయి. అంతేకాదు పాఠశాలల్లోనూ మరుగుదొడ్ల నిర్మాణ అవసరం చాలా ఉంది. అవి లేకనే టీనేజీ అమ్మాయిలు బడి మానేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికే టాయిలెట్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నాం. ఇంతవరకూ 45, 00 మరుగుదొడ్లని నిర్మించాం. అలాగే ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎక్కువగా బలయ్యేదీ మహిళలే! దానిని దృష్టిలో పెట్టుకుని రుణంతోపాటు.. బీమా సదుపాయమూ కల్పిస్తున్నాం అంటున్నారు కాజల్.


**లక్షమంది మహిళాశక్తితో...**

ఏవియోమ్ తమ ఉద్యోగుల విషయంలోనూ భిన్నంగా అడుగులు వేసింది. ఇంట్లో ఉండే గృహిణులు, అంగన్‌వాడీ వర్కర్లు, స్వయం సహాయన సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చి 'శక్తి' పేరుతో వాళ్లని సిబ్బందిగా నియమించుకుంది. వీళ్లే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా సాధికారతపై అవగాహన తీసుకొస్తారు. ఇంటి రుణాలకు సంబంధించిన రిపోర్టులూ తయారు చేస్తారు. వాళ్ల పనితీరుని బట్టి రూ.నలభైవేల నుంచి యాభైవేల వరకూ ఆదాయం పొందుతారు. పేద మహిళలకు స్థిరమైన ఆదాయ వనరులు ఉండవు. కాబట్టి బ్యాంకుల నుంచి రుణాలు పొందడం అంత తేలికైన పనికాదు. అందుకే శక్తి పేరుతో స్థానిక మహిళలకు శిక్షణ ఇచ్చి వారి సాయంతో క్షేత్ర స్థాయికి చేరుకుని మహిళలకు రుణాలు అందేట్టు చేస్తున్నా. ఇప్పటివరకూ 75 వేల మందికి రుణాలిస్తే అందులో సగం మంది శక్తిమహిళల ద్వారా రుణాలు పొందిన వాళ్లే ప్రస్తుతం లక్షమంది మహిళలు 'శక్తి' శిక్షణ పొందారు. ఏటా ఐదువేలమంది కొత్తగా ఈ శిక్షణ అందిపుచ్చుకుని ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారు అని అంటున్నారు సంస్థ జీఎమ్ ఫౌజియా, పనెనినందు రాష్ట్రాల్లో.. 250 శాఖలతో విస్తరించిన ఏవియోమ్ ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఏయూ స్మాల్ ఫైనాన్స్, టాటా క్యాపిటల్, యూఎస్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి సంస్థలతో కలిసి రూ.155 కోట్ల వ్యాపారం చేస్తోంది. ఇంతకూ ఏవియోమ్ అంటే అర్థం తెలుసా? పేదలకోసం అంకితమైన సంస్థ అని! □



# తేలిగ్గా కాల్చేద్దాం..





చల్లచల్లగా వానజల్లు పడుతున్నప్పుడు వెచ్చవెచ్చగా మొక్కజొన్న పొత్తు తింటే ఆ హాయే వేరు కదూ! అందుకోసం యటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంట్లోనే కాల్చుకుని తింటే మరీ బాగుంటుంది కదూ! ఎంచక్కా మాట్లాడుకుంటూ ఇష్టంగా తినేయొచ్చు. కావలసిందల్లా కార్న్ హోల్డర్. దాంట్లో మొక్కజొన్న పొత్తులు అమర్చి, స్టవ్ మీద గ్రిల్ పెట్టి కాల్చుకుంటే సరి. ఒకేసారి నాలుగు కండెలు సిద్ధమౌతాయి. హ్యాండిల్ పొడుగ్గా ఉన్నందున చేతులకు సెగ తగలదు. కుటుంబమంతా ఆ రుచిని ఆస్వాదించవచ్చు.

# ఇంట్లో గాలిని శుద్ధి చేసే మొక్కలు

**మనం వాడే రకరకాల ఎలక్ట్రికల్ గ్యాడ్జెట్లూ, క్లీనింగ్ వస్తువుల నుంచి విడుదలయ్యే రసాయనాల వల్ల ఇల్లు లేదా ఆఫీసులో గాలి కలుషితం అవుతుంటుంది. దానివల్ల రకరకాల అనారోగ్య సమసనయలు చుట్టుముడుతుంటాయి. మరి గాలిని శుద్ధి చేసి మనల్ని ఆరోగ్యంగా ఉంచే మొక్కలు ఏంటో చూసేద్దాం.**



**కలబంద..** ఇంట్లో సులభంగా పెరిగే మొక్క ఇది. దీనికి ఎక్కువ నీరు అవిసరం ఉండదు. ఇది నిరంతర ఆక్సిజన్‌ను విడుదల చేసి కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకుంటుంది.

**స్నేక్ ప్లాంట్..** ఇంట్లో పెంచుకోదగ్గ మొక్కల్లో ఇది ఒకటి. ఇది కాలుష్య కారక వాయువులను పీల్చుకుని బయటకు ఆక్సిజన్‌ను సమృద్ధిగా విడుదల చేస్తుంది.ఇది పెరగడానికి తక్కువ సూర్యరశ్మిచాలు. ఎక్కడైనా పెరుగుతుంది.

**బ్రమీలీయాడ్ ..** ఇది ఇండోర్ మొక్క బెడ్‌రూమ్, హాల్లో ఎక్కడైనా అలంకరణకు అందంగా ఉం టుంది. గాలిని శుద్ధి చేయడంలో సాయపడు తుంది. ప్రశాంతమైన నిద్రను ప్రేరేపిస్తుంది.

**బ్రమీలీయాడ్..** ఇది ఇండోర్ మొక్క బెడ్‌రూమ్, హాల్లో ఎక్కడైనా అలంకరణకు అందంగా ఉంటుంది. గాలిని శుద్ధి చేయడంలో సాయపడుతుంది. ప్రశాంతిమైన నిద్రను ప్రేరేపిస్తుంది.

**పీస్ లిల్లీ ...** తెల్లని పూలు, ఆకులతో చూడ్డానికి అందంగా ఉంటుంది. ఇది సువాసనను అందించడమే కాదు గాలిని శుభ్రపరుసూనఒత ఎయిర్ ప్యూరిఫైయర్‌లా పనిచేస్తుంది. స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది. □

# చేపా.. రొయ్యా.. రుచులు

**చేపలు, రొయ్యలు సమృద్ధిగా దొరుకుతున్నాయి. ఊరకనే ఉంటామా? నాన్‌వెజ్ రుచులని ఓ పట్టు పట్టేద్దాం.**

## ఫిష్ బిర్యానీ



**కావాల్సినవి :** వైట్ పాంప్లెట్-కేజీ, ఉల్లిపాయలు-అరకేజీ, పచ్చిమిర్చి-50గ్రా, అల్లం, వెలుల్లి పేస్ట్-50గ్రా. నిమ్మకాయలు-2, కొత్తిమీర తరుగు-కప్పు, పెరుగు-కప్పు, ఉప్పు-తగినంత, బియ్యం-కేజీ, నెయ్యి-4 చెంచాలు, నూనె-అరకప్పు, టొమాటో-అరకిలో, పసుపు-అర చెంచా, జీడిపప్పులు-10, ఎండు ద్రాక్షలు-2 చెంచాలు, నీళ్లు-బియ్యానికి తగ్గట్టు, యాలకులు-3, లవంగాలు-3, దాల్చినచెక్క-చిన్నది, గరంమసాలా-అరచెంచా.

**తయారీ :** బాణలిలో అరకప్పు నూనె వేసి వేడయ్యాక జీడిపప్పు, కిస్మిస్‌లను వేయించి పక్కన పెట్టాలి. అదే నూనెలో రెండు ఉల్లిపాయల్ని సన్నగా తరిగి ఎర్రగా వేయించి పక్కన పెట్టుకోవాలి. మిగిలిన నూనెలో చేప ముకనకల్ని చేయించి అవీ పక్కన పెట్టాలి. మిగిలిన ఉల్లిపాయల్ని బ్లెండర్లో మెత్తగా రుబ్బాలి. అడుగు మందంగా ఉండే పాత్రలో నూనె వేసి. ఉల్లిపాయ పేస్ట్‌ని బాగా వేయించాలి. అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి మరో 3 నిమిషాలు వేపాక పచ్చిమర్చి టొమాటో ముక్కలు, పెరుగు ఉప్పు, పసుపు వేసి బాగా కలిపి నీరు ఆవిరయ్యే వరకు ఉడికించాలి. దానిలో వేయించి పెట్టుకున్న చేపముక్కలు, కొత్తమీర, నిమ్మకాయ రసం వేసి నెమ్మదిగా కలపాలి. వేరొక గిన్నెలో 2 చెంచాల నెయ్యి వేసి.. దాంట్లో యాలకులు, దాల్చినచెక్క వేసి వేయించాలి. కడిగిన బియ్యాన్ని ఇప్పుడు అడుగు మందంగా ఉండే గిన్నె తీసుకుని..ముందు ఒక పొన ఉడికించిన అన్నాన్ని వేయాలి. తర్వాత తయారు చేసి పెట్టుకునన చేపముక్కలు, కొనినన వేయించిన ఉల్లి పాయలు, జీడిపప్పు, ఎండుద్రాక్షలు మళ్లీ అన్నం వేసుకుని పైనుంచి కొత్తీమీర, కొద్దిగా రోజ్ వాటర్, 2 చెంచాల నెయ్యి వేసుకొని పాత్రకు మూతపెట్టి 30 నిమిషాలు సన్న సెగ మీద బిర్యానీ దమ్‌లో ఉంచాలి. అంతే వేడి వేడి ఫిష్ బిర్యానీ సిద్ధం.

## రొయ్యల మసాలా ఫ్రై ..



**కావాల్సినవి :** శుభ్రం చేసి రోయ్యలు-250 గ్రా, పసుపు-పావు చెంచా, ఉల్లిపాయ పేస్ట్ కోసం: ఉల్లి పాయలు- 2, పచ్చి మిర్చి-4, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు -8 మసాలా కోసం: నూనె-పావుకప్పు, కరివేపాకు-రెండు రెబ్బలు, కారం-చెంచా, ధనియాలపొడి-చెంచా, జీలకర్రపొడి-చెంచా, ఉప్పు-తగినంత, తరంమసాలా- అరచెంచా.

**తయారీ :** శుభ్రం చేసిన రొయ్యల్లో ఉప్పు, పసుపు వేసి అరగంట పక్కన పెట్టేయాలి. ఉల్లిపాయ ముక్కలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చీని మిక్సీలో మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. ఒక పాన్ తీసుకుని కొద్దిగా నూనె పోసి.. రొయ్యలని నీరు పోయేంత వరకూ సగం ఉడకనిచ్చి పక్కన పెట్టుకోవాలి. ఈసారి పాన్‌లో కొద్దిగా ఎక్కువ నూనె పోసి కరివేపాకు, ఉల్లిపాయ పేస్ట్ వేసి, నూనె పైకి తేలే వరకు సన్న సెగ మీద వేయించాలి. తర్వాత కారం, ధనియాలపొడి, జీలకర్ర పొడి, ఉప్పు, అవసరమైన నీళ్లు పోసి ఉడికించుకోవాలి. ఈ గ్రేవీలో వేయించిన రొయ్యలను వేసి చికనకబడనివ్వాలి., చివరిగా గరంమసాలా, కొత్తిమీరతో గార్నిష్ చేసుకుంటే మసాలా ఫ్రై సిద్ధం.

## బోన్లెస్ ఫిష్ ఫ్రై ..



**కావాల్సినవి :** బోన్లెస్ చేప-400 గ్రా, నిమ్మరసం-చెంచా, అల్లం వెల్లుల్లి పేస్ట్ - చెంచా, కొత్తిమీర పొడి- ముప్పావు చెంచా, గరం మసాలా-అరచెంచా, కారం-చెంచా, పసుపు- అరచెంచా, సెనగపిండి-నాలుగు చెంచాలు, బియ్యప్పిండి-చెంచా, నీళ్లు-నాలుగు చెంచాలు, నూనె- వేయించడానికి సరిపడ.

**తయారీ :** నూనె తప్పించి చేపముక్కలకి తక్కిన పదార్థాలని బాగా పట్టించి ఓ గంట నానబెట్టాలి. మూకుడులో నూనె పోసుకొని వేడయ్యాక నూనెలో చేపముక్కలు వేసి సననమంట మీద రెండువైపులా ఎర్రగా వేయించి తీసుకోవాలి. చేప ముక్కలు పుదీనా చట్నీ లేదా టొమాటో చట్నీతో చాలా రుచిగా ఉంటుంది.

## ఎండు రొయ్యలు, టొమాటో పచ్చడి..



**కావాల్సినవి :** ఎండు రొయ్య పొట్టు-కప్పు, వెల్లులి-పది, టొమాటోలు-పావుకిలో, ఉల్లిపాయ ముక్కలు-కప్పు, పచ్చిమిర్చి-నాలుగు, ఎండు మిర్చి-5, ఆవాలు- చెంచా, మినపప్పు-చెంచా, పసుపు-పావుచెంచా, ధనియాల పొడి-రెండు చెంచాలు, ఉప్పు-రుచికి సరిపడ, కరివేపాకు-రెండు రెబ్బలు, నూనె-ముప్పావుకప్పు.

**తయారీ :** రొయ్య పొట్టుని మూకుడులో వేసి మీడియం ఫ్లేమ్ మీద కలుపుతూ 2-3 నిమిషాలు సెగ తగిలేలా వేపితే రొయ్యకి ఉండే సన్నని పొట్టు ఊడుతుంది. ఆ రొయ్యలని జల్లెడలో వేసి నీళ్ళు పోసి కడగాలి. వెల్లుల్లిని దంచుకోవాలి. కడిగిన రొయ్యల్లో నూనె, ఉప్పు, దంచిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి. రొయ్యలు పాన్‌లో వేసి పొయ్యి మీద పెట్టి 3-4 నిమిషాలు కలువుతూ వేపి పక్కన పెట్టుకోవాలి.కడాయిలో నూనెపోసి అందులో టొమాటోలు వేసి మూతపెట్టి సన్నమంట మీద మధ్యమధ్యన కలుపుతూ మగ్గించుకోవాలి. అందులో మిగిలిన నూనె వేసి వేడెక్కాక ఆవాలు, మినపప్పు, ఎండుమిర్చి వేసి ఆ తాలింపులో.. ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి మెత్తగా మగ్గనివ్వాలి. ఉప్పు, ధనియాలపొడి, కారం, టొమాటో గుజ్జు వేసి నూనె పైకి తేలేదాక మూతపెట్టి మీడియం ఫ్లేమ్ మీద మగ్గనివ్వాలి. నూనె పైకి తేలాక వేపిన రొయ్య పొట్టు వేసి బాగా కలిపి మూత పెట్టుకోవాలి. నూనెపైకి తేలితే పచ్చడి సిద్ధం. ఇది కనీసం వారం రోజులు నిల్వ ఉంటుంది.

## చేపల పులుసు ...



**కావాల్సినవి :** చేప మసాలా కోసం: ధనియాలు-చెంచా, ఎండుమిర్చి-10, మెంతులు-అరచెంచా, వెల్లుల్లి-10, పులుసు కోసం : చేప ముక్కలు (కొరమీను)-500గ్రా, నూనె-అరకప్పు కరివేపాకు-రెండు రెబ్బలు, ఉల్లి పాయలు-2, పచ్చిమిర్చి-4, అల్లం వెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, పసుపు-అరచెంచా, కారం-కెంచా, ధనియాల పొడి-చెంచా, టొమాటో ముక్కలు- పావుకప్పు, నీళ్లు-అర లీటర్, చింతపండు రసం-200 ఎం.ఎల్ కొత్తిమీర చిన్న కట్ట

**తయారీ :** మసాలా పొడి కోసం... సన్న సెగ మీద పదార్థాలని సువాసన వచ్చేదాకా వేపి మెత్తగా పొడి చేసుకోవాలి. మిక్సీలో ఉల్లిపాయ, టొమాటో ముక్కలు, పచ్చిమిర్చి వేసి మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. మూకుడులో నూనె వేసైఇ అందులో కరివేపాకు, ఉల్లిపాయ పేస్ట్ వేసి బంగారు రంగు వచ్చేంతవరకూ వేపాలి. ఉప్పు, అల్లం వెల్లులి ముదనద కూడా వేసి వేపాలి. తర్వాత పసుపు, ధనియాలపొడి, కారం కూడా వేసి వేగాక.. చింతపండు రసం, నీళ్లపోసి మరగనివ్వాలి. అందులో చేప ముకనకల్ని సరినద సన్నని సెగ మీద నూనె పైకి తేలేదాకా మరగనివ్వాలి. 10 నిమిషాలకి పులుసు చిక్కబడి నూనె తేలుతుంది. అప్పుడు కొత్తిమీర, మసాలా పొడి వేసి ముక్క చెదఉరకుండా మరో 5 నిమిషాలు మరిగేసేనత చేపల పులుసు తయార్. □

# క్షమించే మనసుండాలి..



'యెహోవా దృష్టి నీతిమంతునిమీద నున్నది. ఆయన చెవులు వారి మొరలకుఒగ్గియున్నవి...నీతిమంతులు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించును, వారి శ్రమలన్నిటిలో నుండి వారిని విడిపించును. నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు. వాటి అన్నిటిలో నుండి యెహోవా వానిని విడిపించును ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును వాటిలో ఒక్కటైనను విరిగిపోదు' (కీర్తనలు 34:15-20). నీతిగా జీవించాలని అనుకునేవారు తప్పనిసరిగా శ్రమలగుండా పయనిస్తారు. సమాజంలో అవినీతి, అన్యాయం, అక్రమం పాతుకునిపోయింది. దేవుడిని విశ్వసించేవారు నీతిగా జీవించాలని అనుకుంటారు. లోకమర్యాదలను అనుసరించరు. అక్రమం, అన్యాయం జోలికి అసలు వెళ్లరు. ఇక్కడే సమస్యలు మొదలౌతాయి. ఎన్నో శోధనలు వారిని వెంటాడుతాయి. దేవుడి నుంచి వారి విశ్వాసాన్ని తొలగించేందుకు అపవాది ఎంతో ప్రయత్నిస్తుంటాడు. అయినవారే అపార్థం చేసుకుంటారు, కుటుంబ సభ్యులనుంచే శ్రమలు, నిందలు ఎదురవుతాయి. అలాగని మన నీతి, నిజాయితీని చూసుకుని అతిశయించేందుకు వీలులేదు. మన భక్తి, నీతి ఏవైనా దేవుడిని నుంచి పొందినవే. ఆయన కృపను బట్టి మనం దేవుడికి సమీపంగా జీవిస్తున్నాం. కాబట్టి దేవుడి నామం బట్టి కష్టాలు, శ్రమలు, నిందలను పొందుతుంటే దావీదును జ్ఞాపకం చేసుకుందాం. దావీదు తన శత్రువులను క్షమించమని ప్రార్థించాడు. కొన్నిసార్లు గద్దించమని, శిక్షించమని కూడా వేడుకున్నాడు. అయితే కొత్తనిబంధనలో ప్రభువు 'మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించువారి కొరకు ప్రార్థన చేయుడి' (మత్తయి 5:44,45) అని యేసుప్రభువే చెప్పారు. యేసుప్రభువు సిలువలో మరణిస్తున్న సమయంలో కూడా 'తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను' (లూకా 23:34). ప్రభువు మనల్ని క్షమించినట్లే మనం కూడా మనపట్ల తప్పు చేసిన వారిని క్షమించి, దేవుడి నీతిలో ముందుకు పయనించాలి. అప్పుడే దేవుడు మన ప్రార్థనలకు జవాబు ఇస్తాడు. శ్రమలకు అధైరపడక, దేవుడిపై మరింత విశ్వాసంతో ఆయనను సేవించాలి.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

## చెలి చిట్కా



ముఖంపై మొటిమలా? శుభ్రమైన ముఖానికి తాజా కొబ్బరి నీటిని పూసి, కొద్ది సేపు వదిలేయండి. అరిన తర్వాత చల్లని నీటితో కడిగేస్తే సరి. వీటి ల్లోని యాంటీ బ్యాక్టీ రియల్, యాంటీ వైరల్ లక్ష ణాలు మొటిమ లను దూరం చేస్తాయి. □



## పారాక్రికెటర్ అమీర్‌ను కలిసిన సచిన్

**శ్రీనగర్:** రెండుచేతులు లేకపోయినా క్రికెట్ ఆడుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్న జమ్ముకాశ్మీర్ పారాక్రికెటర్ అమీర్ హుస్సేన్‌లోనేను సచిన్ టెండూల్కర్ కలిసాడు. ప్రస్తుతం కశ్మీర్ పర్యటనలో ఉన్నసచిన్ పారాక్రికెటర్ ఇంటికి వెళ్లారు. ఆతడిని అభినందించి తాను సంతకంచేసిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన విడియోను సచిన్ సోషల 'మీడియాలో పోస్టుచేస్తూ ఈ అమీర్‌రియల్‌హీరో. నిన్నుకలవడం చాలా అనందంగా ఉంది. నువ్వు ఇలాగే ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతూ ఉండాలి అని రాసారు. ప్రస్తుతం ఈవిడియో నెట్టింట వైరల్ అవుతోంది. అమీర్‌జీవితం ఎంతోమందికి ప్రేరణ ఇస్తుందని చెపుతున్నారు. ఎనిమిదేళ్ల వయసులోనే తండ్రి మిల్లులో జరిగిన ఓ ప్రమాదంలో ఆమీర్ తన రెండుచేతులూ కోల్పోయాడు. అయి నాకుంగిపోలేదు. ఆతడిలోని ప్రతిభనున గుర్తించిన ఓ ఉపాధ్యాయుడు క్రికెట్ ఆటవైపుప్రోత్సహించారు. అలా పారా క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. మెడ, భుజం సాయంతో బ్యాట్ పట్టుకుని బ్యాటింగ్‌చేస్తున్నాడు. షాట్లూ కొడుతున్నాడు. చేతిని తిప్పి వేసినట్లుగానే కుడికాలివేళ్లమధ్య బంతిని ఇరికించుకుని కాలిని తిప్పి బౌలింగ్‌చేస్తున్నాడు. 2013నుంచి ప్రొఫెషనల్‌క్రికెట్ ఆడుతున్న 34 ఏళ్ల అమీర్ ఇపుడు జమ్ముకాశ్మీర్ పారా క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు.



## పట్టుపెంచిన ఇంగ్లండ్

### రెండోరోజు 219పరుగులకే ముగించిన భారత్

### ఇంగ్లండ్‌తో 134 పరుగులు వెనుకంజ

**రాంచి:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో రెండో రోజు టీమిండియా పోరాటం చేసింది. రెండోరోజు ఆటముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 219 పరుగులుచేసింది. క్రీజ్‌లో కుల్‌దీప్ యాదవ్ 17, ధ్రువ్‌జురెల్ 30 పరుగులతో ఉన్నారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు ఇప్పటికే 106 బంతుల్లో 42 పరుగులుజోడించారు. ఓపెనర్ యశస్విజైస్వాల్ 73 పరుగులచేసి మరోసారి తన ఫామ్ చూపించాడు. శుభ్‌మన్‌గిల్ 38 పరుగులతో పర్వాలేదనిపించాడు. రోహిత్‌శర్మ రెండు, రజత్‌పటీదార్ 17, రవీంద్ర జడేజా12, సర్ఫరాజ్‌ఖాన్ 14, రవిచంద్రన్ అశ్విన్ ఒకే ఒక్క పరుగుచేసి విఫలం అయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో బషీర్ నాలుగు, టామ్ హర్ట్‌లీ రెండు ఆండర్సన్ ఒక వికెట్ తీసారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 353 పరుగులకు ఆలౌట్‌అయింది. దీనితోభారత్ ఇంకా 134 పరుగులు వెనుకంజలో ఉంది. గత టెస్టులో తమ బ్యాటర్ జాక్‌క్రాలే అంపైర్స్ కాల్‌వల్ల ఔట్ కావడంపై అసహనం వ్యక్తంచేసిన ఇంగ్లండ్‌కు ఈమ్యాచ్ కలిసొచ్చింది. టీమిండియా ముగ్గురు బ్యాటర్లు ఇలాగే పెవిలియన్‌కు చేరాల్సి వచ్చింది. స్పిన్నర్ రషీద్ ధాటికి భారత్‌ఒదశలో 177పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. 219వద్దనే ఆటను ముగించింది. దీనితో భారత్ ఇంగ్లండ్‌కంటే 134 పరుగులు వెనకబడింది. 302/7తో రెండో రోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ తొలిసెషన్‌లో మరో 51 పరుగులుజోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. తొలిరోజు ఆటలోసెంచరీచేసిన జోరూట్ 122పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓలిరాబిన్సన్58, బెన్‌ఫోక్స్ 47 పరుగులతోరాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్‌దీప్ మూడు, మహ్మద్ సిరాజ్ రెండు, రవిచంద్రన్ అశ్విన్ ఒక వికెట్ తీసారు. తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్ నాలుగుపరుగులవద్దే రోహిత్‌శర్మ వికెట్ నష్టపోయింది. భారత్‌ఒకదశలో 177 పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. ఈపరిస్థితుల్లో కెరీర్‌లో రెండో టెస్టు ఆడుతున్న ధ్రువ్ జురెల్ 58 బంతుల్లో 30 పరుగులుచేసాడు. కుల్దీప్ యాదవ్ 72 బంతుల్లో 17 పరుగులుచేసి ఆదుకున్నారు. అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 42పరుగులుజోడించారు. రెండోరోజు చివరిసెషన్‌లోభారత్ మరో వికెట్‌కోల్పోకుండా 217 పరుగులుచేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ పరుగులను ఛేదించేందుకు భారత్ ఇంకా 134 పరుగులు సాధించాలి. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు తీస్తే టామ్ హర్ట్‌లీరెండు, జేమ్స్ ఆండర్సన్ ఒకవికెట్ ఛేదించారు.

## హాకీ చీఫ్‌కోచ్ పదవికి స్కాప్‌మన్ రాజీనామా

**న్యూఢిల్లీ:** భారత మహిళల హాకీ జట్టుకు అనూహ్యవిధంగా షాక్ తగిలింది. చీఫ్‌కోచ్‌గా ఉన్న జెన్నెకె స్కాప్‌మన్ తన పదవికి రాజీనామాచేసింది. భారత్‌లో మహిళలకు తగిన గౌరవం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన రెండురోజులకే ఆమె పదవినుంచి వైదొలిగింది. భారత మహిళల సీనియర్ హాకీ జట్టు చీఫ్‌కోచ్‌పదవినుంచి తప్పుకుంటున్నా. హాకీ ఇండియా, సాయ్‌లకు ఒకనెల ముందస్తు నోటీస్ పంపిస్తున్నా. మార్చి 23వ తేదీన నాపదవి ముగుస్తుంద. ఇ నాకు రావాల్సిన బకాయిలను త్వరగా చెల్లించాలనికోరుతున్నా. భారత జట్టుతో తాను కొనసాగిన సమయం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అని స్కాప్‌మన్ వెల్లడించింది. ఈ ఏడాది ఆగస్టువరకూ హాకీ ఇండియాతో కాంట్రాక్టు ఉంది. ప్యారిస్ ఒలింపిక్స్ తర్వాత 46 ఏళ్ల స్కాప్‌మాన్ జట్టును వీడాల్సి ఉంది. కానీ అనూహ్యంగా ఐదునెలల ముందే ఆమెరాజీనామా చేసింది. నెదర్లాండ్స్‌కు చెందిన స్కాప్‌మన్ 2020 జనవరిలో అనలిటికల్ కోచ్‌గా భారత జట్టులోచేరింది. టోక్యో ఒలింపిక్స్ తర్వాత ఆమె చీఫ్‌కోచ్‌గా బాధ్యతలుచేపట్టింది. స్కాప్‌మన్ ఆధ్వర్యంలో భారత జట్టు అద్భుత విజయాలుసాధించింది. 2022 ఆసియాకప్, కామన్‌వెల్త్‌గేమ్స్‌లో కాంస్యపతకం సాధించినజట్టు ఆసియా ఛాంపియన్స్‌ట్రోఫీలో స్వర్ణం సాధించింది.

## రంజీలో ముషీర్‌ఖాన్ డబుల్ సెంచరీ!



**నాగ్‌పూర్:** టీమిండియా క్రికెటర్ సర్ఫరాజ్‌ఖాన్ సోదరుడు ముషీర్‌ఖాన్ రంజీట్రోఫీలో అదరగొడుతున్నాడు. ముంబయి తరపున బరిలోకి దిగిన ముషీర్‌ఖాన్ బరోడాతో జరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో విశ్వరూపంచూపించాడు. అజేయ డబుల్‌సెంచరీతో వీరవిహారం చేసాడు. 128 పరుగుల వ్యక్తిగత స్కోరుతో రెండోరోజు బ్యాటింగ్‌ప్రారంభించిన ముషీర్‌ఖాన్ డబుల్‌సెంచరీపూర్తిచేసాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో తొలిసెంచరీనే ముషీర్‌ఖాన్ డబుల్ సెంచరీగా మలతిచాడు. ఒకానొక దశలో 90 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ముంబయిని ముషీర్ ఆదుకున్నాడు. అంతేకాకుండా డబుల్‌సెంచరీకొట్టి జట్టుకు భారీ స్కోరుసాధించాడు. ముఖనయంగా హార్ధిక్ తమోర్57 పరుగులతోకలిసి ఆరోవికెట్‌కు 181 పరుగులుజోడించాడు. అర్ధసెంచరీ చేసిన హార్ధిక్ ముషీర్‌ఖాన్‌కు చక్కటి సహకారం ఇచ్చాడు. మొత్తంగా 357 బంతులు ఎదుర్కొన్నముషీర్‌ఖాన్ 18 ఫోర్లతో 203 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కాగా ఇటీవలముగిసిన అండర్19 ప్రపంచకప్‌లోకూడా ముషీర్‌ఖాన్ సత్తాచాటాడు. రెండు సెంచరీలతో చెలరేగాడు. ముషీర్ డబుల్‌సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 384 పరుగులకు ఆలౌట్ అయింది. మిగిలినముంబయి బ్యాటర్లలో పృథ్వీషా 33, సూర్యాంశు షెడ్గే 20 పరుగులుచేసారు. టీమిండియా సీనియర్ ఆటగాళ్లు శార్దూల్‌ఠాకూర్ 17, రహానె మూడు పరుగులుమాత్రమేచేసారు. బరోడా బౌలర్లలో భార్గవ్‌భట్ ఏడు వికెట్లతో చెలరేగాడు. నినాద్‌రథ్వ మూడు వికెట్లుతీసాడు. ఇక రెండోరోజు ఆటముగిసే సమయానికి బరోడాజట్టు రెండు వికెట్ల నష్టానికి 127 పరుగులుచేసింది.





### ఇంగ్లండ్ క్రికెటర్ల తీరుపై

## ఫ్యాన్స్ ఫైర్!

**రాంచి:** ఇంగ్లండ్ వర్సెస్ భారత్‌తో జరిగిన రాంచి టెస్టులో ఇంగ్లండ్ ఆటగాళ్ల తీరుపై టీమిండియా ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చకనీస క్రీడాస్ఫూర్తికూడా ప్రదర్శించడం చేతకాదా అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రత్యర్థి బ్యాటర్‌ను గందరగోళంలో పడేయాలనే తలంపుతో ఇంతకు దిగజారాలా అంటూ ట్రోల్‌చేస్తున్నారు. నాలుగో టెస్టు రెండోరోజు ఆటలో ఇంగ్లండ్ 353 పరుగులవద్ద ఆలౌట్ అయి ఇన్నింగ్స్ ముగించింది.

బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆదిలోనే ఓపెనర్ కెప్టెన్ రోహిత్‌శర్మ వికెట్‌నష్టపోయింది. వన్‌డౌన్ బ్యాటర్ శుభ్‌మన్‌గిల్ 38తో కలిసి మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ మంచి భాగస్వామ్యంకోసంయత్నించాడు. 20 వ ఓవర్‌లో ఇంగ్లండ్‌పేసర్ ఓలీ రాబిన్‌సన్ ఆరోబంతిని తప్పుగా అంచనావేసిన జైస్వాల్‌షాట్ ఆడటంలో విఫలం అయ్యాడు. ఈక్రమంలో బంతి బ్యాట్ ఎడ్జ్‌తీసుకుని వికెట్‌కీపర్ బెన్ ఫోక్స్ చేతిలోప డినట్లు కనిపించింది. దీనితో జైస్వాల్ ఔటైనట్లే అంటూ ఇంగ్లండ్ ఆటగాళ్ల కేరింతలు కొట్టారు. అయితే తొలి రీప్లేలో ఫలితం తేలకపోయినాకూడా అలాగేసంబరాలుచేసుకున్నారు. థర్డ్ అంపైర్ ఒకటికి రెండుసార్లు బాల్‌ట్రాకింగ్‌చేసాడు. బాల్ తొలుత నేను తాకి తర్వాత వికెట్‌కీపర్‌చేతుల్లో పడింది. దీనితో జైస్వాల్‌నాటౌట్‌గా తేలగా ఇంగ్లండ్ ఆటగాళ్ల ముఖ్యంగా కెప్టెన్ బెన్‌స్టోక్స్ తలపట్టుకుని అసహనంతో ఊగిపోయాడు. ఈతీరునే టీమిండియా ఫ్యాన్స్ తప్పుపడుతూ ఇంగ్లండ్‌ఆటగాళ్ల ఓవరాక్షన్‌చేస్తున్నారని, అతిగా సెలబ్రేట్‌చేసుకుంటున్నారంటూ సోషల్‌మీడియా పోస్టులు హోరెత్తించారు.




## జైస్వాల్ హిట్టింగ్‌కు రికార్డులన్నీ బ్రేక్!

**రాంచి:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ పైచేయి సాధిస్తోంది. తొలతి ఇన్నింగ్స్‌లో 353 పరుగులు సాధించిన ఇంగ్లండ్ బంతితోనూ సత్తాచాటుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న భారత్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అరుదైన రికార్డు నమోదయింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదయని సిరీస్‌గా ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా యాషెస్‌సిరీస్‌తో సమంగా నిలిచింది. 2023లో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్, ఆసీస్‌జట్లు కలిపి 74 సిక్సర్లు సాధించాయి. ఇపుడు అదే రికార్డును ప్రస్తుత టీమిండియా ఇంగ్లండ్ టెస్టు సిరీస్ సమంచేసింది. అయితే 74 సిక్సర్లలో యశస్విజైస్వాల్‌దే సింహభాగం, ఆతడు ఒక్కడే 23 సిక్స్‌లు బాదడం విశేషం. యశస్వి తర్వాత రెండోస్థానంలో రవీంద్రజడేజా కేవలం ఆరుసిక్సర్లేసాధించాడు మూడునాలుగుస్థానాల్లో ఇంగ్లండ్ బ్యాటర్లు జాక్‌క్రాలే5, టామ్ హర్ట్‌గలీలున్నారు. రాంచీ టెస్టులోమరో 3రోజుల ఆటమిగిలి ఉంది. ఈనేపథ్యంలో యాషెస్ షిరీస్‌తరహా సిక్సర్ల రికార్డుబ్రేక్ కావడం కూడా ఖాయమే. అత్యధికసిక్సర్లు నమోదయిన సిరీస్‌లతో 74 సిక్సర్లతో నేడు భారత్ వర్సెస్ ఇంగ్లండ్‌నిలిచింది. అలాగే 2023లో ఇంగ్లండ్ వర్సెస్ ఆసీస్ 74 సిక్సర్లు సాధించారు. 2013/14లో ఆస్ట్రేలియా వర్సెస్‌ఇంగ్లండ్‌తో 65సిక్సర్లు, 2019లో భారత్‌వర్సెస్ దక్షిణాఫ్రికా 65 సిక్సర్లు, 2014లో పాకిస్థాన్ వర్సెస్ న్యూజిలాండ్‌మధ్య 59 సిక్సర్లు సాధించారు.

## గోఫస్ట్ కోసం రెండు తాజా బిడ్లు

### స్పైస్‌జెట్, బిజీబీ జాయింట్ ప్రక్రియ

**ముంబయి, ఫిబ్రవరి 24:** నిధుల కొరతతో సతమతం అవుతున్న గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ కొనుగోలుకోసం స్పైస్‌జెట్ సీఎండి అజయ్‌సింగ్ బిజీబీ ఎయిర్‌వేస్ కన్సార్టియం 1600 కోట్ల ప్రణాళికను ప్రకటించింది. గోఫస్ట్ ఎయిర్‌లైన్స్‌ను వెయ్యికోట్లకు కొనుగోలు చేయాలని, మిగిలిన మొత్తానికి కార్పొరేట్ గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయించింది. వీటితోపాటు సింగ్, ఈజ్‌మైట్రిప్ సిఇఒ నిషాంత్ పిట్టిలు కూడా అదనంగా 600 కోట్లు గోఫస్ట్‌లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించారు. దీనితో ఎయిర్‌లైన్స్ ఆపరేషన్స్ షురూ చేయవచ్చని భావిస్తున్నారు. బ్యాంకర్లు తమ రుణరికవరీ కోసం బిడ్డర్లను సత్వరమే తమ ప్రతిపాదనలను అందించాలని కోరాయి. దీనితో తమ రికవరీలను సాధ్యమైనంతగా పెంచుకోవచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బిడ్లు నచ్చని పక్షంలో బ్యాంకర్లు దివాలా ప్రక్రియకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ రెండు బిడ్లను రెండురోజులక్రితమే తెరిచారు. పరిష్కార ప్రక్రియ నిపుణులు శైలేంద్ర అజ్మేరా వీటిని పరిశీలించి ఐబిసికి అనుగుణంగా ఉన్నాయా లేవా అన్నది తేలుస్తారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా రెండూ కూడా ఈ ఎయిర్‌లైన్స్‌కు ఎక్కువ మొత్తం రుణాలిచ్చారు. గోఫస్ట్ బ్యాంకులకు సుమారు 6521 కోట్లరుణాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈమొత్తంలో 1300 కోట్లు ప్రభుత్వం



ఎమర్జెనీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీం కింద డ్రా చేసింది. గోఫస్ట్ మొత్తం రుణాలు విక్రేతల క్లెయిమ్స్, లీజు దారుల మొత్తం 11,643 కోట్లకు పేరుకున్నాయి. పరిష్కార ప్రక్రియలో 7040 వరకూ క్లెయిమ్‌లు ఉన్నాయని, వాటిలో 4257 కోట్లు ఆర్థిక రుణదాతలయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకే చెల్లించాల్సి ఉంది.

## బైజూస్ సిఇఒకు పదవీ గండం!

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశీయస్టార్టప్ కంపెనీలకు ప్రస్తుతం అత్యంత గడ్డుకాలం కొనసాగుతోంది. వాస్తవానికి రిజర్వ్ బ్యాంకు ఆంక్షల తర్వాత పేటిఎం కంపెనీ భారీగా నష్టపోయిన విషయం మరచిపోక ముందే బైజూస్ సంక్షోభం మొదలైంది. కరోనా కాలంలో అత్యంత ఆదరణ పొందిన ఎడ్‌టెక్ స్టార్టప్ కంపెనీ బైజూస్ సంక్షోభంలోకి జారుకుంది. ఈ క్రమంలో కంపెనీ సిఇఒ బైజూస్ రవీంద్రన్ గడ్డు తప్పు నిర్వహణ, వైఫల్యాలకు కారణంగా చాలా మంది ఆరోపించారు. కంపెనీ నిర్వహణలో వారి ఆధిపత్యాన్ని తగ్గించాలని ఓటింగ్ ద్వారా వెల్లడైంది. ఈ అసాధారణ సాధారణ సమావేశం చెల్లదని ఆయన పేర్కొన్నారు. ఇజిఎం శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, దాదాపు 200 మంది ఆన్‌లైన్‌లో హాజరు కావాలనుకుంటున్నందున సుమారు గంట ఆలస్యంగా జరిగింది. దీనిపై నలుగురు పెట్టుబడిదారులు గురువారం సాయంత్రం ఎన్‌సిఎల్‌టి బెంగళూరు బెంచ్‌ను ఆశ్రయించారు. కంపెనీ నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాజ్యం కంపెనీని నడపకుండా సిఇఒ బైజూస్ రవీంద్రన్‌తో సహా వ్యవస్థాపకులను అనర్హులుగా ప్రకటించాలని, కొత్త డైరెక్టర్ల బోర్డును నియమించాలని పెట్టుబడిదారులు ఎన్‌సిఎల్‌టిలో దాఖలు చేసిన వ్యాజ్యంలో కోరారు. పిటిషన్ ఫోరెన్సిక్ ఆడిట్, పెట్టుబడిదారులతో సమాచారాన్ని పంచుకునేలా మేనేజ్‌మెంట్‌ను ఆదేశించాలని కూడా కోరారు. ఈ పిటిషన్‌పై టైగర్ అండ్ ఔల్ వెంచర్స్‌తో సహా ఇతర వాటాదారుల మద్దతుతో పాటు నలుగురు పెట్టుబడిదారులు ప్రోసస్, జిఇ, సోఫినా మరియు పీక్15 సంతకంచేశారు. ఈక్రమంలో రవీంద్రన్‌కు మార్చి 13 వరకు ఉపశమనం అందించబడింది. కాలం నుంచి గట్టెంకేందుకు అతని కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అయితే వీరిని కంపెనీ నుంచి తొలగించడానికి దాదాపు 60 శాతం మంది వాటాదారులు ఓటు వేసినట్లు వెల్లడైంది. బైజూస్ రవీంద్రన్ కుటుంబం




## జెట్ గోయల్‌ను పీడిస్తున్న కేన్సర్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ప్రముఖ జెట్ ఎయిర్ వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ స్పెషల్ కోర్టును ఆశ్రయించారు. అనారోగ్య కారణాల రీత్యా మరో ఆరు నెలల పటు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ముంబైకి చెందిన జెజె హాస్పిటల్ మెడికల్ రిపోర్ట్ ఆధారంగా తన శరీరంలో కేన్సర్ కారకమయ్యే మాలిగ్నెన్సీ అనే కణతి పెరిగిపోతుందని, వైద్యం కోసం మధ్యంతర బెయిల్ కోరినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. గోయల్ తరపు న్యాయవాది అబద్ పోండా కూడా మెడికల్ రిపోర్టులను కోర్టుకి అందచేశారు. గోయల్ అనారోగ్యానికి చికిత్స తీసుకునేందుకు జైలులో సరైన వసతులు లేవు. ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ పొందే హక్కు ఉందని అన్నారు. కీమోథెరపీ తర్వాత కోలుకోవడానికి వైద్య చికిత్స, పరిశుభ్రమైన వాతావరణం అవసరం కాబట్టే గోయల్‌కు ఆరు నెలల మెడికల్ బెయిల్ మంజూరు చేయాలని న్యాయవాది కోరారు. తన క్లయింట్ చికిత్సపొందిన తర్వాత పరిశుభ్రత సమస్యలు ఉంటాయని, ఫలితంగా అతను ఇతర ఖైదీలతో కలిసి జీవించలేరని పోండా కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పోండా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జెట్‌ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు టాటా మెమోరియల్ హాస్పిటల్‌లో చికిత్స పొందవచ్చని, పోలీసు ఎస్కార్ట్ సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపింది. కాగా ఈ పిటిషన్‌పై ప్రత్యేక కోర్టు వచ్చేవారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మోసం-అవినీతి ఆరోపణలు, వేలాది మందిని రోడ్డున పడేశారన్న అపఖ్యాతి, దేశం విడిచి వెళ్లకుండా ఆంక్షలు, కుటుంబానికిదూరమై జైలులో దుర్భర జీవితం, చచ్చిపోతా అనుమతించడంటూ కోర్టుకు విజ్ఞప్తులు..ఇదీ జెట్ ఎయిర్‌వేస్ అధిపతి నరేశ్ గోయల్ దుస్థితి. నరేష్ గోయల్‌తో పాటు ఆయన భార్యకు కేన్సర్, కుమార్తెకు అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఆ ఇద్దరి బాగోగులు చూసుకుందుకు ఎవరూ లేక, జైలు జీవితం అనుభవించలేక దయచేసి జైల్లోనే చచ్చిపోయేందుకు నాకు అనుమతివ్వండి అంటూ కొద్దిరోజుల క్రితం కోర్టును ప్రాధేయపడ్డారు. ఇప్పుడు నరేష్ కూడా కేన్సర్ బారినపడడం వైద్యం నిమిత్తం బెయిల్ మంజూరుచేయడంపై ఆయన అభిమానులు విచారంవ్యక్తం చేస్తున్నారు. జజైలులో ఆయన దుర్భర జీవితం గురించి తెలుసుకున్న వారు కూడా నరేష్ గోయల్ కష్టం పగవాడికి కూడా రాకూడదని కోరుకుంటున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ కెనరా బ్యాంకులో రూ.538 కోట్ల మోసానికి పాల్పడ్డారని నరేశ్ గోయల్, ఆయన భార్య అనితతో పాటు ఇతర జెట్ ఎయిర్‌వేస్ మాజీ ఉద్యోగులపై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. దీని ఆధారంగానే మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు దాఖలు చేసింది.

## చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు ఢిల్లీ హైకోర్టు షాక్!

**చైనా, ఫిబ్రవరి 24:** భారత్‌లో చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలకు భారీ షాక్ తగిలింది. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ ఇంటర్‌డిజిటల్‌కు పెండింగ్‌లో ఉన్న మొత్తం రాయల్టీలను మూడు నెలల్లో చెల్లించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. లేని పక్షంలో సదరు చైనా సంస్థల ఫోన్ అమ్మకుండా కోర్టును ఆశ్రయించొచ్చుని తెలిపింది. ఫిబ్రవరి 21న జారీచేసిన ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వుల్లో ఒప్పో ఇంటర్‌డిజిటల్‌కు సంబంధిత మొత్తాన్ని చెల్లించాలి. లేదంటే కోర్టు ఆదేశాల్ని భేఖతరు చేసినందుకు భారత్‌లో ఒప్పోతో పాటు ఇతర చైనా ఫోన్‌లు అమ్మకాలు జరగకుండా ఇంటర్ డిజిటల్ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ కోసం నమోదు చేసుకునేందుకు అర్హత ఉందని సూచించింది. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఇంటర్ డిజిటల్ సంస్థకు ఎంత మొత్తంలో చెల్లించాల్సి ఉందనే అంశంపై స్పష్టత లేదు. అయితే ఆ మొత్తాన్ని, అందుకు అయ్యే వడ్డీని బ్యాంకు అకౌంట్‌లలో జమ చేయాలని, ఈ కేసు విచారణను 2024 చివరి నాటికి పూర్తి చేయాలని కూడా స్పష్టం చేసింది. తమ హ్యాండ్‌సెట్‌లలో సెల్యులార్ టెక్నాలజీ, విడియో కోడింగ్ టెక్నాలజీ వినియోగంపై ఒప్పో, రియల్ మీ, వన్ ప్లస్ బ్రాండ్‌లకు వ్యతిరేకంగా ఇంటర్ డిజిటల్ కోర్టును ఆశ్రయించింది. కోర్టు తీర్పు ప్రకారం, ఇంటర్‌డిజిటల్ తన సాంకేతికతను ఉపయోగించడం కోసం న్యాయమైన, సహేతుకమైన, వివక్షత లేని నిబంధనలపై లైసెన్స్ ఒప్పందం కోసం ఒప్పో గ్రూప్‌తో కొన్ని సంవత్సరాలుగా చర్చలు జరుపుతోంది. చర్చలు విఫలం కావడంతో డిసెంబర్ 2021లో యూకే, జర్మనీ, భారత్‌తో పాటు ఇతర దేశాల్లో స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు వ్యతిరేకంగా వాజ్యందాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు తాజాగా తన తీర్పును వెలువరించింది. జులై 2023లో ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య బెంచ్ మొబైల్ ఫోన్ తయారీదారు ఒప్పో




తన ఫోన్‌లలో నోకియా సాంకేతికతను అవసరమై అనుమతిలేకుండా ఉపయోగించినందుకు, నాలుగు వారాల్లోగా దాని భారతదేశ విక్రయాలలో 23శాతం డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సైతం సమర్థించింది.

## వాణిజ్యం

## ఫేక్ ఐఫోన్ డెలివరీపై కస్టమర్ ఆగ్రహం..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** ఆన్‌లైన్‌లో వస్తువుల కొనుగోళ్లకు సంబంధించిన వార్తలు ఈ మధ్య తరుచూ వైరల్‌గా మారుతున్నాయి. ఓ వస్తువు బుక్ చేస్తే మరో వస్తువు డెలివరీ కావడం, లేదా వాడిన వస్తువో నకిలీదో తెచ్చి ఇవ్వడం వంటి ఘటనలు సోషల్‌మీడియా వేదికగా బయటకొస్తూనే ఉన్నాయి. తాజాగా అలాంటి అనుభవమే ఓ వినియోగదారుడికి ఎదురైంది. ఈ విషయానినన అతడు ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. సోషల్‌మీడియాలో పాపులర్ అయిన గబ్బర్ సింగ్ అనే వ్యక్తి తాజాగా అమెజాన్ నుంచి ఐఫోన్ 15ను ఆర్డర్ చేశాడు. డెలివరీ అందాక అది నకిలీ ఫోన్ అని గుర్తించి ఆశ్చర్యపోయాడు. ఈ విషయాన్ని తన ఫాలోవర్లతో పంచుకున్నాడు.




'అమెజాన్ నాకు నకిలీఐఫోన్ 15ను డెలివరీచేసింది. ఇందులో కేబుల్ కూడా లేదు. మీరు కూడా ఎప్పుడైనా ఎలాంటి సమస్య ఎదుర్కొన్నారా?' అని ఎక్స్‌లో పోస్ట్ చేసి, అమెజాన్‌కు ట్యాగ్ చేశాడు. గబ్బర్ చేసిన పోస్ట్ అతితక్కువ సమయం లోనే సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అమెజాన్ విషయంలో తమకు ఎదురైన అనుభవాలను నెటిజన్లు కామెంట్ రూపంలో పంచుకున్నారు. 'ల్యాప్‌టాప్ బుక్‌చేస్తే వాక్యూమ్ క్లీనర్ వచ్చింది' అని ఒకరు 'నోకియా42 5జి మొబైల్ ఆర్డర్‌చేస్తే ఛార్జర్ లేకుండా డెలివరీ చేశారని ఇంకొకరు పేర్కొన్నారు. అమెజాన్ సర్వీసులు బాగాలేవు అంటూ మరో నెటిజన్ కామెంట్ చేశాడు. దీనిపై అమెజాన్ స్పందించింది. 'ఇలా జరిగినందుకు మమ్మల్ని క్షమించండి. ఆర్డర్ వివరాలు తెలియచేస్తే 6-12గంటల్లో మీకు సాయం చేస్తాం' అంటూ సమాధానం ఇచ్చింది. ఐఫోన్ కోసం వెచ్చించిన మొత్తాన్ని పూర్తిగా రిఫండ్ చేయాలని గబ్బర్ అమెజాన్‌ను కోరాడు. దీంతో తన వద్ద ఐఫోన్ తీసుకుని, రిఫండ్‌ను ప్రాసెస్ చేసినట్లు ఆ వ్యక్తి మరో పోస్ట్‌లో పేర్కొన్నాడు.

## దిగిరానున్న పెట్రోడీజిల్ ధరలు

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశంలో పెట్రోడీజిల్ ధరల తగ్గింపు గురించి ఊహాగానాలు ఎప్పటికప్పుడు వస్తూనే ఉన్నాయి. దేశంలో 2022 మే 22 నుంచి స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలు రానున్న రోజుల్లో తగ్గే అవకాశం ఉంది. నాలుగో త్రైమాసికంలో చమురు మార్కెటింగ్ కంపెనీలు లాభాల్లోకి వస్తే దేశంలో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరి సూచన ప్రాయంగా తెలిపారు. యుఎన్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా (యుఎన్‌జిసిఎన్‌ఐ) 18వ జాతీయ సమావేశాల సందర్భంగా కేంద్ర మంత్రి హార్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, చమురు మార్కెటింగ్ కంపెనీలు గత నష్టాల నుంచి కోలుకున్నాయని, రాబోయే త్రైమాసికంలో లాభాలను చూడవచ్చని పేర్కొన్నారు. 'మీరు వారిని అడిగితే, వారు తమ లాభం తగ్గిందని చెబుతారు. కానీ వారు కోలుకున్నారు. నాలుగో త్రైమాసికం బాగుంటే ధరలను తగ్గించవచ్చని ఆశిస్తున్నాను' అని పూరి అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీలు గత మూడు త్రైమాసికాల్లో నిలకడగా లాభాలను నమోదు చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలోనే ఈ కంపెనీలు ఏకంగా 11,773.83 కోట్ల రూపాయల లాభాన్ని నమోదు చేశాయి. గత మూడు త్రైమాసికాల్లో వారి ఉమ్మడి లాభాలు 69వేల కోట్ల రూపాయలను అధిగమించాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.